అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :271 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శనివారం- 11 - ఏప్రిల్ - 2026

## భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి మోదీకి ఆహ్వానం!



ఈ మెగా ప్రాజెక్టును జాతికి అంకితం చేయాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రి మోదీకి అధికారికంగా ఆహ్వానం పంపారు.

అంతర్జాతీయ విమానాల రాకపోకలకు అవసరమైన ఇమ్మిగ్రేషన్ హోదాను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

ఢిల్లీ : ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం (అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం) ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారవుతోంది. ఈ మెగా ప్రాజెక్టును జాతికి అంకితం చేయాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రి మోదీకి అధికారికంగా ఆహ్వానం పంపారు. ప్రధాని షెడ్యూల్ లభ్యతను బట్టి జూలై 5 లేదా 8వ తేదీల్లో మిగతా..2లో

## బీఆర్ఎస్ ఆరోపణలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన పొంగులేటి..



అధికార పార్టీ నేతలకు అంటించాలని కొంతమంది ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

ధాన్యం సేకరించిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు.

తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. రాజకీయ విమర్శల విషయంలో మంత్రి పొంగులేటి మరింత ఘాటుగా స్పందిస్తూ, తమకు అంటిన బురదను అధికార పార్టీ నేతలకు అంటించాలని కొంతమంది ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. మిగతా..2లో

### గుంపు మేస్త్రీ అంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా కల్వకుంట్ల కవిత ఘాటు విమర్శలు



- ప్రధానంగా హెచ్‌ఎండీఏ పరిధిలో సుమారు 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను విక్రయానికి పెట్టారని,
- ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఆయన అనుచరుల కనుసన్నల్లోనే పనులు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు.

హైదరాబాద్: హైదరాబాద్ నగరాభివృద్ధి ముసుగులో జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ పరిధిలో

## కేసీఆర్‌ను కలిసిన జీవన్ రెడ్డి.. 'దేవుడే నన్ను పంపాడు' అంటూ భావోద్వేగం

- కేసీఆర్ ఆయనను సాదరంగా ఆహ్వానించి, ఆలింగనం చేసుకుని, శాలువాతో సన్మానించారు.
- "అన్నా.. నన్ను దేవుడే మీ దగ్గరికి పంపాడు, మీతో కలిసి పనిచేయమని కోరాడు"
- చాలా కాలం తర్వాత ఇన్నాళ్లకు కలిసి పనిచేసే అవకాశం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.
- కేసీఆర్‌ను చూడగానే జీవన్ రెడ్డి ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యారు.



తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక ఘట్టం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఈరోజు కలిశారు. కేసీఆర్ ఆయనను సాదరంగా ఆహ్వానించి, ఆలింగనం చేసుకుని, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డితో పాటు ఆయన కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కూడా ఆయనతో పాటు ఉన్నారు. పాత మిత్రులు కలవడంతో అక్కడ ఎంతో ఆత్మీయ వాతావరణం నెలకొంది. కేసీఆర్‌ను చూడగానే జీవన్ రెడ్డి ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యారు. "అన్నా.. నన్ను దేవుడే మీ దగ్గరికి పంపాడు, మీతో కలిసి పనిచేయమని కోరాడు" అంటూ తన మనసులోని మాటను పంచుకున్నారు. తెలంగాణకు నష్టం జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కేసీఆర్ నాయకత్వంలో మిగతా..2లో

## టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్... పెరిగిన కరవు భత్యం

- ఉద్యోగుల కరవు భత్యం (డీఏ) 2.1 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది.
- ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకం ఆర్టీసీకి ఆర్థికంగా ఊతమిస్తోంది.
- గత ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నాటికి ఆర్టీసీ సుమారు రూ.954 కోట్ల నిర్వహణ లాభాన్ని నిర్జించింది.



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల కరవు భత్యం (డీఏ) 2.1 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారికంగా ప్రకటించారు. తాజా పెంపుతో ఆర్టీసీ ఉద్యోగుల డీఏ 50.7 శాతం నుంచి 52.8 శాతానికి చేరింది. మిగతా..2లో

### రాజ్యసభ సభ్యునిగా నీతీశ్ ప్రమాణం బిహార్ రాజకీయాల్లో ముగిసిన ఒక శకం



- నీతీశ్ చేత ప్రమాణస్వీకారం చేయించిన రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్
- నీతీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు

## ఎన్నికల వేళ మోదీ గిమ్మిక్కులు- నియోజకవర్గాల పునర్విభజనతో పెను ముప్పు

- మహిళా రిజర్వేషన్ల అమలులో కుట్ర
- నియోజక వర్గాల పునర్విభజనపై విపక్షాల ఉమ్మడి పోరుకు ఖర్గే పిలుపు



ఢిల్లీ : మహిళా రిజర్వేషన్ల అమలు విషయంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారం తీవ్రంగా ఖండించారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేసేందుకు మోదీ సర్కార్ ప్రతిపాదించిన నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్ ) ప్రక్రియ తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. అంశంపై విపక్ష పార్టీలన్నింటితో కలిసి ఒక ఉమ్మడి వ్యూహాన్ని రూపొందిస్తామని, అందరం కలిసి ఐక్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. కేవలం రాజకీయ ప్రయోజనం కోసమే మోదీ ప్రభుత్వం ఏప్రిల్ 16 నుంచి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తోందని ఖర్గే ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును అత్యంత వేగంగా ఆమోదించేందుకు మిగతా..2లో

## మహిళలకు, నిరుద్యోగులకు రూ.3000 ఆర్థిక సాయం

- బంగాల్ బీజేపీ మేనిఫెస్టో ఇదే!
- సోనార్ బంగ్లా రోడ్ మ్యాప్
- బంగాల్ ఎన్నికల కోసం 15 అంశాలతో బీజేపీ మేనిఫెస్టో విడుదల
- రాష్ట్రంలోని మహిళలకు నెలకు రూ.3వేలు చొప్పున నగదు బదిలీ చేస్తామని తమ బీజేపీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు.



వివరాలు 2లో..

ఢిల్లీ : బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ శుక్రవారం విడుదల చేసిన తన మేనిఫెస్టోలో వరాల జల్లు కురిపించింది. బీజేపీ కనుక అధికారంలోకి వస్తే చొరబాటుదారులపై కఠిన వైఖరి అవలంబిస్తామని స్పష్టం చేసింది. బంగాల్ లోని ప్రతి మహిళకు, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన 45 రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఏడో వేతన సంఘం ఏర్పాటు చేస్తామని పేర్కొంది. బంగాల్ ఎన్నికల కోసం బీజేపీ శుక్రవారం సంకల్ప పత్రం (మేనిఫెస్టో) విడుదల చేసింది. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ సంకల్ప పత్రం రైతులు, మహిళలు, యువతకు మార్గనిర్దేశం చేస్తుందని అన్నారు.

### స్థానిక ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలి



- స్థానిక సంస్థల ఎన్నికలపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు.
- స్థానిక ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు.

## క్రిమినల్ తో రాజకీయాలు చేసేటప్పుడు 'చాలా జాగ్రత్తగా ఉండాలి'

### మంత్రులకు సీఎం దిశానిర్దేశం

- కరుడుగట్టిన నేరస్థుడితో రాజకీయాలు ప్రమాదకరం
- ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రచారం చేసే కుట్రలను నిత్యం తిప్పికొట్టాలి
- కేబినెట్ అజెండా అంశాలు ముగిశాక వివిధ అంశాలపై మంత్రులతో చర్చించిన సీఎం చంద్రబాబు



అమరావతి : కరుడుగట్టిన నేరస్థుడితో రాజకీయాలు ప్రమాదకరమని సీఎం చంద్రబాబు అన్నారు. నేరగాళ్లతో రాజకీయాలు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలు ముగిశాక ఇతర అంశాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చర్చించారు. రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం మిగతా..2లో

## మహిళల జోలికొస్తే అదే చివరి రోజు

కడప జిల్లాలో విద్యార్థిని హత్య కేసుపై మంత్రి సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

విద్యార్థిని హత్య అత్యంత బాధాకరమని మంత్రి అన్నారు.



కడప: జిల్లాలో విద్యార్థిని హత్య కేసు ఉదంతం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఓ బాలికను ప్రేమోన్మాది అత్యంత పాశవికంగా గొంతు కోసి హతమార్చడం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనపై ఏపీ మంత్రి సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రేమపేరుతో బాలికను హత్య చేశాడని తెలుసుకుని ఆమె ఆవేదనకు గురయ్యారు. విద్యార్థిని హత్య అత్యంత బాధాకరమని మంత్రి అన్నారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## మహిళల జోలికొస్తే అదే చివరి రోజు: మంత్రి సవిత..

ఎంతో భవిష్యత్తు కలిగిన బాలిక హత్యకు గురికావడం మనసును కలిచివేస్తోందని చెప్పారు. బాలిక కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని.. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. ఇంకెవరూ మహిళల వైపు కన్నెత్తి చూడకుండా ఉండేలా శిక్షిస్తామని బాధిత కుటుంబానికి మంత్రి సవిత భరోసా కల్పించారు. నిందితుడు ఎంతటి వాడైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మహిళలు, బాలికల పట్ల ఉన్మాదుల్లా వ్యవహరిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు. మహిళలపై సైకోల్లా ప్రవర్తిస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని ఆగ్రహించారు. కూటమిది మహిళా పక్షపాత ప్రభుత్వమని అన్నారు. యువత బాధ్యతతో మెలగాలని.. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవుపలికారు. మగ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఓ కన్నేసి ఉంచాలని మంత్రి సవిత విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన కడప జిల్లా ఖాజీపేట మండలంలో ఈరోజు జరిగింది. ఆంజనేయకోట్టాలు గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్, అదే మండలంలోని మరో గ్రామానికి చెందిన బాలికను ప్రేమపేరుతో వేధించాడు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశాడు. ఆమె నిరాకరించడంతో గొంతు కోసి మరీ దారుణంగా హతమార్చాడు. హత్య అనంతరం గంటల వ్యవధిలోనే నిందితుడు వెంకటేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనతో రెండు గ్రామాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## స్థానిక ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలి

అమరావతి, ఏప్రిల్ 10 : స్థానిక సంస్థల ఎన్నికలపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. ఈరోజు(శుక్రవారం) మంత్రులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. స్థానిక ఎన్నికలు రాబోతున్నాయని.. అందరు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. కార్యకర్తలను, నేతలను కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. మంత్రులు అందరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూర్తిగా అందుబాటులో ఉండాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఎన్ని కార్యక్రమాలు ఉన్నా టీడీపీ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్‌కు అందుబాటులో ఉండి తీరాల్సిందేనని హుకుం జారీ చేశారు. పార్టీ ముఖ్యమనే విషయాన్ని అందరు గుర్తు పెట్టుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎందుకంటే పార్టీ కార్యకర్తలు ఇచ్చే విజ్ఞప్తులను మనం పూర్తిస్థాయిలో పరిష్కరించాలని మంత్రి నారా లోకేశ్ మార్గనిర్దేశం చేశారు.

## కేసీఆర్‌ను కలిసిన జీవన్ రెడ్డి..
## 'దేవుడే నన్ను పంపాడు' అంటూ భావోద్వేగం

పనిచేయాల్సిన అవసరం ఉందని జీవన్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. చాలా కాలం తర్వాత ఇన్నాళ్లకు కలిసి పనిచేసే అవకాశం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అంతకు ముందు, ఎర్రవెల్లికి చేరుకున్న జీవన్ రెడ్డికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు ఘనస్వాగతం పలికారు.

## టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్... పెరిగిన కరవు భత్యం

ఈ నిర్ణయంతో సుమారు 38 వేల మందికి పైగా ఆర్టీసీ సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. డీఏ పెంపు నిర్ణయం 2026 జనవరి నుంచే అమల్లోకి వస్తుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల బకాయిలను రాబోయే నెలల్లో సప్లిమెంటరీ బిల్లుల ద్వారా విడతలవారీగా చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ డీఏ పెంపు వల్ల ఆర్టీసీపై ప్రతి నెలా అదనంగా రూ.2.82 కోట్ల ఆర్థిక భారం పడనుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని పునరుద్ఘాటించారు. సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగులకు ఏటా జనవరి, జులై నెలల్లో డీఏను సవరిస్తారు. గత ఏడాది జులైలో కూడా ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం 2.1 శాతం డీఏ పెంచింది. తాజాగా మరోసారి డీఏను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకం ఆర్టీసీకి ఆర్థికంగా ఊతమిస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగి, సంస్థ ఆదాయం వృద్ధి చెందింది. గత ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నాటికి ఆర్టీసీ సుమారు రూ.954 కోట్ల నిర్వహణ లాభాన్ని ఆర్జించింది. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తుండటంతో సంస్థ కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయి. ఇదే సమయంలో కొత్త బస్సులను కొనుగోలు చేసి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా లాభాలను మరింత పెంచుకోవాలని ఆర్టీసీ యాజమాన్యం ప్రణాళికలు రచిస్తోంది.

## మహిళలకు, నిరుద్యోగులకు రూ.3000 ఆర్థిక సాయం

బంగాల్ సంస్కృతిని చూసి గర్వపడే ప్రతి పౌరుడికి ఇది సరికొత్త ఆశలు కల్పిస్తుందన్నారు. ఈ పత్రం 'సోనార్ బంగ్లా' (బంగారు బంగాల్) సృష్టికి ఒక రోడ్ మ్యాప్ అని పేర్కొన్నారు.

### మహిళలను ఆకట్టుకునేందుకు!

మహిళా ఓటర్లను ఆకట్టుకులనేందుకు, రాష్ట్రంలోని మహిళలకు నెలకు రూ.3వేలు చొప్పున నగదు బదిలీ చేస్తామని తమ బీజేపీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. అలాగే పోలీస్ ఫోర్స్ తో సహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. మమతపై విమర్శల జల్లుమరోవైపు అధికారంలో ఉన్న మమత బెనర్జీ ప్రభుత్వంపై అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలన ప్రజలకు ఒక పీడకలగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. "ప్రజలు ఎంతో ఆశతో మమతా దీదీకి అధికారం ఇచ్చారు. కానీ ఈ రోజు వారే మార్పు కోరుకుంటున్నారు" అని అన్నారు.

## గుంపు మేస్త్రీ అంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
## లక్ష్యంగా కల్వకుంట్ల కవిత ఘాటు విమర్శలు

భారీ ఎత్తున అవినీతి జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆమె, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రధానంగా హెచ్ఎండీఏ పరిధిలో సుమారు 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను విక్రయానికి పెట్టారని, అయితే ఆ నిధులను నగర అభివృద్ధికి వెచ్చించకుండా దారి మళ్లిస్తున్నారని ఆమె ఆరోపించారు. హెచ్ఎండీఏకు ఛైర్మన్‌గా, వైస్ ఛైర్మన్‌గా స్వయంగా ముఖ్యమంత్రే ఉన్నారని గుర్తు చేస్తూ, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఆయన అనుచరుల కనుసన్నల్లోనే పనులు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. ముఖ్యంగా టెండర్ల ప్రక్రియలో నిబంధనలను తుంగలో తొక్కారని కవిత ఆరోపించారు. గతంలో నామినేషన్ పద్ధతిలో జరిగిన పనుల కంటే, రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత సుమారు 1,140 కోట్ల రూపాయల కాంట్రాక్టులను అదే పద్ధతిలో అప్పగించారని, ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. పారదర్శకమైన టెండర్ల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండికొట్టి, కేవలం అవినీతి కోసమే 'ఫ్యూచర్ సిటీ' పేరుతో సరికొత్త నాటకాలకు తెరలేపారని విమర్శించారు. జీహెచ్ఎంసీ పాలన ప్రస్తుతం 'గుంపు మేస్త్రి' చేతుల్లో చిక్కి మహా అవినీతికి నిలయంగా మారిందని ఆమె వ్యాఖ్యానించారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో గతంలో సిట్ వేయించిన ముఖ్యమంత్రి, ఇప్పుడు అదే కాంట్రాక్టును ఎలా కొనసాగిస్తున్నారని ఆమె ప్రశ్నించారు.

## భోగాపురం విమానాశ్రయం
## ప్రారంభోత్సవానికి మోదీకి ఆహ్వానం!

ఒక రోజును, లేనిపక్షంలో ఆగస్టు 17 లేదా 19 తేదీల్లో మరొక తేదీని ప్రారంభోత్సవానికి కేటాయించాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ విమానాశ్రయ పనులు తుది దశకు చేరుకున్నాయి. సుమారు 98 శాతం పనులు ఇప్పటికే పూర్తవ్వగా, మిగిలిన ఫినిషింగ్ పనులను జూన్ 30వ తేదీ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగిస్తున్నారు. ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోవడమే కాకుండా... పర్యాటక, పారిశ్రామిక రంగాలు కొత్త పుంతలు తొక్కుతాయని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేయగా, అంతర్జాతీయ విమానాల రాకపోకలకు అవసరమైన ఇమ్మిగ్రేషన్ హోదాను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

## బీఆర్ఎస్ ఆరోపణలపై
## తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన పొంగులేటి..

ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలినా, కారుకూతలు కూసినా ఈ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని, ప్రతిపక్షాల తాటాకు చప్పుళ్లకు తాము బెదిరే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో నూతనంగా నిర్మించిన గోదాము ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ధాన్యం సేకరించిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా కింద ప్రతి ఎకరానికి రూ. 12,000 అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించేందుకు దానిని బంగాళాఖాతంలో కలిపి, పారదర్శకమైన 'భూ భారతి' విధానాన్ని తీసుకొచ్చామని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఎనభై వేల మంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తున్నామని, పండించిన సన్న బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించకుండా రేషన్ ద్వారా రాష్ట్రంలోని పేదలకు అందిస్తున్నామని మంత్రి వివరించారు.

# క్రిమినల్ తో రాజకీయాలు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి'

మొదటి పేజి తరువాయి

దాదాపు 3గంటలపాటు సుదీర్ఘంగా సాగింది. కేబినెట్ అజెండా అంశాలు ముగిశాక మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు పలు అంశాలపై చర్చించారు. జలధార, సూర్యఘర్, పీఎం కుసుమ్, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు మంత్రులు ఓనర్ షిప్ తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ మంత్రి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి 4 కార్యక్రమాల్లోనైనా పాల్గొనాలని సూచించారు. కూటమి ఎమ్మెల్యేలూ ఇదే అనుసరించాలన్నారు. జలధారకు ఉపాధి హామీ నిధులు అనుసంధానం అయ్యేలా పనులు చేపట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకం కింద వీలైనన్ని ఎక్కువ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ ఉండాలన్నారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల నివారణకు కృషి చేసేలా స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

బెదిరింపు రాజకీయాలను ధీటుగా తిప్పికొట్టాలి : ఈ సందర్భంగా కరుడుగట్టిన నేరస్థుడితో రాజకీయాలు ప్రమాదకరమన్న సీఎం




అన్నారు. క్రిమినల్ తో రాజకీయాలు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సీఎం సూచించారు. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రచారం చేసే క్రిమినల్ కుట్రలను మంత్రులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ తిప్పికొట్టాలని సూచించారు. ప్రజలకు వాస్తవాలు చెప్తూ వారిని చైతన్య పరచాలన్నారు. బెదిరింపు రాజకీయాలను ధీటుగా తిప్పికొట్టాలని ఆదేశించారు. కార్యదర్శుల పనితీరుపై చంద్రబాబు అసంతృప్తి : అంతకు ముందు కార్యదర్శుల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. క్యాబినెట్ భేటీ ప్రారంభమైనా, అజెండా తమకు రాలేదని సీఎం వద్ద మంత్రి మనోహర్ ప్రస్తావించారు. అజెండా ముందే వస్తే స్టడీ చేసుకుని క్యాబినెట్ కు వచ్చే వీలు ఉండేదని అన్నారు. దీనిపై స్పందించిన సీఎం కార్యదర్శుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవస్థలు మరింత ఉపయోగపడాల్సిందిపోయి రాను రానూ మరింత సంక్లిష్టంగా మారుతున్నాయని అధికారుల తీరును చంద్రబాబు తప్పుబట్టారు. డీమ్డ్ యూనివర్సిటీలను ఎక్కువ ప్రామోట్ చేయాలి : గతంలో కార్యదర్శులు సబ్జెక్టుల్లో భాగస్వాములవుతూ చర్చల్లో ఏ సందేహం వచ్చినా పూర్తిగా నివృత్తి చేసేందుకు చొరవ చూపేవారన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదని సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. డీమ్డ్ యూనివర్సిటీలను రాష్ట్రంలో ఎక్కువ ప్రామోట్ చేయాలని సీఎం ఆదేశించారు. 10 ఎకరాలకు తక్కువ కాకుండా నిబంధనలు పెట్టి నాణ్యత పెంచుతూ, ఎక్కువ డీమ్డ్ యూనివర్సిటీలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఏపీలో తక్కువ డీమ్డ్ యూనివర్సిటీలు ఉన్నాయని అన్నారు.

# ఎన్నికల వేళ మోదీ గిమ్మిక్కులు- నియోజకవర్గాల పునర్విభజనతో పెను ముప్పు

మొదటి పేజి తరువాయి

మోదీ సర్కార్ ఆసక్తి చూపుతోందని, ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు, ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలు దేశ ఎన్నికల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూసే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం 'ఇందిరా భవన్ 'లో మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ , జైరాం రమేశ్, సచిన్ పైలట్ , కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ విధంగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు ముందు కాంగ్రెస్ సీడబ్ల్యూసీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

అంత హడావుడి ఎందుకు?

మోదీ సర్కార్ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతోంది. అందులో 2029 పార్లమెంట్ ఎన్నికలకు ముందే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయడంతోపాటు, లోకసభ స్థానాల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 543 నుంచి 816కు పెంచి, అందులో 273 స్థానాలను మహిళలకు కేటాయించేలా బిల్లులు పెట్టనున్నారు. కాగా, 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలు చేసేందుకు, లోక్ సభ స్థానాలకు పెంచేందుకు సంబంధించిన ముసాయిదా బిల్లులకు కేంద్ర మంత్రివర్గం బుధవారమే ఆమోదం తెలిపినట్లు సమాచారం. అయితే ఇదంతా ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుత తమిళనాడు, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందడం కోసమే చేస్తున్నారని కాంగ్రెస్ సహా విపక్షాలు అన్నీ విమర్శిస్తున్నాయి.

### ప్రమాదకర పరిణామాలకు దారితీయెచ్చు!

కాగా, ప్రభుత్వం హడావుడిగా చేపడుతున్న డీలిమిటేషన్ ప్రక్రియ ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తుందని కాంగ్రెస్ కమ్యూనికేషన్ ఇన్ ఛార్జ్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ హెచ్చరించారు. ప్రస్తుతమున్న నియోజకవర్గాల సంఖ్య విషయంలో తాము ఎలాంటి అస్థిరత కలగకూడదని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన విషయంలో రాజ్యాంగాన్ని సవరించడానికి ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని కాంగ్రెస్ కేంద్రాన్ని హెచ్చరించింది. ఇది చాలా సున్నితమైన అంశమని, ఈ ప్రక్రియ వల్ల తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం



జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించింది. వీటితోపాటు పశ్చిమాసియా ఉద్రిక్తతలు గురించి, అమెరికా, ఇజ్రాయెల్ , ఇరాన్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం గురించి కూడా సీడబ్ల్యూసీలో కాంగ్రెస్ సమీక్షించింది. ఈ విషయంలో మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడింది. కాల్పుల విరమణ విషయంలో పాకిస్థాన్ కీలక పాత్ర పోషించిందని, తద్వారా విదేశాంగ విధానంలో మన దేశం వెనుకబడేలా మోదీ సర్కార్ చేసిందని దుయ్యబట్టింది. కాల్పుల విరమణ చర్చల విషయంలో ప్రధాని మోదీ ఎక్కడా ఎందుకు కనిపించలేదని ప్రశ్నించింది.

# రాజ్యసభ సభ్యునిగా నీతీశ్ ప్రమాణం- బిహార్ రాజకీయాల్లో ముగిసిన ఒక శకం

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : బిహార్ రాజకీయాల్లో ఒక శకం ముగిసింది. దశాబ్దాల పాటు రాష్ట్ర రాజకీయాలను శాసించిన నీతీశ్ కుమార్ జాతీయ రాజకీయాల్లోకి పునరాగమనం చేశారు. రాజ్యసభ సభ్యుడిగా శుక్రవారం ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో బిహార్ ముఖ్యమంత్రిగా తన రెండు దశాబ్దాలు ప్రస్థానానికి తెరపడినట్లయ్యింది. అంతేకాకుండా, బిహార్ అధికార పగ్గాలను చేపట్టాలని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బీజేపీ కల నెరవేరబోతోంది. రెండు దశాబ్దాలుగా ఎన్డీఏ కూటమిని నీతీశ్ కుమార్ అంతా తానై నడిపించారు. ఒకరకంగా చెప్పాలంటే రాష్ట్ర రాజకీయాల్లో ఆయన ఎన్డీఏకు ముఖచిత్రంగా ఉన్నారు. ఇప్పుడు ఆయన జాతీయ రాజకీయలకు వెళ్లడంతో బిహార్ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారబోతోంది.

### నెరవేరిన నాలుగు సభల కల

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలోని నాలుగు చట్టసభలైన అసెంబ్లీ,



మండలి, లోక్‌సభ, రాజ్యసభలో పని చేయాలనేది నీతీశ్ కుమార్ చిరకాల కోరిక. శుక్రవారం రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం స్వీకారం చేయడంతో ఆయన కల నెరవేరింది. తద్వారా నాలుగు చట్టసభలలో పనిచేసిన అతికొద్ది మంది నాయకులలో ఒకరిగా నీతీశ్ కుమార్ నిలిచారు. 1985లో తొలిసారి నీతీశ్ ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. 1989లో తొలిసారి లోక్ సభకు ఎన్నికయ్యారు. కేంద్రమంత్రిగా కూడా పనిచేశారు. 2006లో మొదటిసారి ఆయన మండలి సభ్యుడు అయ్యారు. తాజాగా ఎగువ సభకు ఎన్నికై తన చిరకాల కోరికను నెరవేర్చుకున్నారు.

### దేశ రాజకీయాల్లో అరుదైన ఘటన- సీఎం టు రాజ్యసభ

నీతీశ్ కుమార్ పరిణామం సమకాలిన దేశ రాజకీయాల్లో అరుదైన ఘటన అని చెప్పొచ్చు. ఒక ముఖ్యమంత్రి రాజ్యసభకు ఎన్నిక కావడం రాజకీయాల్లో చాలా అరుదుగా జరిగిన సంఘటన. అయితే రాజ్యసభకు ఎన్నికైన తర్వాత నీతీష్ కుమార్ తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన వెంటనే రాజీనామా చేయడానికి రాజ్యాంగపరమైన కారణాలు ఉన్నాయి. ఒక వ్యక్తి ఒకే సమయంలో అటు పార్లమెంట్, ఇటు శాసనసభలో సభ్యుడిగా ఉండకూడదని రాజ్యాంగంలోని ఆర్టికల్ 101 చెబుతోంది. ఇలాంటి సందర్భం వచ్చినప్పుడు రాజ్యాంగం 'ప్రొహిబిషన్ ఆఫ్ సైమల్టేనియస్ మెంబర్‌షిప్ రూల్స్, 1950' కింద వెసులుబాటును కల్పించింది. వ్యక్తి రెండు సభలకు ఎన్నికైనప్పుడు 14 రోజుల లోపు రెండింటిలో ఒక పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది ఆ నిబంధన చెబుతోంది. లేనిపక్షంలో వారి పార్లమెంట్ స్థానం కోల్పోయే అవకాశం ఉంటుంది. ఈ నిబంధన వల్లే నీతీశ్ తన ఎమ్మెల్సీ పదవికి మార్చి 30న రాజీనామా చేశారు.

## పాకిస్థాన్ గూఢచార మాడ్యూల్ గుట్టురట్టు చేసిన ఢిల్లీ పోలీసులు
# సీసీటీవీ'లతో సైనికుల కదలికలపై నిఘా పెట్టిన ఉగ్రముఠా




పాకిస్థాన్ హ్యాండర్లతో ఉగ్రముఠాకు సంబంధాలు- 11 మంది అరెస్టు- సాంకేతికతను ఉపయోగించి సైనిక కదలికలపై నిఘా

ఢిల్లీ : భారీ టెర్రర్ మాడ్యూల్‌ను ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ శుక్రవారం ఛేదించింది. పాకిస్థాన్ కు గూఢచర్యం చేస్తున్న 11 మందిని అధికారులు అరెస్టు చేశారు. పాకిస్థాన్‌కు చెందిన ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్(ఐఎస్ ఐ) కనుసన్నల్లో ఈ ముఠా పని చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ముఠా ప్రధానంగా గూఢచర్యం, ఆయుధాల అక్రమ రవాణా, సైనిక స్థావరాలపై రహస్య పరిశీలన వంటి కార్యకలాపాల్లో నిమగ్నమై ఉందని అధికారులు తెలిపారు. ఈ ముఠా సైనిక స్థావరాల కదలికలను కనిపెట్టడానికి సోలార్ పవర్‌తో నడిచే సీసీటీవీ కెమెరాలను రహస్యంగా ఏర్పాటు చేసినట్లు గుర్తించిన అధికారులు విస్తుపోయారు. పంజాబ్, హరియాణ, జమ్ముకశ్మీర్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని సున్నిత ప్రాంతాల వద్ద సౌరశక్తితో పనిచేసే సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తెలిసింది. ఇప్పటివరకు దాదాపు 9 కెమెరాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ కెమెరాలు మొబైల్ యాప్‌ల ద్వారా పాకిస్థాన్‌లో ఉన్న హ్యాండ్లర్లకు లైవ్ వీడియో పంపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఫేక్ ఐడీలతో సిమ్ కార్డులు తీసుకుని ఈ వ్యవస్థను నిర్వహించినట్లు తెలిసింది. ఈ ముఠా పంజాబ్‌లోని జలంధర్, పఠాన్‌కోట్, కపూర్తల, పాటియాలా, మోగా, హరియాణాలో అంబాలా, జమ్ముకశ్మీర్‌లో కథువా, రాజస్థాన్‌లో బికానేర్, అల్వార్ వంటి ప్రాంతాల్లో కెమెరాలు అమర్చినట్లు గుర్తించారు. ఈ ప్రాంతాల్లో సైనిక దళాల రాకపోకలు ఎక్కువగా ఉండటం, అంతర్జాతీయ సరిహద్దులకు సమీపంగా ఉండటం వల్లే ముఠా వాటిని లక్ష్యంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది.

### రెండు ఆపరేషన్స్

పోలీసులు ఈ ఉగ్రముఠాను రెండు ఆపరేషన్స్ లో ఛేదించారు. స్పెషల్ సెల్ నార్త్ రేంజ్ బృందాల నేతృత్వంలో జరిగిన మొదటి ఆపరేషన్ లో పంజాబ్ , ఢిల్లీకి చెందిన ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. వీరివద్ద నుంచి 9 సీసీ కెమెరాలు, 4 తుపాకులు, 24 కాట్రిడ్జ్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు సౌత్ వెస్ట్ రేంజ్ నిర్వహించిన రెండో ఆపరేషన్ లో పంజాబ్‌లో మరో ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసుల విచారణలో నిందితులు కీలక విషయాలను వెల్లడించారు. ఆయుధాలు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ద్వారా వచ్చే డబ్బుతో తమను ఈ నెట్ వర్క్ లోకి ఆకర్షింపజేశారని నిందితులు పోలీసుల విచారణలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, పంజాబ్ లోని తార్న్ తారన్‌కు చెందిన మన్ ప్రీత్ సింగ్ అనే వ్యక్తి ఈ ముఠాలో ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. మన్ ప్రీత్ పాక్ హ్యాండ్లర్లతో నేరుగా సంబంధాలు కొనసాగిస్తూ ఆయుధాల సరఫరా, కమ్యూనికేషన్ వ్యవస్థను సమన్వయం చేయడంలో ఇతను కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు.

### కీలక ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి పాక్ కు చేరవేత

దీర్ఘకాలిక గూఢచార కార్యకలాపాలను కొనసాగించడానికి స్థానిక యువతను నియమించుకోవడం, వారితో తమ నెట్‌వర్క్‌ను విస్తరించడం వంటి బాధ్యతలను కూడా ఈ మాడ్యూల్‌కు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల్లో కొందరు ఆర్మీ కంటోన్మెంట్ల వద్ద రెక్కీ నిర్వహించడం, సరిహద్దు అవతల ఉన్న హ్యాండ్లర్లతో ఫొటోలు, వీడియోలను పంచుకోవడంలో ఈ ముఠా ప్రధాన పాత్ర పోషిస్తునట్లు గుర్తించారు. ఈ క్రమంలో అన్మోల్ అనే నిందితుడు తన సహచరుడు సాహిల్, పలు ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసే బాధ్యత తీసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడి అయ్యింది. వీటితో పాటు పోలీసుల దర్యాప్తులో మరికొన్ని కీలక విషయాలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ మాడ్యూల్ భద్రతా స్థావరాలపై గ్రెనేడ్లతో దాడులు చేయాలని కూడా ప్రణాళికలు రచించినట్లు సమాచారం. అయితే, ఈ అరెస్టులతో పెద్ద ఉగ్రదాడిని ముందుగానే అడ్డుకున్నామని అధికారులు తెలిపారు. కాగా, సీసీటీవీ డేటా, మొబైల్ ఫోన్లలోని సమాచారాన్ని విశ్లేషిస్తూ మరిన్ని లింకులు వెలికితీయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు.

విజేత



# పోలీస్ శాఖలో రూ. 1.40 కోట్ల జీతాల కుంభకోణం బట్టబయలు

### ఒక పోలీసు ఉద్యోగి పై కేసు నమోదు



**విజేత,కరీంనగర్ క్రైమ్ :** పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మరణించిన సిబ్బంది పేర్లతో జీతాలు డ్రా చేస్తూ ప్రభుత్వ ధనాన్ని కాజేస్తున్న భారీ కుంభకోణాన్ని అధికారులు వెలికితీశారు. సుమారు రూ. 1,40,18,308 మేర నిధుల దుర్వినియోగం జరిగినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ విచారణలో తేలింది.గతంలో పే-సెక్షన్‌లో పనిచేసిన ఒక పోలీసు ఉద్యోగి మరణించిన ముగ్గురు కానిస్టేబుళ్ల ఎంప్లాయీ ఐడీలను ఉపయోగించి, ఐఎఫ్ఎమ్ఐఎస్ పోర్టల్‌లో ఇతరుల పేర్లను చేర్చారు. నిందితుడు ప్రైవేట్ బ్యాంకుల్లో నకిలీ ఖాతాలు తెరిచి, తన వ్యక్తిగత మొబైల్ నంబర్లను అనుసంధానించడం ద్వారా 2022 నుండి 2026 వరకు ప్రభుత్వ జీతాల సొమ్మును అక్రమంగా పొందారు.అక్రమంగా వచ్చిన సొమ్ముతో పర్సనల్ లోన్లు పొందడమే కాకుండా, నగదును వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నట్లు గుర్తించారు.ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు బాధ్యుడైన పోలీసుఉద్యోగిపై కరీంనగర్ Iటౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు తెలిపారు. ఇంకా ఎవరెవరికి ఈ ఘటనతో సంబంధాలు ఉన్నాయని అంతర్గత విచారణ జరుపుతున్నామని, పూర్తి విచారణ జరిపి బాధ్యులైన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

# మాతృశ్రీ హాస్పిటలో ఉచిత కుట్టు శిక్షణ శిభిరం ప్రారంభం





**విజేత,కరీంనగర్ :** వేములవాడ మరియు బి.ఎన్.రావు హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సహకారంతో ఈరోజు ఏప్రిల్ 10 నుండి మాతృశ్రీ హాస్పిటల్లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభం చేయడం జరిగింది ఈ కుట్టు మిషన్ శిబిరం ప్రతి బ్యాచ్ కి 15 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. దీనికి బి.ఎన్.రావు హెల్త్ ఫౌండేషన్ డాక్టర్ బి.ఎన్ రావు మాతృశ్రీ హాస్పిటల్ మరియు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చికోటి సంతోష్ కుమార్ ఎన్ఏసి వారికి ఫీజు చెల్లించి ఈ క్యాంప్స్ శిక్షణ శిఖరం నిర్వహిస్తున్న నేను సహకరించు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని తెలిపారు.

# దయనీయ స్థితిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రస్తుతం దయనీయ స్థితిలో కొనసాగుతోంది. ఇటీవల జరిగిన బదిలీల కారణంగా ఇక్కడ పని చేస్తున్న వైద్యులు ఇతర ప్రాంతాలకు వెళ్లగా, వారి స్థానంలో ఇప్పటివరకు కొత్త డాక్టర్లు బాధ్యతలు స్వీకరించలేదు. కేంద్రంలో కొంతమంది నర్సులు ఉన్నప్పటికీ, డాక్టర్లు లేకపోవడంతో రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదు. ప్రతి రోజు దూర గ్రామాల నుండి వచ్చే రోగులు చికిత్స కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఇతర ప్రాంతాలకు తరలించాల్సి రావడం ప్రజలకు భారంగా మారుతోంది. ఈ పరిస్థితిపై మండలంలోని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తి స్థాయి వైద్య సేవలు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు: ఎంపీడీవో సుశీల్ రెడ్డి



**విజేత మామడ:** మండుతున్న ఎండలకు రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వెల్మ సుశీల్ రెడ్డి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీవో హరికృష్ణ, హౌసింగ్ ఏఈ హరీశ్, కార్యదర్శులు పాల్గొన్నారు

# హుస్నాబాద్ ఇండస్ట్రియల్ పార్క్ లో భూమిని కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని: జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు





**విజేత, హుస్నాబాద్ ప్రతినిధి :** హుస్నాబాద్ సమీకృత కార్యాలయ సముదాయం లోని మీటింగ్ హాల్ లో టిజిఐఐసి ఇండస్ట్రియల్ పార్క్ లో వలన భూమి కోల్పోతున్న అక్కన్న పేట మండలం చౌటపల్లి, జనగామ, తోటపల్లి గ్రామాల రైతులతో భూ సేకరణ ప్రక్రియ గురించి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. హుస్నాబాద్ నియోజకవర్గంలో అక్కన్న పేట మండలంలో చౌటపల్లి, జనగాం, తోటపల్లి గ్రామాల్లో దాదాపు 124 ఎకరాలు భూమి టిజిఐఐసి కి అందించి ఇండస్ట్రియల్ పార్క్ గా అభివృద్ధి చేసి ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపనతో ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి లభిస్తుందని ప్రాంత అభివృద్ధి కోసం భూమిని ఇవ్వడానికి అందరూ సహకారం అవసరం అని తెలిపారు. మీప్రజావసరాల కోసం భూమిని త్యాగం చేస్తున్న మీకు ప్రభుత్వ తరపున దక్కాల్సిన నష్టపరిహారం త్వరగా అందేలా చూస్తామని భూమిని త్వరగా అందించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం అందరికీ ఆమోద యోగ్యమైన పరిహారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్లు తదితరులు ఉన్నారు.

# ప్రపంచం ఓడిపోయింది భారత్ చరిత్ర సృష్టించింది 700 ఏళ్ల ఇంధన రహస్యం

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

**విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రెటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ ఇప్పుడు భారత్ చేతుల్లో ప్రపంచమంతా ఇంధనం కోసం వెతుకుతుంటే, తన సొంత మట్టిలోని ఇసుక రేణువుల్లో బంగారాన్ని-థోరియం దాచుకున్న దేశం భారత్.140 కోట్ల జనాభా అవసరాలకు బొగ్గు, పెట్రోల్ సరిపోవని గుర్తించిన భారత్, ఆకాశంలోని సూర్యుడి కంటే ప్రకాశవంతమైన కల కన్నది.అభివృద్ధి చెందిన దేశాలు యురేనియం కోసం పరుగులు తీస్తుంటే, భారత్ తన సముద్ర తీరాల్లోని థోరియం నిల్వలను చూసి చిరునవ్వు చిందించింది.. ప్రపంచ థోరియం నిల్వల్లో 25 శాతం కలిగి ఉన్న భారత్, రాబోయే 700 ఏళ్ల ఇంధన భద్రతను అక్కడే దాచి ఉంచింది అని..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు. థోరియం ఉన్నంత మాత్రాన సరిపోదు, దానిని మండించడానికి ఒక 'నిప్పుకణిక' కావాలి. అణు విజ్ఞాన దిగ్గజం హోమీ జహంగీర్ భాభా 1950లో రూపొందించిన మూడు అంచెల ప్రణాళిక కేవలం కాగితం కాదు, అది ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే భారత బ్లూప్రింట్. మొదటి దశలో సహజ యురేనియం వాడి, దాని ద్వారా 'ప్లుటోనియం' అనే మంత్రం లాంటి ఇంధనాన్ని భారత్ వేరుచేసింది. ఇది విత్తనాన్ని నాటి వటవృక్షాన్ని పెంచడం వంటి అద్భుత విద్య.. పాశ్చాత్య దేశాలు భారత్‌ను చూసి నవ్వాయి.ఈ ప్రమాదకరమైన సాంకేతికత మీకు అబ్బదు అని తీర్పునిచ్చాయి. కానీ 2025 ఏప్రిల్ 7న కల్పక్కంలోని 'ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్' క్రిటికాలిటీ సాధించడంతో ప్రపంచం నిశ్శబ్దమైపోయింది. తాను వాడే ఇంధనం కంటే ఎక్కువ ఇంధనాన్ని తనే తయారు చేసుకునే ఈ రియాక్టర్ శాస్త్ర ప్రపంచంలో ఒక అద్భుతం. అమెరికా, జపాన్, ఫ్రాన్స్ వంటి దేశాలు కోట్లు ఖర్చు చేసి విఫలమై వెనక్కి తగ్గిన చోట భారత్ విజయకేతనం ఎగురవేసింది. ఈ ప్రయాణం చాలా ప్రమాదకరమైనది. రియాక్టర్‌ను చల్లబరచడానికి వాడే ద్రవ సోడియం గాలికి తగిలితే మండుతుంది, నీటికి తగిలితే పేలుతుంది. రష్యా రియాక్టర్లలో కూడా లీకేజీలు జరిగినప్పుడు భారత శాస్త్రవేత్తలు వెరవలేదు.22 ఏళ్ల కఠిన శ్రమ, 900 మిలియన్ డాలర్ల పెట్టుబడి నేడు భారత్‌ను ప్రపంచ అగ్రస్థానంలో నిలబెట్టాయి. రెండో దశ విజయవంతం కావడంతో భారత్ వద్ద ఇప్పుడు 'యురేనియం-233' అనే ఇంధనం ఉంది. థోరియం నుండి ఈ ఇంధనాన్ని తయారు చేయడంతో భారత్ మూడో దశ ప్రారంభమవుతుంది. ఇది కేవలం ప్రాజెక్ట్ కాదు, ఇంధన రంగంలో భారత్ సాధించిన 'పూర్ణ స్వరాజ్'. ఇకపై యురేనియం కోసం విదేశాల ముందు చేయి చాచాల్సిన అవసరం లేదు. మన మట్టిలోని థోరియంతోనే మన ఇళ్లు వెలుగుతాయి. 1966లో కన్నుమూసిన హోమీ భాభా కల 2026లో సాకారమైంది. థోరియం చక్రం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తుకు కాలుష్యం లేదు, కొరత లేదు. ఐఎస్ఆర్ఓ అంతరిక్షంలో సాధించినట్లే, అణుశక్తి రంగంలో కూడా భారత సత్తాను ప్రపంచం అంగీకరించింది భారత అణు సింహం మేల్కొంది ఇక 700 ఏళ్లు భారత్ ప్రపంచాన్ని నడిపిస్తుంది..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.



# చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్ లో ఉన్న చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి..ఆన్లైన్ లో లబ్ధిదారుల వివరాల నమోదు సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు. ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలని ఇప్పటికే అన్ని చౌక ధరల దుకాణాలకు అందించింది. ఈ సందర్భంగా పలువురు రేషన్ కార్డుల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఇప్పటిదాకా ఎందరు లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకువెళ్ళారు. పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రేషన్ డీలర్ ను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. పరిశీలనలో సిరిసిల్ల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మర్లవాడలో ఆర్టీసీ బస్సుల రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటుకు వినతి





**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని మర్లవాడలో ఆర్టీ బస్సుల రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ కరీంనగర్ 2 డిపో మేనేజర్ ను కలిసిన బిజెవైయం జిల్లా ప్రదాన కార్యదర్శి సంగ నరేష్ పట్టణ పరిధిలోని 14 వ వార్డు కు చెందిన మర్లవాడ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కరీంనగర్ 2 డిపో మేనేజర ని కలిసి వారికి వినతి పత్రం సమర్పించారు.మర్లవాడలో సుమారు 80 కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, ఆ ప్రాంతంలో ఆర్టీసీ బస్సులు ఆగే సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని,ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ సుమారు 2 కిలోమీటర్లు నడిచి చొప్పదండి ఎన్.టి.ఆర్. చౌరస్తా చేరుకోవాల్సి వస్తోందని,వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రమై, ప్రజల దైనందిన జీవన విధానాన్ని దెబ్బతీస్తోందని వా...

# మృతుని కుటుంబానికి 50కేజీ ల బియ్యం అందచేత



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోఇటీవల గుండెపోటుతో మృతిచెందిన సీనియర్ జర్నలిస్ట్ సంబోజి శేఖర్ కుటుంబాన్ని పరామర్శించి , చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ తమ వంతు సహాయంగా 50 కేజీల బియ్యం బ్యాగ్‌ను అందచేశారు . ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు సంభోజి శేఖర్ మరణం పత్రికా రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# శుక్రవారం వారసంత లో చలివెంద్రాన్ని ప్రారంభించిన చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలో ప్రతి శుక్రవారం జరిగే కూరగాయల వారసంతలో దారుల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, పెరుమాండ్ల మానస గంగయ్య లు ప్రారంభిశీచారు. వారసంతకు వచ్చేమండల పట్టణ పరిసర ప్రాంత ప్రజల దాహార్తి తీర్చేందుకు దారుల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుంది. చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ దారుల్ ఖైర్ సొసైటీ సభ్యులు చలివేంద్రాన్ని గత 8 సంవత్సరాల నుండి ఏర్పాటు చేసి వారసంతకు వచ్చే ప్రజలకు ఇక్కడ కూరగాయలు అమ్ముకునే వ్యాపారులకు చల్లని మినరల్ వాటర్ ద్వారా వారి దాహార్తి తీర్చడం, ద్వారా వారికీ ఎంతో సేవ చేస్తున్నారని సొసైటీ సభ్యులను అభినందించారు. గత 8 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలని కుల మతాలకు అతీతంగా సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ఐక్యతను ఛాటి చెపుతూ అందరికి ఆదర్శంగా నిలుస్తూ సోదర భావాన్ని చాటుతున్న ముస్లిం సంఘం సభ్యులు గర్వకారణం అని ప్రశాంసించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోట్టే సునిత అశోక్,గుర్రం సుజిత్ రేడ్డి, కోత్త సుమలత గంగరేడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్టా మంగ కూమార్, సింహాచలం ప్రభాకర చార్యులు, ముస్లిం మైనారిటీ మండల, పట్టణ అధ్యక్షుడు జహిరొద్దిన్, జామే మస్జిద్ అధ్యక్షుడు అబిద్ అలీ, మాజీ కో ఆప్షన్ ఖాజా, డాక్టర్ ఖుద్దుస్, అహ్మద్ బిన్ సులేమాన్, అంజాద్ ఖాన్, నాజిబ్ అహ్మద్, ఇంజనీర్ షకీల్, జామలుద్దీన్, మతినుద్దీన్, అసిఫ్ అలీ, గౌసొద్దీన్ , అహ్మద్, సాజిద్, ఆసిఫ్ ముస్లిం యువకులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ స్రవంతి రాజేందర్ గుప్తా





**విజేత.రామాయంపేట :** గిట్టుబాటు ధర కల్పించడం కోసమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామ సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా సూచించారు. గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఉపసర్పంచ్ బాబు నాయక్ తో కలిసి ఆమె ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యం దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని రైతులకు సూచించారు. అంతకుముందు ఉచిత పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ స్రవంతి ప్రారంభించారు. గాలికుంటు వ్యాధి నివారణకు ప్రభుత్వం ఉచిత వ్యాక్సినేషన్ పంపిణీ చేపట్టిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సీసీ విజయలక్ష్మి,వివోఏ లు కమ్మరి శ్యామల, రాజు,కమ్మరి రమేష్ చారి, సుధాకర్ రెడ్డి, దుర్గా నాయక్, కాట్రియాల సిద్ధ రాములు, కాట్రియాల బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# పలువురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ చెక్కుల పంపిణీ





**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని రైతువేదికలో శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య,మండల నాయకులు, ప్రజాప్రతినిధులు,అధికారుల చేతులమీదుగా మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జి.అంజయ్య మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లి అనేది ప్రతిఒక్క తల్లిదండ్రులకు భారం కాకుండా ఆ కుటుంబాలకు ఆర్థికంగా సహాయపడేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ పథకాలు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆశాజ్యోతి, నాయబ్ తహశీల్దార్ నరేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్,మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు,పలు గ్రామాల సర్పంచ్ లు,పలువురు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన వైద్య....

### హెచ్ఎం కరివేద మధుసూదన్ రెడ్డి




**విజేత, తరిగొప్పుల :** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉంటారని నాణ్యమైన విద్య అందుతుందని హెచ్ఎం కరివేద మధుసూదన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక పీఎం శ్రీ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని నర్సాపూర్ లో బడి బాట కార్యక్రమం చేపట్టారు. పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి నర్సాపూర్ గ్రామంలోని పాఠశాల విద్యార్థులు, గ్రామంలో బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాల చేర్చడం కోసం గ్రామ పెద్దలను, తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నటువంటి వివిధ రకాల సహపాఠ్య కార్యక్రమాలు, పాఠశాలలోని వసతులు, నాణ్యతతో కూడిన విద్యను అందించడం కోసం ఉపాధ్యాయ బృందం చేపడుతున్నటువంటి భోధనాభ్యసన కార్యక్రమం గురించి తల్లిదండ్రులకు వివరించారు.ప్రభుత్వ పాఠశాల పట్ల నమ్మకం కలిగేలా వివరించడం జరిగింది. తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుటకు సుముఖత వ్యక్తపరిచినట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం








**విజేత, కరీంనగర్ :** 'అ్రైవ్ అలైవ్ 'పై సీపీ గౌష్ ఆలం సమీక్ష.రాష్ట్రవ్యాప్త "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రతా వారోత్సవాలుఏప్రిల్ 13 నుండి 18 వరకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు

**కరీంనగర్:** రోడ్డు ప్రమాదాల రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అ్రైవ్ అలైవ్ " రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ అమలుపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సీపీ వెల్లడించారు.

**వారం రోజుల కార్యాచరణ ముఖ్యాంశాలు:**

సమీక్షా సమావేశంలో సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, వారం రోజుల పాటు రోజుకో ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

**ప్రధానాంశాలు:**

మొదటిరోజు (13వతేది సోమవారంనాడు)

గ్రామ స్థాయి కమిటీలు: ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి, స్థానిక ప్రజలకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడం. (14వతేది మంగళవారంనాడు)రెండవరోజు ప్రమాణ స్వీకారం: వాహనదారులు, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా సామూహిక ప్రమాణ స్వీకార కార్యక్రమాలు చేపట్టడం. (15వతేది బుధవారంనాడు) మూడవరోజు బ్లాక్ స్పాట్స్ గుర్తింపు: ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, అక్కడ తక్షణమే హెచ్చరిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్స్ మరియు రోడ్ మార్కింగ్స్‌ను పునరుద్ధరించడం.(16వతేది గురువారంనాడు)?నాల్గవరోజు విద్యార్థులకు అవగాహన: పాఠశాలల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు, చిన్నతనం నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణ అలవడేలా విద్యార్థులకు అవగాహన కల్పించడం. ఆటో, బస్సు, లారీ డ్రైవర్లకు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతను వివరించడం.(17వతేది శుక్రవారంనాడు)ఐదవరోజు గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత: ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ అవర్) లో బాధితులకు అందించాల్సిన ప్రాథమిక చికిత్స, సహాయంపై ప్రజలకు వివరించడం.(18వతేది శనివారంనాడు)?ఆరవరోజు: నో ఫైన్ డే: వారంలో ఒక రోజు ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరిమానాలు విధించకుండా, కేవలం కౌన్సెలింగ్ ద్వారా వాహనదారుల్లో మార్పు తీసుకురావడం.

**ప్రజల సహకారం అనివార్యం:**

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. "రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. నిబంధనల పట్ల నిర్లక్ష్యం ప్రాణనష్టానికి దారితీస్తుంది. 'అ్రైవ్ అలైవ్ ' లక్ష్యం నెరవేరాలంటే డ్రైవర్లు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలి," అని పిలుపునిచ్చారు. సురక్షిత ప్రయాణం సుఖమయ జీవనం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

# మన పోలీస్ మన ఊరు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన విజయవంతం చేయాలి

## గ్రామాల్లో శాంతి భద్రతల బలోపేతానికి మర్కుక్ పోలీసుల దిశానిర్దేశం






**విజేత గజ్వేల్ :** గజ్వేల్ రూరల్ సి ఐ రవి రాజు మర్కూక్ ఎస్సై దామోదర్ ఆధ్వర్యంలో మండల ప్రజాప్రతినిధులతో పోలీసుల అవగాహన సమావేశం నిర్వహించారు.సిద్దిపేట జిల్లా పరిధిలో గ్రామాల్లో శాంతి భద్రతల బలోపేతం సామాజిక అవగాహన పెంపు లక్ష్యంగా గజ్వేల్ రూరల్ పోలీసులు విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు మర్కూక్ ఎస్ఐ దామోదర్ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచులు ఉపసర్పంచులు, వార్డు సభ్యులతో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సీఐ రవిరాజు ఎస్సై దామోదర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన పోలీస్ మన ఊరు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం ఒక గ్రామాన్ని ఎంపిక చేసి కులమత భేదాలకు అతీతంగా గ్రామస్తులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలను తెలుసుకునీ అక్కడికక్కడే సమస్యను పరిష్కారం చేస్తామని తెలిపారు.అదేవిధంగా ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ కార్యక్రమం ద్వారా బాధితుల వద్దకే పోలీసులు వెళ్లి సేవలు అందిస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేసి దీనిపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎండాకాలంలో కాలువల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్న విద్యార్థులపై ప్రత్యేక నిఘా అవసరమని సూచించారు. గ్రామ పాలకవర్గాల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టి భద్రతను పెంపొందించాలని తెలిపారు. గ్రామాల్లో సామాజిక పరివర్తన కోసం ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే 100 డయల్ సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచిస్తూ ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుండి పెరుగుతున్న ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై ఆందోళన వ్యక్తం చేశారు. యువత ఆర్థిక ఇబ్బందులకు గురై ప్రాణాలు కోల్పోతున్న ఘటనలను దృష్టిలో ఉంచుకుని గ్రామ స్థాయిలోనే ఈ బెట్టింగ్‌లను నియంత్రించేందుకు పాలకవర్గాలు ముందుకు రావాలని కోరారు.రోడ్డు భద్రతపై దృష్టి సారిస్తూ మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంక్ డ్రైవింగ్)కు పూర్తిగా దూరంగా ఉండాలని హెచ్చరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు.జిల్లా పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నిరుద్యోగ యువత తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ముందుకు రావాలని తెలిపారు.ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలు, సామాజిక బాధ్యతల పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి సమావేశాలు దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు.

# విద్యార్థులకు నిర్వహిస్తూన్న వార్షిక పరీక్షల పరిశీలన







ఎన్.శంకర్,
మండల విద్యాధికారి,సదాశివపేట మండలం

**విజేత,సంగారెడ్డి ప్రతినిధి :** సదాశివపేట మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలు సూరారం మరియు ఎల్లారం పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహిస్తున్న వార్షిక పరీక్షలు ఎస్.ఏ-2 ను శుక్రవారం పరిశీలించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖా ఆదేశం ప్రకారం వార్షిక పరీక్షలను షెడ్యూల్ ను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.హెచ్ఎం మరియు టీచర్స్ 1నుండి 7వ తరగతి విద్యార్థుల పరీక్షా సమయం ఉదయం 9గంటల నుండి 11:30 నిమిషాల వరకు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాలను సందర్శించిన సందర్భంగా పరీక్ష సమయం పాటించకుండా విద్యార్థులకు త్వరగా పరీక్షలు నిర్వహించారని గమనించడం జరిగిందని, ఈ విధంగా చేయరాదని, విద్యార్థులు కూడా పరీక్షల నియమాలను పాటించేలా చూడాలని తెలిపారు,పరీక్ష పూర్తి అయిన వెంటనే, తర్వాత వ్రాసే విషయాన్ని(సబ్జెక్ట్) చదివించాలని హెచ్.ఎం మరియు టీచర్స్ కు సూచించడం జరిగిందని, మండలంలో గల ప్రతి పాఠశాలలో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా, సమయపాలన పాటించాలని తెలిపారు.విద్యార్థులను 12: 30 నిమిషాల ముందే పాఠశాల నుండి విద్యార్థులను పంపకూడదని, విద్యార్థులు తరపున తల్లిదండ్రులు వచ్చి హెచ్.ఎం అనుమతి తీసుకున్న తర్వాతనే పాఠశాల నుండి పంపించాలని తెలిపారు. మధ్యాహ్నం 12:30 కు మధ్యాహ్న భోజనం పెట్టాలని,ఇదే విధంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో వార్షిక పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయని, కొన్ని పాఠశాలలో సమయ సారిణి పాటించడం లేదని, కచ్చితంగా పరీక్షల నియమాలను అమలు చేయాలని, లేని యెడల శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్.ఎం మరియు టీచర్స్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శివశంకర్, బస్వరాజు, టీచర్స్, ఎంఆర్సి స్టాఫ్ అక్బర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్. శంకర్ తెలిపారు.

# మినికి శ్రీభక్తఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న వైఎస్ఆర్సిపి మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్





**విజేత రామసముద్రం :** రామసముద్రం మండలంలోని మినికి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీభక్తఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు మదనపల్లి నియోజకవర్గ వై యస్ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ గ్రామ ఉత్సవాల్లో పాల్గొన్నారు. సందర్భంగా గ్రామస్తులు ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీభక్తాఆంజనేయస్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ స్వామి వేద మంత్రాలతో ఆశీర్వాదాములతో దీవించారు, నిసార్ అహ్మద్ మాట్లాడుతూ మినికి గ్రామ శ్రీ భక్తా ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట కు నన్ను ఆహ్వానం పలికినందుకు గ్రామస్థులకు ధన్యవాదములు తెలుపుతున్న స్వామి వారిని గ్రామనడిబొడ్డున ఆహ్లాధకరమైన ప్రదేశంలో దేవుడిని ప్రతిష్టించడం చాలాసంతోషంగా ఉన్నదని స్వామి వారిని దర్శనం చేసుకోవడం నాపూర్వ సుకృతంగా భావిస్తున్న,శ్రీభక్తాంజనేయ స్వామి దయతో వర్షాలు బాగా కురిసి సుఖ సంతోషాలతో ఉండాలని మండలంలో టమోటా,మామిడి పంట ఎక్కువగా పండిస్తారని ఈ సంవత్సరం టమోటా, మామిడి రైతులకు మంచిగా ధరలు రావాలని దేవుడిని కోరుకుంటూన్నని టమోటా పంటకు అధిక ధరలు వస్తే ఈ భక్తఆంజనేయ స్వామి వారికి మొక్కులు చెల్లించుకుంటానన్నారు. కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్,మయూరి రఘుపతి రెడ్డి,వి ఎస్ రెడ్డి కేశవరెడ్డి, ఎంపిపి రమణారెడ్డి, స్టేట్ బిసి జనరల్ సెక్రటరీ గెవన్న జమున సుబ్బారెడ్డి,వాసుదేవ రెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, కొండూరు కృష్ణా రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, శ్రీధర్ రెడ్డి రమణప్ప, రెడ్డెప్ప,వైసీపీ నియోజకవర్గ నాయకులు తిమ్మయ్య, పురాండ్లపల్లె ఈశ్వర్ రెడ్డి,సుజ్ఞాన మూర్తి రాధారెడ్డి, తిమ్మారెడ్డి,దర్శన్ గౌడ్ రెడ్డివీరే గౌడ్ సర్దార్ బాషా, ముక్తార్ అహ్మద్,గొల్లపల్లె నాగరాజ, ఆంజి, వై. రాజు బిన్ని, రామాంజులు, చాకల సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవ దృక్పథంతో సర్పంచ్ ఎండి ఇబ్రహీం తక్షణ స్పందన



**విజేత బెల్లంపల్లి :** నెన్నెల్ మండలంలో మానవత్వాన్ని ప్రతిబింబించే ఘటన చోటుచేసుకుంది. టీ రోడ్ గ్రాడ్ వద్ద గత 20 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలి పరిస్థితి గురించి సమాచారం అందగానే సర్పంచ్ ఎండి ఇబ్రహీం వెంటనే స్పందించారు. గ్రామ వైద్యుడు నరేష్ తో కలిసి ప్రథమ చికిత్స అందించి, పరిస్థితిని పోలీసు అధికారికి తెలియజేశారు. పోలీసు అధికారి ఆలీ ఆధ్వర్యంలో వెంటనే అత్యవసర వైద్య సిబ్బందిని పిలిపించి, మెరుగైన చికిత్స కోసం వృద్ధురాలిని బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించారు. సర్పంచ్ తక్షణ చర్యలతో గ్రామస్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి ఇబ్రహీం, ఆలీ, ప్రసాద్, భాస్కర్, కృష్ణ స్వామి, తాజ్, శ్రీశైలం, శ్రీనివాస్, లక్ష్మణ్, రమేష్, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ చేశారని పోలీసులు వాహనాన్ని సీజ్ చేయకూడదు: హైకోర్టు



**విజేత,హైదరాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనం నడిపినంత మాత్రాన ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకునే లేదా సీజ్ చేసే అధికారం పోలీసులకు లేదని హైకోర్టు స్పష్టం చేసింది. వాహనదారుడు మత్తులో ఉంటే, అతడి బంధువులకు లేదా స్నేహితులకు సమాచారం అందించి వాహనాన్ని అప్పగించాలని సూచించింది. ఒకవేళ ఎవరూ లేకపోతే మాత్రమే తగిన జాగ్రత్తలతో వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించాలని పేర్కొంది.

# ప్రభుత్వం ముదిరాజ్ లకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి..! సల్కం శేఖర్




**విజేత మామడ:** ముదిరాజ్ కుల సభను హైదరాబాద్ లో నిర్వహించుకుంటే కులసంఘ నాయకులను శుక్రవారం రోజున ముందస్తు అరెస్ట్ చేయడాన్ని తప్పుపడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సల్కం శేఖర్. ముదిరాజ్ కులస్థులకు న్యాయం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని అన్నారు. ముదిరాజ్ లకు ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు,హామీలు నెరవేరిస్తేనే పార్టీకి అండగా ఉంటామని,అరెస్టులతో ఉద్యమాన్ని అణచలేరని,అణగదొక్కాలని చూస్తే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఇకపై రాష్ట్ర స్థాయిలో కార్యాచరణ మొదలవుతుందని అన్నారు, ఇందులో సర్పంచులు,తిరుమల్, అశోక్, ఉపసర్పంచ్, ముత్యశీ,సాయినాథ్, ప్రశాంత్, శ్రీనివాస్, భావన్న, రేసు సాయన్న, ముదిరాజ్ లు నాయకులు ఉన్నారు.

# పోటు రంగారావుపై యూఏపీఏ కేసు ఎత్తివేయాలి సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్




**విజేత, సత్తుపల్లి :** సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావుపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) నమోదు చేసిన యూఏపీఏ కేసును తక్షణమే ఎత్తివేయాలని పార్టీ సత్తుపల్లి మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ కేసు కుట్రపూరితమైందని పేర్కొంటూ శుక్రవారం సత్యంపేట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి అవుకు వెంకన్న, నాయకులు గంటా శ్రీనివాసరావు, అమర్లపూడి శరత్, మండల కార్యదర్శి తాటి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యవాదుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. గత 50 ఏళ్లుగా పోటు రంగారావు భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంగా రాజ్యాంగబద్ధంగా ప్రజా ఉద్యమాలు నడుపుతున్నారని గుర్తు చేశారు.ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిపై అక్రమ కేసులు బనాయించడం అప్రజాస్వామిక చర్య అని వారు అన్నారు. రాజ్యాంగ పరిధిలో ప్రభుత్వాలను ప్రశ్నించడం నేరం కాదని స్పష్టం చేశారు.యూఏపీఏ చట్టం కింద నమోదు చేసిన ఈ కేసులో ఈ నెల 22న విచారణకు హాజరు కావాలని ఎన్ఐఏ నోటీసులు జారీ చేయడాన్ని వారు ఖండించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలు అనుసరిస్తోందని, ప్రశ్నించే గొంతులను 'అర్బన్ నక్సలైట్లు' పేరుతో అణగదొక్కడం సరైంది కాదని విమర్శించారు.తక్షణమే ఈ కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, ప్రజలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఈ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా గళమెత్తాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కందిమల్ల నాగప్రసాద్, పాండు, వాసు, కృష్ణవేణి, అలివేలు, జాపాలి తదితరులు పాల్గొన్నారు.

# మర్లవాడలో ఆర్టీసీ బస్సుల రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటుకు వినతి



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని మర్లవాడలో ఆర్టీ బస్సుల రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ కరీంనగర్ 2 డిపో మేనేజర్ ను కలిసిన బిజెవైయం జిల్లా ప్రదాన కార్యదర్శి సంగ నరేష్ పట్టణ పరిధిలోని 14 వ వార్డు కు చెందిన మర్లవాడ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కరీంనగర్ 2 డిపో మేనేజర ని కలిసి వారికి వినతి పత్రం సమర్పించారు.మర్లవాడలో సుమారు 80 కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, ఆ ప్రాంతంలో ఆర్టీసీ బస్సులు ఆగే సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని,ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ సుమారు 2 కిలోమీటర్లు నడిచి చొప్పదండి ఎన్.టి.ఆర్. చౌరస్తా చేరుకోవాల్సి వస్తోందని,వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రమై, ప్రజల దైనందిన జీవన విధానాన్ని దెబ్బతీస్తోందని వారు కోరారు. ప్రజల సౌకర్యం కోసం తక్షణమే మర్లవాడలో ఆర్టీసీ బస్సులకు రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని వారిని కోరారు.మర్లవాడలో బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకుంటే ప్రజలకు ఉపశమనం కలగడమే కాకుండా ఆర్టీసీ ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలి..!



**విజేత మామడ:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును నిర్మల్ నియోజకవర్గ బాధ్యులు కూచాడి శ్రీహరీ రావు శుక్రవారం రోజున క్యాంప్ ఆఫీసులో కలిసి నిర్మల్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ముఖ్యంగా పొన్కల్, పాక్ పట్ల గ్రామాల్లో అదనంగా వెంటనే మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న, తెల్ల జొన్న కేంద్రాలను ప్రారంభించాలని,వ్యవసాయ శాఖ మంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రైతులు ధాన్యాన్ని తగిన మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులకు భరోసాగా ఉండాలని శ్రీహరి రావు అన్నారు.వారితో పాటు మామడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భుజంగ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

విజేత
శనివారం-11-ఏప్రిల్-2026

# కాలభైరవునికి కూష్మాండ దీపారాధన





**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** సదాశివపేట మండలంలోని అరుర్ గ్రామ శివారులో కొలువైన శ్రీ కాలభైరవ స్వామి కి అత్యంత ప్రతికరమైన రోజు కలాష్టమి సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు నిర్వహించిన భక్తులు, కాలభైరవ స్వామి ఆలయ పూజారి మదుపతి సంతోష్ స్వామి ఉదయాన్నే స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి,ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తులు ఈరోజు కలాష్టమి సందర్భంగా శ్రీ కాలభైరవ స్వామి,మహాలక్ష్మి ,కుబేర స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఆలయంలో కుష్మాండ దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి మదుపతి సంతోష్ స్వామి మాట్లాడుతూ ఈరోజు విశేషంగా ఆ కాలభైరవ స్వామిని దర్శించుకుని స్వామి ముందు దీపారాధన చేయడం వల్ల సకలపాపాలు తొలిగి ఆయురారోగ్యలు, భోగభాగ్యాలు, నర దిష్టితొలగి, ఆయురారోగ్యాలతో ఉంటారని అపారమైన నమ్మకం అని అన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల కాకుండా దూర ప్రాంతాల నుండి సైతం భారీగా భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు, అన్న వితరణ పంపిణీ



**విజేత బెల్లంపల్లి :** తాండూరు మండలం కాసిపేట గ్రామానికి చెందిన ఉమ్మడి ద్వారాకపూర్ మాజీ సర్పంచ్ దివంగత సాత బానయ్య రెండో వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు కాసిపేట ప్రాథమికోన్నత పాటశాల విద్యార్థులకు ప్లేట్లు, అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముదాం వనజ మాట్లాడుతూ.. దివంగత మాజీ సర్పంచ్ సాత బానయ్య ఉమ్మడి ద్వారాకపూర్ పంచాయతీని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. వర్ధంతి నాడు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కస్తూరీ మాధురి, శ్రీధర్, ఉప సర్పంచ్ బోయిని సుమలత, మాజీ గ్రంథాలయ చైర్మన్ సల్వాజి మహేందర్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గట్టు మురళీధర్ రావు, మాజీ జెడ్పీటిసి సాలిగాం బానయ్య, మాజీ ఎంపిపి సిరంగి శంకర్, వార్డు సభ్యులు గోవర్ధన్, గోపాల్, తిరుపతి, రమేష్, నాయకులు సంతోష్, నాగరాజు, సాగర్, ఎస్ సంతోష్, కిరణ్, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం





**విజేత కృష్ణ :** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో క్రీడా పోటీలను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి కొండయ్య ప్రారంభించారు భారతదేశంలోని అన్ని పార్లమెంటు నియోజక వర్గాల్లో ఈ యొక్క క్రీడా పోటీలను నిర్వహిస్తున్నమని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి ప్రతిభను వెలికితీయాలని ఉద్దేశంతోనే ఈ యొక్క క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని ఈ క్రీడా పోటీల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు, యువకులు, క్రీడాభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనాలని ఈ క్రీడా పోటీలను మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో, చివరగా పార్లమెంటు స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ వెంకటేష్ మున్సిపల్ ఫోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు దేవర్ ఇంటి నరసింహారెడ్డి కల్లూరు నాగప్ప కురువ హనుమంతు కావలి వెంకటేష్ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పీకే నరసింహ కౌన్సిలర్ టపా కృష్ణ మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి జయానంద రెడ్డి నల్లెనరసప్ప నారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేందర్ టప్ప అశోక్. అశోక్ గౌడ్ మాజీ కౌన్సిలర్ నరసింహ పట్టణ నాయకులు విద్యాసాగర్ రాజశేఖర్ ఆంజనేయులు మహదేవ్ రాకేష్ శ్రీధర్ బ్యాటరీ రాజు చందాపూర్ రాము కొండయ్య నాగరాజు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీల్లో సంఘమిత్ర విద్యార్థి ప్రతిభ



**విజేత గోపాలపురం: నియోజకవర్గం :** నల్లజర్ల మండలం దూబచర్లలోని శ్రీ సంఘమిత్ర విద్యాలయ విద్యార్థిని కె. అనిషా (8వ తరగతి) రాష్ట్ర స్థాయి హ్యాండ్‌రైటింగ్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం (మొదటి ర్యాంక్ ) సాధించిందని పాఠశాల చైర్మన్ అంబటి శ్రీనివాసరావు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో నిర్వహించిన ఈ పోటీలను యూనివర్సల్ హ్యాండ్‌రైటింగ్ అకాడమీ విజయవంతంగా నిర్వహించింది. రాష్ట్రం నలుమూలల నుండి పాల్గొన్న అనేక మంది విద్యార్థుల మధ్య జరిగిన పోటీలో, అనిషా తన అందమైన హ్యాండ్‌రైటింగ్ నైపుణ్యంతో జడ్జీలను ఆకట్టుకొని ప్రథమ స్థానం సాధించిందని అకాడమీ చైర్మన్ సిహెచ్. పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అకాడమీ తరపున అనిషాకు రాష్ట్ర స్థాయి ఉత్తమ హ్యాండ్‌రైటింగ్ అవార్డు (2025--2026) మరియు ప్రశంసాపత్రాన్ని ప్రదానం చేశారు. అకాడమీ డైరెక్టర్ సిహెచ్. పవన్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులలో మంచి హ్యాండ్‌రైటింగ్ అభివృద్ధి చేయడం అత్యంత ముఖ్యమని, భవిష్యత్తులో ఇలాంటి పోటీలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కెల్లా వంశీకృష్ణ, అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ అంబటి సంఘమిత్ర, ఉపాధ్యాయులు అనిషాను అభినందిస్తూ, విద్యార్థులు తమ ప్రతిభను గుర్తించి నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా అనిషా విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# కోహెడ ఎస్సై అభిలాష్ ఆధ్వర్యంలో సురక్షనేత్ర ఉద్యోగమిత్ర





**విజేత, కోహెడ :** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ మన ఊరు మన పోలీస్ అవగాహన సదస్సులో కోహెడ మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు యువకులతో ముఖ్య అతిథులుగా విచ్చేసి సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న హుస్నాబాద్ ఏసీపీ సదానందం, సిఐ శ్రీనివాస్ ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎసిపి సదానందం మాట్లాడుతూ. కోహెడ మండలం ఆదర్శ మండలం గా నిలవాలని మన గ్రామం మనఆస్థి అనే విదంగా అలోచించి అందుకు గ్రామనికి ప్రథమ పౌరుడు పౌరురాలైనా మీరే ఆదర్శమని మీరు మీతొటి మీమీ గ్రామాలకు చెందిన ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లను, గ్రామ పెద్దలను వివిధ సంఘాల నాయకులను, పారిశ్రమిక నేతలను, యువకులను కలుపుకొని అందరి సహకారంతో గ్రామాలల్లో దొంగతనలు జరగకుండా గంజాయి బాబులను అరికట్టేవిదంగా గ్రామాలల్లో అసాంఘిక కార్యక్రమాలు నివారించేందుకు ప్రతి గ్రామంలో కనీసం 10 సిసి కెమెరాలు మేజర్ గ్రామ పంచాయితిలో 30 కెమెరాలు ఏర్పాటు చేసే విదంగా ముందుకు రావాలని అలాగే ఉద్యోగ మిత్ర లో భాగంగా ఇప్పటికే 200 అప్లికేషన్లు నమోదు కావడం చదువుకున్న యువత నిరుద్యోగులు అడ్డాదారి పట్టకుండా, గ్రామ సర్పంచులు చదువుకున్న వారికీ ఉద్యోగ మిత్ర అవగాహనా కల్పించాలని కోరారు. అనంతరం కోహెడ గ్రామంలో సిసి కెమెరాలు పెట్టాలి.అందుకు మీ సహాయ సహకారాలు కావాలని మంచి మనసుతో కోహెడ ఎస్ఐ అభిలాష్ కోహెడ గ్రామంలో ఉన్న వివిధ సంఘలు, గ్రామ పెద్దలతో మంగళవారం జరిగిన సమావేశంలో కోరగా స్పందించిన వివిధ సంఘ పెద్దలు సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు..ఎసిపి, సిఐ, ఎసై సమక్షంలో వర్తక వాణిజ్య సంఘం యూనియన్ సభ్యులు 50 వేలు, మెడికల్ అండ్ డాక్టర్స్ యూనియన్ సభ్యులు 60 వేలు, పర్టీలైజర్స్ యూనియన్ సభ్యులు 50 వేలు ట్రాక్టర్ యూనియన్ మరియు అర్వెస్టర్స్ మరియు జేసిబి యూనియన్ సభ్యులు 50 వేల రూపాయలు కోహెడ సర్పంచ్ బందెలసుజాత-బాల కిషన్, మాజీ సర్పంచ్, దొమ్మాట జగన్ రెడ్డి, ఉప సర్పంచ్ కందాల వెంకటేష్, వార్డ్ మెంబర్లు గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్ యాదవ్, మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు గార్ల సమక్షములో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కోహెడ మండలంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డుమెంబర్లు, గ్రామాల పెద్దలు, యువకులు తదితరులు ఉన్నారు.

# మేరా యువభారత్ ఆధ్వర్యంలో యువకులకు క్రీడా సామగ్రి పంపిణీ..

**విజేత నారాయణ పేట జిల్లా /ఊట్కూర్ :** మండల కేంద్రంలో శుక్రవారం మేరా యువభారత్ ఆధ్వర్యంలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమం అంబేద్కర్ కళాభవన్ దగ్గర నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అనేక యువజన సంఘంల సభ్యులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేరా యువభారత్ జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ గౌడ్ గ్రామ సర్పంచ్ రేణుక భరత్ గారు, మాజీ ఉప సర్పంచ్ కొండన్ గోపాల్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జగదీష్ , భాను చందర్, అంబేద్కర్ సంఘం కార్యదర్శి కొండన్ భరత్ దీప్రా మండల ఇన్చార్జి కొప్పు గౌతమ్ మాట్లాడుతూ, గ్రామాల్లో ఉన్న యువజన సంఘాలను మేరా యువభారత్‌తో అనుసంధానం చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ అనుసంధానం ద్వారా యువజన సంఘాలకు అనేక అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా యువజన సంఘం సభ్యులకు వాలీబాల్, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, ఫ్రిస్బీ, స్కిప్పింగ్ వంటి క్రీడా సామగ్రిని అంబేద్కర్ యూత్,లకు క్రీడా సామగ్రిని అందజేశారు. మేరా యువభారత్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం చాలా గర్వకారణమని,గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. పలు యువజన సంఘాలకు క్రీడా సామగ్రి పంపిణీ చేయడం చాలా అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు చేయడంతో యువజన సంఘాలను బలోపేతం చేసి, వారిని సామాజిక సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తాయని ఆయన ప్రశంసించారు,యువత డ్రగ్స్, మద్యానికి,బానిస కాకుండా యువకులు క్రీడాలలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి,శివరామరాజు, సంఘము ఉపాధ్యక్షులు నరసింహ , వార్డ్ మెంబర్స్ కొక్కు మల్లేష్, నరేష్, యువకులు నాగప్ప, శ్రీనివాస్, వెంకట సాయి, తరుణ్, ఆర్యన్, నవీన్, తదిత యువకులు పాల్గొనడం జరిగింది...



# నీరు,విద్యుత్ సరఫరా పై దృష్టి పెట్టండి

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** వచ్చే రెండు నెలలు వేసవి కాలం దృష్ట్యా నీరు, విద్యుత్ సరఫరాపై దృష్టి పెట్టాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అదూకారులను కోరారు. మండల పరిషత్ కార్యాలయం లో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షురాలు పొనుకుమాటి శేషులత అధ్యక్షత వహించా రు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 53 చెరువు లు ఉండగా, 43 చెరువులు తవ్వకానికి అంచనాల రూపొం దించి పంపించినట్లు వెల్లడించా రు. ఈనెల 15 నుంచి కాలువలు కట్టివేస్తున్నందున పంచాయతీల్లో చెరువులు నింపుకోవాలని ఇరిగేషన్ ఏ ఈ బి.సుధారాణి సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఆరుగొలను, పెదతాడేపల్లిలో జలజీవన్ మిషన్ నిధులతో చేపట్టిన పనులను పూర్తి చేయాలని సభ్యులు కోరారు. సమావేశం లో జడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, వైస్ ఎంపీపీలు సూర్పని రామకృష్ణ, కట్టా రంగబాబు, తహసిల్దార్ తలారి రాజరాజేశ్వరి, ఎంపీడీవో వి.చంద్రశేఖరం, నోడల్ ఆఫీసర్ జి వి కె మల్లికార్జునరావు, ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, చాపల రమేష్. వాడపల్లి సుబ్బరాజు. మద్దిపాటి రవితేజ. పసుమర్తి రామ్ లక్ష్మణ్. మద్దిపాటి ధర్మేంద్ర.అడపా ప్రసాద్ పలువురు ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీల కార్యదర్శులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో 104 ఉచిత వైద్య శిబిరం



**విజేత,రామసముద్రం :** రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డి వారిపల్లె గ్రామంలో శుక్రవారం చెంబకూరు పి హెచ్ సి డాక్టర్ జాహ్నవి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో సి హెచ్ వో ఉమాదేవి ఆధ్వర్యంలో 104 ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిభిరంలో ప్రజలకు రక్తపరీక్షలు, బీపీ, షుగర్, కీళ్ళనొప్పులు, జ్వరం వంటి జబ్బులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.సి హెచ్ వో ఉమాదేవి మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని, ఇంటి పరిసరాల్లో ఆపశుభ్రంగా ఉంటే దోమలు ప్రభలతాయని దోమలు వల్ల చికెన్ గున్య, మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాప్తిస్థాయని, దోమలను లార్వా దశలోనే నిర్మూలించడం అత్యంత ముఖ్యమన్నారు. క్షయవ్యాధి లక్షణాలు కలిగిన వారు ఎవ్వరైనా ఉంటే ప్రభుత్వ డాక్టర్ లను సంప్రదించాలని క్షయవ్యాధిని ప్రారంభ దశలోనే పరీక్షలు చేసుకుని వాటి నివారణకు సరైన సమయంలో చికిత్స తీసుకుంటే వ్యాధి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ వో ఉమాదేవి, ఎ ఎన్ ఎం గీతా రాణి, ఆశాకార్యకర్తలు భానుప్రియ, లక్ష్మిదేవి, గౌతమి, డి ఈ వో సెల్వి, ప్రభు సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# జాతర ఒక చారిత్రాత్మక ఘట్టం

## బొలిశెట్టి రాజేష్

**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** తాడేపల్లిగూడెం చరిత్రలో శ్రీ శ్రీ శ్రీ బలుసులమ్మ వారి జాతర ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ అన్నారు. చరిత్రలో కనీ వినీ ఎరుగని అపూర్వ ఘట్టం ఈ జాతరలో ఆవిష్కృతమైందన్నారు. స్థానిక శ్రీ బలుసులమ్మ వారి ఆలయం లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో జాతర నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తొలి విరాళం గా రూ. 5,55,555 లను ఇచ్చి జాతర పనులు ప్రారంభింప చేశారన్నా రు. అనంతరం అమ్మ వారి కి బంగారం, ఆలయం లో అన్న దానం తదితర కార్యక్రమాల కోసం రూ.20 లక్షల పైగా అందజేశారన్నారు. జాతర ఆర్థిక నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలని ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారని, అందుకు అనుగుణంగానే జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారని చెప్పారు. పట్టణం పరిసర గ్రామాలలో ప్రతి కుటుంబం జాతరలో పాల్గొని అమ్మవారు ఆశీస్సులు పొందారన్నారు. జాతర దిగ్విజయంగా నిర్వహించ డానికి సహకరించిన దాతలు ప్రముఖులు, పాత్రికేయులు, వివిధ మీడియా ఛానళ్లు,సేవా వాలంటీర్లు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బలుసులమ్మ జాతరలో ఎటువంటి అవకతవకలు జరగకుండా భక్తిశ్రద్ధలతో, పారదర్శకంగా నిర్వహిం చామని, దీనిపై ఎటువంటి అపోహలకు తావులేదని న్నారు. ఆలయ నిర్వహకుడు శ్రీరంగం అంజిబాబు మాట్లాడు తూ జాతర సందర్భంగా కోటి 93 లక్షల 40వేల 595 రూపాయలు విరాళాలుగా వచ్చాయని తెలిపారు. అన్నదానం నిమిత్తం 36 లక్షల 25 వేల 591 రూపాయలు, చీరలు అమ్మగా నాలుగు లక్షల 75 వేల రూపాయలు వచ్చాయని వివరించారు. జాతర సందర్భంగా రెండు కోట్ల 34 లక్షల 41 వేల 186 రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. జాతరలో రెండు కోట్ల 25 లక్షల 4వేల తొమ్మిది వందల 90 రూపాయలు ఖర్చు అయ్యాయని వివరించారు. తొమ్మిది లక్షల 36వేల 196 రూపాయలు నిల్వ ఉందని ఆ సొమ్మును నిత్యాన్నదాన పథకానికి జమ చేస్తామని తెలిపారు. హుండీలో వచ్చిన విరాళాలు దేవాదాయ శాఖ అధికారులు లెక్కించి ఆ సొమ్మును ఆలయ ఖాతాకు జమ చేశారని తెలిపారు. జాతరకు సంబంధించి ఎటువం టి వివరాలు కావాలన్నా అమ్మ వారి ఆలయం వద్ద అందు బాటులో ఉంటాయని, ఎవరైనా వచ్చి వివరాలను పరిశీలించవచ్చని చెప్పారు. సమావేశంలో ఆలయ సేవకులు నీలం సురేష్, కర్రి జయప్రకాశ్, చెవ్వాకుల రమణ, కూటమి నాయకులు పట్నాల రాంపండు, దాట్ల జగన్నాథరాజు, కళ్యాణం రామచంద్రరావు, నీలపాల దినేష్ పాల్గొన్నారు.





# డాక్టరు అన్నపూర్ణకు ఘన సన్మానం



**విజేత గజ్వేల్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యారోగ్య శాఖలో విశేష ప్రతిభకనబరిచిన వారికి అందజేసే రాష్ట్రస్థాయి పురస్కారానికి గజ్వేల్ జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మాతా శిశు సంరక్షణ కేంద్రం ఎం సి హెచ్ గజ్వేల్ నందు శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యులు నర్సింగ్ ఇతర సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కేవలం తన ఒక్కరి కృషి వల్ల సాధ్యం కాలేదని, ఆసుపత్రిలోని ప్రతి ఒక్క ఉద్యోగి అంకితభావానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. వైద్యులు నర్సింగ్ స్టాఫ్ ల్యాబ్ టెక్నీషియన్లు ఫార్మసిస్టులు పారామెడికల్ కానిటేషన్ సిబ్బంది అంతా ఒక కుటుంబంలా కలిసి పనిచేయడం వల్లే ఈ గుర్తింపు లభించింది. ఈ అవార్డు నాపై బాధ్యతను మరింత పెంచిందన్నారు. సిద్దిపేట జిల్లాను వైద్యారోగ్య రంగంలో రాష్ట్రంలోనే అగ్రగామిగాపేందుకు తన వంతు కృషి వేస్తానన్నారు. తమకు సహకరించిన ప్రతి ఇఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సుశీల, డాక్టర్ రేఖ,డాక్టర్ సుజాత,డెంటిస్ట్ డాక్టర్ నాగలక్ష్మి, ఆప్తమాలోజి డాక్టర్ కవిత డాక్టర్ శ్రీజ నర్సింగ్ సూపరశీటెండెంట్ సువర్ణ, పూల గుచ్చిమిచ్చి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ విమల, ఫార్మసీ ఆఫీసర్స్ శ్రీనివాస్ చారి, మోహన్ బండారి, హెడ్ నర్సులు నిర్మల, వకులాదేవి ,నర్సింగ్ ఆఫీసర్స్ సిహెచ్, పుష్ప ,జే.శాంతి,కనకలక్ష్మి ,రాణి, శకుంతల,అమృత, హెల్త్ సూపర్వైజర్ కృష్ణవేణి ,హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్ ఇమ్యునైజేషన్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం తుమ్మ లత. భారతి థియేటర్ అసిస్టెంట్స్ ఆంజనేయులు, మురళి, రవి, ల్యాబ్ టెక్నీషియన్ కే.సౌందర్య జి. రాజేశ్వరి బి. రమాదేవి. డాటా ఎంట్రీ ఆపరేటర్స్ జి. అశోక్, ఎమ్. స్రవంతి.సబార్డినేట్ కనకయ్య, హాస్పిటల్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు.

# అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవన పూర్తి చేయాలని సూచించారు

## జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య





**విజేత. రామయంపేట :** గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తెలిపారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పర్యటించారు. గ్రామంలో నర్సరీ, మార్కెట్ యార్డ్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, హెల్త్ క్యాంప్, డ్రైనేజ్ , వీధులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవన పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్రవంతి రాజేందర్ గుప్తా, ఉపసర్పంచ్ బాబు నాయక్ వార్డు సభ్యులు . గ్రామపంచాయతీ సెక్రటరీ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# వృత్తివిద్యపై ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు







**విజేత :చిగురుమామిడి :** చిగురుమామిడి మండలం లోని ముల్కనూర్ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులు వృత్తివిద్యపై పది రోజులపాటు ఇంటర్న్‌షిప్ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు మోడల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వేసవి సెలవులు పురస్కరించుకొని విద్యార్థులు మీడియా ఎంటర్టైన్మెంట్,బ్యూటీ అండ్ వెల్నెస్ లో ఇంటర్న్‌షిప్ లో భాగంగా శ్రీ అశ్విక బ్యూటీ పార్లర్ కరీంనగర్ లో,హనుమాన్ డిజిటల్ స్టూడియో లో శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. చదువుతో పాటు సెలవు దినాలలో ప్రత్యేక శిక్షణ తీసుకోవడం ద్వారా విద్యార్థులలో వృత్తి విద్యపై నైపుణ్యం మరింత పెంపొందించే అవకాశం ఉంటుందని, ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యం వెలుగులోకి వస్తుందని అన్నారు. ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థుల భవిష్యత్తులో ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందన్నారు

# ప్రయాణీకులకు చల్లని నీరు లంకపల్లి యువత సేవా చైతన్యం

"మన ఊరు మనవాడ యూత్" సేవా స్ఫూర్తికి ప్రశంసలు వెల్లువ

చలివేంద్రంతో దాహం తీర్చిన గ్రామ యువత

హైస్కూల్ హెచ్ఎం నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభం

గ్రామస్తులు, ప్రయాణికుల నుంచి కృతజ్ఞతల వెల్లువ






**విజేత, సత్తుపల్లి :** పెనుబల్లి మండలం, లంకపల్లి గ్రామంలో సమాజ సేవా స్ఫూర్తి మరోసారి వెలుగొందింది. అదే గ్రామానికి చెందిన "మన ఊరు మనవాడ యూత్" ఆధ్వర్యంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని గ్రామ సెంటర్‌లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రయాణికులు, గ్రామస్తులు దాహం తీర్చుకునేందుకు ఈ సేవా కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోంది. ఈ చలివేంద్రాన్ని హై స్కూల్ హెడ్‌మాస్టర్ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత ఇలా ముందుకు వచ్చి సమాజానికి సేవ చేయడం అభినందనీయమని, ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. గ్రామస్తులు మరియు ప్రయాణికులు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, "మన ఊరు మనవాడ యూత్" సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మండుతున్న ఎండలో చల్లని నీరు అందించడం ద్వారా వారు మానవత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కోమటి తిరుమలరావు, పెనుబల్లి మండలం యూత్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే యూత్ సభ్యులు మురళి, ప్రసాద్, అనిల్, సీతారాములు, సునీల్ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్వచ్ఛంద సేవా భావంతో చేపట్టిన ఈ చలివేంద్రం, గ్రామంలో సేవాస్ఫూర్తిని పెంపొందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

# నాదర్ గుల్ భూములను కాపాడాలని అడిషనల్ కలెక్టర్ కు బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు



**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్, వాణిదేవి, మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అంజయ్య, పట్నం నరేందర్ రెడ్డిలు రంగారెడ్డి జిల్లా నాదర్ గుల్ 373 ఎకరాల ప్రభుత్వ భూముల అన్యకాంతం విషయంపై అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డికి పిర్యాదు చేశారు. సర్వే నంబర్ 673 లో కొందరు కాంగ్రెస్ నేతల అక్రమాలు చేశారని 600 మంది రైతులకు బౌన్సర్లు గుండాలను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి సంబంధిన మంత్రి కబ్జాలు చేస్తున్నారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ పరంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న కాంగ్రెస్ నేతలపై చర్యలు తీసుకోవాలి. చుట్టూరా రేకులతో బార్కండ్లు నిర్మించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కోర్టులకు సంబంధించిన భూములలో రైతులకు సంబంధిన బోర్లను పగలకొట్టడం, వ్యవసాయం చేసుకొనే రైతులను కొట్టి బయటికి పంపడం కాంగ్రెస్ నాయకులు ఎలా చేస్తారు. ప్రభుత్వ భూములలో కాంగ్రెస్ నాయకులు అక్రమ షెడ్లు వేస్తుంటే అధికారుల చర్యలు ఉండవా...? స్థానిక ఆర్డీఓ కి పిర్యాదు చేస్తే కనీసం కట్టించుకోలేదు అని కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను కాపాడటానికి అధికారులు చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.

# ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడిగా కనకం లక్ష్మీ రాజయ్య ఎన్నిక



**విజేత కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలో జరిగింది.. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా కనకం లక్ష్మి రాజయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, ఆదేశం మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.. ఈ సమావఘశంలో ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలువల మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు నగేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగంటి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నివాస భవనం వ్యాపార సముదాయంగా మార్పు పట్టించుకోని సంబంధిత అధికారులు

గెడ్డ ను ఆక్రమించి ర్యాంప్ నిర్మాణం

భవన యజమాని కి ప్లానింగ్ సిబ్బంది వత్తాసు

గెడ్డ లపై దర్జాగా వ్యాపారాలు

ఇది విమాన నగర్ పరిస్థితి



**విజేత విశాఖబ్యూరో :** గెడ్డలను మూసివేసి అడుగు రెండు అడుగుల మందాన ర్యాంపులు నిర్మించి వ్యాపారాలు చేస్తున్నారు, రహదారికి ఆనుకుని ఉన్న నివాస భవనాలను అనుమతులు లేకుండా వ్యాపార సముదాయాలు గా మార్చుకున్నారు,అయిన సంబంధిత ప్లానింగ్ సిబ్బంది గాని, రెవెన్యూ సిబ్బంది గాని పట్టించుకున్న పాపాన పోలేదు,నిర్మాణదారుడికి స్థానికంగా రాజకీయ పలుకుబడి ఉండటమె కారణం,లేని అనుమతులు ఉన్నట్లుగా స్థానిక సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ చెప్పడం కొసమెరుపు, ముఖ్యంగా దేశంలో మరెక్కడా లేనటువంటి కోలని అని విమాన నగర్ కోలనీని కోలనీ పెద్దలుగా ఉన్న వాల్లు దంకా బజాయించి మరీ చెబుతారు, సుమారు పదిహేను అడుగుల వెడల్పుతో ఉన్న గెడ్డను ఆక్రమించి ర్యాంప్ లు నిర్మించి దానిపై షెడ్డులు నిర్మించి దర్జాగా వ్యాపారాలు చేస్తున్నారు,దీనికి స్థానిక ప్రజాప్రతినిధి అండదండలు ఉన్నట్లు గా ఆ కోలనీ పెద్దల మాటల్లో తెలుస్తుంది, రోడ్డు పై చిన్న చిన్న బడ్డీకొట్లు పెట్టుకుని, తోపుడు బండ్లు తొ వ్యాపారాలు చసుకునే వారివల్ల కోలనీకి భంగం కలుగుతుంది అని జివిఎంసి అధికారులకు పిర్యాదు చేయడం ద్వారా వారిపై జులుం ప్రదర్శిస్తారు,ఒకానొక సమయంలో చిరు వ్యాపారుల బడ్డిలను తోపుడు బల్లను తొలగించి జివిఎంసి అధికారులు చర్యలు తీసుకున్న రోజులు కూడా లేక పోలేదు,వీల్లు మాత్రం వీరి ఇల్లను వ్యాపార సముదాయాలు గా మార్చి భారీగా అద్దెలు వసూలు చేస్తూ ఎవరైనా అడిగితే కాలనీ పెద్దలం అంటారు,వ్యాపారాలు చేస్తారు,వీల్లు చేస్తున్నది తప్పా, రోడ్డుపై చిరువ్యాపారులది తప్పా,చూసి చూడనట్లు ఉంటున్న అధికారులది తప్పా అన్నది జిల్లా పరిపాలన అధికారి కలెక్టర్ నిర్ణయించాలి,ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ ప్రాంతంలో పర్యటించి ఇటువంటి అక్రమ నిర్మాణాలను పరిశీలించి వత్తాసు పలుకుతున్న అధికారులు పైనా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపైనా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలోజంక్ ఫుడ్స్ పై గర్భిణీలకు ,బాలింతలకు అవగాహన





**విజేత,గోపాలపురం :** పోషణ పక్వాడ్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ తొమ్మిదో తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ప్రతిరోజు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది దీని యొక్క ముఖ్య ఉద్దేశం ప్రస్తుత పరిస్థితుల్లో గర్భవతులు బాలింతలు పిల్లలు జంక్ ఫుడ్స్ పై ఎక్కువ మక్కువ చూపిస్తున్నారు దాన్ని అరికట్టడం కోసం మరియు దాని వలన క్యాన్సర్ బారిన పడే అవకాశాలు ఉన్నాయని పిల్లల యొక్క ఎత్తు బరువులు తగ్గుతాయని వాటి వలన భవిష్యత్తులో పిల్లలు బరువు తగ్గిపోతారు మరియు అనారోగ్యం పాలు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి పిహెచ్సి డాక్టర్ డి.సంజయ్ కుమార్,సిహెచ్ఓ సత్యవతి, హెచ్ఎస్ ప్రసాద్, హెచ్ వి విజయ్ కుమారి,గర్భవతులు మరియు అంగన్వాడీ కార్యకర్తలు సెక్టర్ సూపర్వైజర్ ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

# మామడ మండల పి హెచ్ సి లో జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ మాతా శిశు సంరక్షణ పై సూచనలు





**విజేత మామడ:** గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు గర్భధారణ, ప్రసవానంతరం మాతా శిశు సంరక్షణపై మహిళలను చైతన్య పరచాలని జిల్లా వైద్యాధికారి రాజేందర్ సూచించారు. శుక్రవారం మామడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మందుల నిల్వలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని సూచించారు .గ్రామాల్లో హెచ్ పి వి వ్యాక్సిన్ గురించి 9 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల వరకు గల కిషోర్ బాలికలకు తల్లిదండ్రులకు వ్యాక్సిన్ ప్రాధాన్యతను తెలియపరచి టీకాలు వేయాలన్నారు ఈ సందర్భంగా పలు రికార్డులను ఆయన తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను గురించి సిబ్బందిని అడిగారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున వడదెబ్బ నివారణకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ఆయన వెంట ఎంహెచ్ఎన్ ప్రోగ్రాం అధికారిణి సౌమ్య,మండల వైద్యాధికారి స్వాతి, హెల్త్ ఎడ్యుకేటర్ బారే రవీందర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

# ఆయుష్ మెగా హెల్త్ క్యాంప్ కు భారీ స్పందన



**విజేత,కరీంనగర్ :** ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు కరీంనగర్ నగరంలోని రామనగర్‌లో ఉన్న ఆయుష్ హాస్పిటల్‌లో నిర్వహించిన ఆయుష్ మెగా హెల్త్ క్యాంప్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధా కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు క్యాంప్‌లో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయుష్ వైద్య విధానాల ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత విస్తృతంగా అందించేందుకు ఇలాంటి హెల్త్ క్యాంపులు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ క్యాంప్‌లో రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు పంపిణీ చేయబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్కాబ్ సుల్తానా డాక్టర్ శేఖర్ డాక్టర్ సదానందం ప్రవీణ్ వైద్య సిబ్బంది, ఆయుష్ వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలవరం మండలంలో పాఠశాలల ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో శ్రీనివాస్ బాబు





**విజేత పోలవరం :** పోలవరం మండల అభివృద్ధి అధికారి సిహెచ్. శ్రీనివాస్ బాబు, శుక్రవారం బొడిగూడెం చెగొండపల్లి గ్రామాల్లోని జీటిడబ్ల్యుఏ పాఠశాల మరియు వసతి గృహాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి మెరుగులు సూచించారు. వసతి గృహంలోని పడక గదులను తనిఖీ చేసి పరిశుభ్రతపై దృష్టి సారించారు. వైద్య సదుపాయాలు, తాగునీటి సౌకర్యాలను కూడా పరిశీలించారు. బాత్రూం మరియు పారిశుద్ధ్య పరిస్థితులను సమీక్షించి తగిన సూచనలు చేశారు. హాస్టల్ వార్డెన్‌తో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాస్టల్ గదుల పైకప్పు మరియు ఫ్లోరింగ్ మరమ్మతులు అవసరమని వార్డెన్ తెలిపారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ల సౌకర్యాల మెరుగుదలపై నిరంతరం దృష్టి పెట్టాలని సూచించారు.

# ముదిమాణిక్యం అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం నియామకం

అధ్యక్షులు గా బోయిని కొమురయ్య

ఉపాధ్యక్షులుగా కట్ల శంకరయ్య,ప్రధాన కార్యదర్శి గా జేరిపోతుల కుమార్



**విజేత : చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని ముదిమాణిక్యం గ్రామ అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జరిగిన సమావేశం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు గా బోయిని కొమురయ్య, ఉపాధ్యక్షులుగా కట్ల శంకరయ్య, ప్రధాన కార్యదర్శి గా జేరిపోతుల కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా కట్ల సంపత్,జేరిపోతుల పోచయ్య,బోయిని లక్ష్మణ్, బోయిని కొమురయ్య,జేరిపోతుల ఎల్లయ్య,కోల పోచయ్య,కోల శ్రీనివాస్,జేరిపోతుల కుమార్, బోయిని బాలయ్య,బోయిని కృష్ణ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి కట్ల సుధాకర్,శ్రీను,రాజు, లక్ష్మణ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థులకు సన్‌స్ట్రోక్‌పై అవగాహన కార్యక్రమం



**విజేత జీలుగుమిల్లి :** జీలుగుమిల్లి మండలంలోని దర్భగూడెం గ్రామంలో హోమియోపతి వైద్యుడు డాక్టర్ శ్యామ్ సెయింట్ పీటర్ అండ్ పాల్ పాఠశాలలో విద్యార్థులకు సన్‌స్ట్రోక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల కలిగే సమస్యలపై వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎక్కువసేపు ఎండలో తిరగకుండా ఉండాలని, తగినంత నీరు తాగాలని, తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచించారు. సన్‌స్ట్రోక్ లక్షణాలైన తలనొప్పి, తల తిరగడం, అలసట, వాంతులు వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెప్పారు. విద్యార్థులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వేసవిలో జాగ్రత్తలు పాటించడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలనీల్లో కలెక్టర్ పర్యటన ఇందిరమ్మ ఇళ్లపై అవగాహన

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముందుకు రావాలి జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య.





**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి , జిహెచ్ఎంసి పరిధిలోని ఆర్సిపురం మండలం మార్క్స్ నగర్, ఇక్రిశాట్ కాలనీలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ,హౌసింగ్ పీడీ చలపతి రావు తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బస్తీవాసులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జీ ప్లస్ 5 ప్యాటర్న్‌లో ప్లాట్లపై ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణంలో పూర్తి సహకారం అందిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ పథకంపై కాలనీవాసులు సానుకూలంగా స్పందిస్తూ, ఇళ్ల నిర్మాణానికి ముందుకు వస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్ సి పురం తహసీల్దార్,సంబంధిత అధికారులు ,కాలనీ వాసులు పాల్గొన్నారు .

# దోషులను కఠినంగా శిక్షించాలి

న్యాయవాదుల డిమాండ్




**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** అన్నమయ్య జిల్లాలో న్యాయవాది ఎల్లయ్య దారుణ హత్యను ఖండిస్తూ, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తాడేపల్లి గూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు కె. అప్పిరెడ్డి మాట్లాడుతూ, న్యాయవాదుల భద్రత కోసం ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం పోరాడే న్యాయవాదు లపై ఇలాంటి దాడులు జరగడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కంకట శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఇటీవల న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యలు వంటి విష సంస్కృతిని అరికట్టాలని, హత్యకు గురైన ఎల్లయ్య కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించాలని కోరారు. నిరసన కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి. శేఖర్, ట్రెజరర్ కె. కె డి మహాలక్ష్మి, న్యాయవాదులు మాకా శ్రీనివాస రావు సూర్యమణి ముఖర్జీ, తోట సత్యనారాయణ, (టి ఎస్ ఎన్)ఎం. శ్రీనుబాబు, తెన్నేటి జగ్జీవన్, టి.లోకేష్, సురేష్ కుమార్, ఎం. సౌదామిని, వి. ధనలక్ష్మి, ఎం. సత్యవాణి, ఏలూరు న్యాయవాది కంకట నవీన్ బాబు పాల్గొన్నారు.

## కౌన్సిల్‌లో గందరగోళం: ప్రజాధనం వృథా చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపణలు



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఉద్రిక్తంగా జరిగింది. సమావేశంలో ఛైర్‌పర్సన్ సభమర్యాద లేకుండా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు. పట్టణ అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు అజెండాలో లేవని వారు విమర్శించారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు తమకు అనుకూలమైన అంశాలను మాత్రమే సమావేశంలో ప్రవేశపెడుతున్నారని బీఆర్ఎస్ సభ్యులు మండిపడ్డారు. చర్చకు వచ్చిన అంశాలకు కలెక్టర్, తహశీల్దార్ అనుమతులు లేవని కూడా వారు పేర్కొన్నారు. అనవసర ఖర్చులతో ప్రజల డబ్బును వృథా చేస్తున్నారని ఆరోపిస్తూ, పారదర్శకంగా పాలన సాగించాలని బీఆర్ఎస్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.

## ఓటరు జాబితా ప్రక్షాళనను సద్వినియోగం చేసుకోవాలి

### తహశీల్దార్ రజనీకుమారి



**విజేత. రామయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండల వ్యాప్తంగా ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియ కొనసాగుతోందని తహశీల్దార్ రజనీకుమారి తెలిపారు. 2002 సంవత్సరం తర్వాత కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వారు తమ ఓటును తల్లిదండ్రుల ఓటర్ కార్డులతో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ సిబ్బంది, బి ఎల్ ఓ వద్ద ఈ సౌకర్యం అందుబాటులో ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు పూర్తి చేసుకోవాలని కోరారు.

## ఉచిత డెంటల్ క్యాంప్



**విజేత కరీంనగర్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మంకమ్మ తోట మరియు ఎస్సార్ డెంటల్ క్లినిక్ మంకమ్మ తోట వారు సంయుక్తంగా నిర్వహించి ఈరోజు ఫ్రీ డెంటల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో దాదాపు 40 మంది వరకు ఎస్ ఆర్ డెంటల్ క్లినిక్ అధినేత శ్రీ వైష్ణవి రెడ్డి వీణా గారు పరీక్షలు నిర్వహించి వారికి సంబంధించిన ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్ లయన్ జిల్లా అంజయ్య అధ్యక్షులు మేచినేని రామేశ్వరరావు ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రాజిరెడ్డి , గుండోజు వేణు గోపాల్ ట్రెజర్ , మరియు లైన్ సభ్యులు పాత శేఖర్ , పాత గంగాధర్ ,గుండుజు లక్ష్మయ్య కంటే శంకర్ , ఎల్లంకి ప్రదీప్ ,భాస్కర్ రెడ్డి ,పంతం రాజేశం గారు పాల్గొన్నారు

## బిఎల్‌ఓ లకు ఎస్ఐఆర్ పై శిక్షణా...



**విజేత మామడ :** ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున మండల తహసీల్దార్, ఏ ఈ ఆర్ వో సమక్షంలో మండలం లోని బిఎల్వో లకు ఎస్ఐఆర్ డాటా పైన స్పెషల్ ఎలక్షన్ ట్రైనర్ ల చేత శిక్షణ ఇవ్వడం జరిగింది.ఇందులో రాబోయే నెల రోజుల్లో జరగబోయే ఎలక్షన్ సర్వే లో ప్రతి ఒకరు ఓటర్ తమరి యొక్క ఆధారాలతో ఓటరు ధ్రువీకరణ చేసుకోవాల్సిందిగా తెలియ జేయడం జరిగింది. ఇందులో మండల తహసీల్దార్ శ్రీనివాస్ రావు, డిటి పద్మావతి, ఆర్ ఐ మెహరాజ్, జిపిఓ లు మండలం లోని బిఎల్ఓలు పాల్గొనడం జరిగింది.

## వాట్సాప్ గ్రూపులో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి




**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని 28 వ వార్డులో మున్సిపల్ ఎన్నికల తదుపరి 28 వ వార్డు ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూపులో బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నించినందుకు 6 వ తేదీన మంతెన మోహన్ అనే వ్యక్తి మహిళని అని కూడా విజ్ఞత లేకుండా, అసభ్యకరమైన పోస్టు పెట్టి అవమానపర్చడంపై బహిరంగ క్షమాపణ చెప్పాలని బస్తీ పెద్దలకు మున్సిపల్ కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్ళాను. అయినా ఎవరూ స్పందించక పోవడంతో 6 వ తేదీ వన్ టౌన్ పోలీసు స్టేషన్ లో లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసినా వారు తీసుకోలేదని నలిమెల సునీత తెలిపారు. ఇట్టి విషయమై 7 వ తేదీన మంచిర్యాల డీసీపీ దృష్టికి తీసుకెళ్ళడంతో,బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కలవాలని సూచించడంతో తిరిగి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించినా ఫలితం లేదని వాపోయారు. వాట్సాప్ గ్రూపులో పెట్టిన అసభ్యకరమైన పోస్టుతో తమ పరువు ప్రతిష్టలకు భంగం కలిగిందని, మానసికంగా కృంగిపోతున్నానని తమకి ఎలాగైనా న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ విషయమై వన్ టౌన్ సీఐ కె.శ్రీనివాస్ రావు ను వివరణ కోరగా సామాజిక మాధ్యమాల్లో వొచ్చిన పోస్టులపై పోలీసులు ఎలాంటి కేసులు నమోదు చేయొద్దని సుప్రీం కోర్టు స్పష్టం చేసిందని,ఒకవేళ వారి పేరు ప్రతిష్టలకు భంగం కలిగితే న్యాయస్థాన్ని ఆశ్రయించొచ్చని తెలిపారు.

## తాళ్ళ పద్మావతి ఒలింపియాడ్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**విజేత, కాజీపేట/ వరంగల్ :** తాళ్ళ పద్మావతి ఒలింపియాడ్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగాయి. ఐదవ తరగతి పూర్తి చేసుకున్న చిన్నారి విద్యార్థులు గ్రాడ్యుయేషన్ దుస్తులు (గౌన్లు, టోపీలు) ధరించి, పట్టాలు స్వీకరిస్తూ ఈ వేడుకలో సందడి చేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల విజయాలను, వారి ప్రయాణాన్ని వేడుకగా మార్చుతుంది అని పాఠశాల డైరెక్టర్ లు వంశీ, చైతన్య అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తాళ్ళ మల్లేశం, కో ఆర్డినేటర్ లు భాగ్య లక్ష్మి, మహేందర్ రెడ్డి, జగదీష్, సౌమ్య మరియు ఉపాధ్యాయిని శారద తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందజేత




**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** యుటిఎఫ్ టీచర్స్ హోమ్ లో ఏపీ యుటిఎఫ్ ఏలేశ్వరం మండల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే పాలిటెక్నిక్ ఫ్రీ కోచింగ్ సెంటర్ నందు శుక్రవారం యూటీఎఫ్ నాయకులచే స్టడీ మెటీరియలను ఆవిష్కరించి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ స్టడీ మెటీరియల్ నిష్ణాతులైన అధ్యాపకులచే యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయబడిందని ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కార్యదర్శి జట్ల సోమరాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బి.అబ్బాయి,రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఎమ్.రాంబాబు,బి.వి.మోహన్ రావు,యుటిఎఫ్ నాయకులు గణపతిరావు ,ప్రభాకర్ రావు,శిష్టా మూర్తి,విశ్వనాధ్,రాజశేఖర్,రవి,రాంబాబు పాల్గొన్నారు.

## పోలవరం లో పుట్టా మహేష్ కుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



**విజేత జీలుగుమిల్లి :** ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు నివాసం వద్ద ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను ఆయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బర్త్డే కేకు కట్ చేసి అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు పంచి పెట్టారు. అనంతరం ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ... ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మంగిన. వెంకటరమణ, గ్రామ కమిటీ అధ్యక్షులు పోతుల. శ్రీను, టౌన్ ప్రెసిడెంట్ యడ్ల. వినోద్, ఐటీడీపీ మండల అధ్యక్షులు కోడి. శ్రీను, సొసైటీ అధ్యక్షులు పాదం. ప్రసాద్, పాత పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకని. రాంబాబు, సొసైటీ డైరెక్టర్ తెలగంశెట్టి. నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు మాజీ టౌన్ ప్రెసిడెంట్ జల్లేపల్లి. నరసింహారావు, ఒకటో వార్డు నెంబర్ పట్నాల. నారాయణరావు, మాగంటి. రాము, రెల్లి.కొండబాబు, ఎ లుబండి. పోసి, సోమరౌతు. ప్రళయ మూర్తి, నల్ల. రాంబాబు , అల్లు. జగన్, కోరసిక. నాగబాబు, దాకే. ఆనంద్, కర్రి. వెంకటేశ్వరరావు, మజ్జి. అప్పారావు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నుంచి తిరుపతికి వెళ్లేవారికి గుడ్ న్యూస్... సూపర్ లగ్జరీ బస్సు చార్జీల భారీ తగ్గింపు!

### డిఎం గురజాల లక్ష్మీనారాయణ






**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి నుంచి తిరుపతి వెళ్లే ప్రయాణికులకు ఆర్టీసీ శుభవార్త అందించింది. సూపర్ లగ్జరీ బస్సు చార్జీలను గణనీయంగా తగ్గించినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పరిధిలో నడిచే సూపర్ లగ్జరీ బస్సులపై 16% నుంచి 40% వరకు రాయితీలు అమల్లోకి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ రాయితీలు ప్రయాణికులకు పెద్ద ఉపశమనం కలిగించనున్నాయి.

రాయితీల వివరాలు ఇలా ఉన్నాయి:
గుంటూరు తిరుపతి: 18% (రూ.110 తగ్గింపు)
చిలకలూరిపేట తిరుపతి: 19% (రూ.100 తగ్గింపు)
ఒంగోలు తిరుపతి: 22% (రూ.30 తగ్గింపు)
నెల్లూరు తిరుపతి: 24% (రూ.20 తగ్గింపు)
నాయుడుపేట తిరుపతి: 33% (రూ.30 తగ్గింపు)
శ్రీకాళహస్తి తిరుపతి: 40% (రూ.20 తగ్గింపు)

సత్తుపల్లి డిపో పరిధిలో నుంచి తిరుపతి వెళ్లే భక్తులు ఈ రాయితీలను వినియోగించుకుని ప్రయాణం సౌకర్యవంతంగా చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు. భక్తులకు ఇది మంచి అవకాశం తక్కువ ఖర్చుతో తిరుపతి దర్శనం!

## మద్యం మత్తులో కారు నడిపి మహిళ మృతికి కారణమైన వ్యక్తికి ఆరేళ్ల జైలు శిక్ష

### విచారణఅధికారులను అభినందించిన సీపీ




**విజేత చొప్పదండి :** మద్యం మత్తులో కారు నడుపుతూ ఆటోను ఢీకొట్టి చొప్పదండి గ్రామానికి చెందిన ఒక మహిళ మృతికి, మరో నలుగురికి గాయాలకు కారణమైన కేసులో నిందితుడికి కరీంనగర్ ప్రిన్సిపల్ జిల్లా ఒ సెషన్స్ న్యాయస్థానం ఆరేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. వల్లంపాడు గ్రామానికి చెందిన వొడ్నాల నవీన్‌కుమార్ (28) అనే వ్యక్తి 18-02-2021న రాత్రి పూర్తిగా మద్యం మత్తులో టి ఎస్ 09ఇ జె టి /ఆర్ 0656 నంబర్ గల కారును అతి వేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ చొప్పదండి వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో చొప్పదండికి చెందిన వడ్లూరి లక్ష్మి (50) అక్కడికక్కడే మృతి చెందగా, ఆటో డ్రైవర్ పంజాల గంగయ్య, ప్రయాణికులు పిట్టల వెంకటేష్, గుర్రం రవీందర్ రెడ్డి, మెరుగు భాస్కర్‌లు తీవ్రంగా గాయపడ్డారు.ఈ కేసులో 304-××, 304-ూ, 337 ఐపిసి సెక్షన్ల కింద నమోదైన నేరాన్ని విచారించిన న్యాయస్థానంనిందితుడునవీన్‌కుమార్‌కు 6 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 6,500/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఇది 2026 సంవత్సరంలో జిల్లాలో 5వ శిక్ష కావడం గమనార్హం.ఈ కేసు దర్యాప్తును సమర్థవంతంగా నిర్వహించిన అప్పటి చొప్పదండి సీఐ కె. నాగేశ్వరరావు, ప్రాసిక్యూషన్‌ను దగ్గరుండి నడిపించిన ప్రస్తుత సీఐ ప్రదీప్ కుమార్, ప్రస్తుత ఎస్ఐ ఎన్. నరేష్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ బి. శ్రీధర్ (హెచ్ సి 3302)లను పోలీస్ కమిషనర్ రూరల్ ఏసీపీలు ప్రత్యేకంగా అభినందించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు తప్పవని ఈ తీర్పు ద్వారా స్పష్టమవుతోందని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

## చిన్నారికి ఆర్థిక సాయం అందజేసిన జాలె నరసింహారెడ్డి





**విజేత,.దేవరకొండ :** స్థానిక దేవరకొండ జంగాలకాలనీ కి చెందిన ప్రవీణ్ కుమార్ కూతురు దువ్వ భావన 5 సంవత్సరాలు అనే చిన్నారి కి గత 15 రోజుల క్రితం ఆపేండెక్స్ ఆపరేషన్ చేయడం జరిగింది. కడుపులో మొత్తం ఇన్ఫెక్షన్ అవ్వడం తో పేగు బయటికి పెట్టడం జరిగింది. చిన్నారికి ఖర్చుతో కూడుకున్న వైద్యం కావడంతో పాప తండ్రి ప్రవీణ్ కుమార్ జాలే నరసింహ రెడ్డి సాయం కోసం వారి ఆఫీసుకు వెళ్లి చిన్నారి పరిస్థితిని తెలిపి వారిని సహాయం కోరగా 10 వేల రూపాయలు సహాయం అందించడం జరిగింది.ఆపదలో ఉన్న తమను ఆదుకున్నందుకు ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులు జాలా నరసింహారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సున్నిపెంట యువత క్రీడా స్థలం కోసం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత





**విజేత, శ్రీశైలంప్రాజెక్ట్ :** సున్నిపెంట విద్యార్థులు, యువతకు ఎన్నో ఏళ్ల నాటి నుంచి ఉన్నటువంటి పెద్ద గ్రౌండ్ స్థలాన్ని పర్యాటక నిమిత్తం హెలిప్యాడ్ కోసం వినియోగించడం బాధాకరం. ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు విద్యార్థులు శారీరకంగా మానసికంగా బలంగా ఉండాలంటే వ్యాయామ క్రీడలు చాలా ముఖ్యం. విద్యార్థులు, యువత ఆడుకునే క్రీడా స్థలాన్ని పర్యటన స్థలంగా మార్చడంతో విద్యార్థులు మండిపడుతున్నారు. దీనికి నిరసనగా శుక్రవారం యువత తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కే.వెంకట శ్రీనివాసులుకు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.

## లింగంపర్తి దుర్గాదేవి ఆలయంలో గొంశీప శివకుమార్ ప్రత్యేక పూజలు



**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:** భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ శనివారం నుండి మొదలు పెట్టబోయే ఆమరణ నిరాహార దీక్ష విజవంతం కావాలని ప్రత్తిపాడు నియోజకవర్గం బీసీవై ఇంచార్జ్ గొంప శివ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం లింగంపర్తి గ్రామంలో వెలసిన దుర్గాదేవి ఆలయంలో బీసీవై పార్టీ ఇంచార్జ్ గొంప శివ కుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శివ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీసీ కులాలు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తు అధ్యక్షులు రామచశీద్రా యాదవ్ చేయబోయే నిరాహార దీక్ష విజవంతంగా జరగాలని పూజలు నిర్వహించమన్నారు.కూటమి ప్రభుత్వానికి ఎన్నో మార్లు మొరపెట్టుకున్న బీసీ నిధులు విషయంలో నిమ్మకూనిరేత్తనట్టు వ్యవహారిస్తున్నదని అందుకే ఈ నిరాహార దీక్ష చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో అధిక సంఖ్యలో బీసీ జనాభా ఉన్నా కానీ ఏ ప్రభుత్వం వచ్చిన బీసీ లకు అన్యాయమే జరుగుతుంది అన్నారు.ఓట్లు వేసే సమయంలో ఏదేదో మాయ మాటలు చెప్పి నమ్మప్రలికి ఓట్లు వేయించుకుంటున్నారు,కానీ నిధులు కేటాయించే సమయంలో మాత్రం బీసీ లను పట్టించుకోవడం లేదు అన్నారు. బీసీలకు ఒక అండగా నిలబడి బీసీ జనాభాకు న్యాయం చేయడానికి వచ్చిన పార్టీ భారత చైతన్య యువజన పార్టీ అన్నారు.అంతేకాదు బీసీలు ఏ ఏ పార్టీ లో ఉన్న ఆ పార్టీ పని వాడిలా వాడుకుంటుందే తప్ప కనీసం నామినేటడ్ పదవులు కూడా నోచుకోలేని దుస్థితిలో ఉన్నాం అని ఇప్పటికైనా వీళ్ళ కుటుంబ పాలనలోతో ఎంత మోసం చేస్తున్నారో బీసీ నాయకులు అర్థం చేసుకుని రామచంద్ర యాదవ్ ప్రత్యేక్షంగా పరోక్షంగా మద్దత్తు ఇచ్చి మన బీసీ మనుగడను కాపాడుకోవాలని అయన అన్నారు.తన ప్రాణాన్ని పణంగా పెట్టి బీసీల అభివృద్ధి కోసం పోరాడుతున్న రామచంద్ర యాదవ్ నిరాహార దీక్షకు హాజరై విజవంతం చేయాలనీ కోరుతున్నా అన్నారు.ఈ కార్యక్రమంలో పితాని వీర్రాజు,పితాని శ్రీనివాస్,దాడి శ్రీనివాసు,గోళ్ళ శ్రీనివాస్, శ్రీనివాస్,నైదాని రఘు,కుండల శ్రీను, సానబోయిన ఆదిబాబు,కర్రి బాబి,దాడి రమణ,శ్రీను,రాయుడు తదితరులు పాల్గొన్నారు.ద

## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ




**విజేత, గణపురం :** గణపురం మండలం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, గ్రామ అధ్యక్షులు తిక్క సంపత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. గణపురం మండల కేంద్రంలో ఇటీవలే వడదెబ్బతో మృతి చెందిన పెంద్యాల తిరుపతి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అంబేద్కర్ యువజన సంఘం 25 కేజీల బియ్యం, గ్రామ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ 25 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు , 12వ వార్డ్ నెంబర్ కోడెపాక అనిల్, రజక సంఘం జిల్లా నాయకులు పసునూటి శంకర్ ,మైనార్టీ సెల్ మండల నాయకులు ఎండి సైదులు, ఇంజపెల్లి రవికుమార్ ,ఆరు ముళ్ళ ప్రభాకర్ ,సిలువేరు శంకర్, సామర్ల సాంబయ్య, సామర్ల నాగరాజు, కొయ్యల రమేష్, సామర్ల చింటూ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శత్రువు వెన్నులో వణుకుపుట్టించేలా.. 850 కామికేజ్ డ్రోన్లను కొనుగోలు చేయనున్న భారత్! వీటి ప్రత్యేకత ఇదే..



ఆపరేషన్ సిందూర్ నుండి నేర్చుకున్న పాఠాలతో, భారత సైన్యం 850 ఆత్మాహుతి (లూటరింగ్ అటాక్) డ్రోన్‌లను కొనుగోలు చేయనుంది. ఈ డ్రోన్‌లు త్రివిధ దళాలను, ప్రత్యేక దళాలను బలోపేతం చేస్తాయి. భవిష్యత్తులో 30,000 డ్రోన్‌లను ప్రవేశపెట్టాలని సైన్యం యోచిస్తోంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ఆపరేషన్ సిందూర్ నుండి నేర్చుకున్న పాఠాలను ఆధారంగా చేసుకుని, భారత సైన్యం 850 ఆత్మాహుతి డ్రోన్‌లను కొనుగోలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ డ్రోన్‌లను త్రివిధ రక్షణ దళాలు, ప్రత్యేక దళాలను బలోపేతం చేయడానికి ఉపయోగించనున్నారు. భారత సైన్యం ప్రతిపాదన సేకరణ చివరి దశలో ఉంది. ఈ నెల చివరి వారంలో జరగనున్న డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఉన్నత స్థాయి సమావేశంలో దీనికి ఆమోదం లభించే అవకాశం ఉందని సమాచారం. ఈ ప్రతిపాదన కింద దేశీయంగా అభివృద్ధి చేయబడిన లాంచర్లతో కూడిన సుమారు 850 లూటరింగ్ అటాక్ డ్రోన్‌లను సైన్యానికి అందించనున్నారు. భారత సైన్యం ఇప్పటికే వివిధ వనరుల నుండి సేకరించిన ఇటువంటి డ్రోన్‌లను పెద్ద సంఖ్యలో ఉపయోగిస్తుందని, ఇప్పుడు భవిష్యత్తులో దాని అన్ని పోరాట విభాగాలను సన్నద్ధం చేయడానికి సుమారు 30,000 డ్రోన్‌లను ప్రవేశపెట్టాలని భావిస్తోంది. సైన్యంలోని ప్రతి పదాతిదళ బెటాలియన్‌లో ఇప్పుడు ఒక అశ్విని ప్లాటూన్ ఉంటుంది. ఈ ప్లాటూన్ శత్రు స్థానాలపై దాడి చేయడానికి, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలలో ఉపయోగించే డ్రోన్‌లను నిర్వహించడానికి బాధ్యత వహిస్తుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడానికి భారత సైన్యం విస్తృతంగా డ్రోన్‌లను ఉపయోగించింది. ఆపరేషన్ మొదటి రోజున భారత్ తొమ్మిది ఉగ్రవాద స్థావరాలలో ఏడింటిని నాశనం చేసింది. 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ఈ చర్య జరిగిన విషయం తెలిసిందే.

# రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్..! ఆ విషయం 10 గంటల ముందే తెలుస్తుంది.. రైల్వే శాఖ అధికారిక ప్రకటన



రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న రైలు టిక్కెట్ల ధృవీకరణ వివరాలు, తొలి రిజర్వేషన్ చార్ట్ రైలు బయల్దేరడానికి 10 గంటల ముందే విడుదల అవుతుంది. ప్రయాణికులు చివరి నిమిషంలో ఆందోళన చెందకుండా, తమ సీటు లేదా బెర్త్ ఖరారైందా లేదా అని ముందుగానే తెలుస్తుంది. ఎక్కడికైనా దూర ప్రాంతాలకు ప్రయాణించాలంటే చాలా మంది చేసే పని రైలు టిక్కెట్లు బుక్ చేసుకోవడం. కొంతమంది రెండు మూడు రోజుల ముందే టిక్కెట్లు బుక్ చేసుకుంటూ ఉంటారు. అయితే అప్పటికే ఆ రైలు టిక్కెట్లు అయిపోయి ఉంటే, వెయిటింగ్ లిస్ట్‌లో ఉంటారు. అలా వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నవారికి సీట్లు బుక్ అయ్యాయా లేదా అనేది రైలు బయలుదేరే సమయానికంటే 10 గంటల ముందే తెలిసిపోతుంది. ప్రయాణికుల రిజర్వేషన్ వివరాలతో కూడిన తొలి జాబితాలను రైలు బయల్దేరే సమయానికంటే 10 గంటల ముందే సిద్ధం చేయాలని రైల్వేశాఖ నిర్ణయించింది. దీనికి సంబంధించిన రైల్వే శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. దూర ప్రాంతాల నుంచి వేరే స్టేషన్లకు వెళ్లి రైలును అందుకోవాల్సినవారికి తమ బెర్తు, సీటు ఖాయమైందో లేదో స్పష్టంగా తెలిస్తే చివరిక్షణంలో హైరానా పడాల్సిన పనిలేకుండా రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. తెల్లవారుజామున 5.01 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య బయల్దేరే రైళ్లకు తొలి చార్టును ముందురోజు రాత్రే రూపొందిస్తారు. మధ్యాహ్నం 2.01 గంటల నుంచి రాత్రి 11.59 గంటల వరకు, అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల మధ్య బయల్దేరే రైళ్ల తొలిచార్టును ఇదే విధంగా తగినంత ముందుగా రెడీ చేస్తారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అన్ని జోనల్ కార్యాలయాలకు రైల్వే మంత్రిత్వశాఖ ఆదేశాలిచ్చింది.

# ఆర్‌బీఐ మరో బిగ్ డెసిషన్.. ఈఎంఐలు, లోన్లు, క్రెడిట్ కార్డులకు కొత్త రూల్స్..




ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. సిబిల్ స్కోర్ రిపోర్టింగ్ విషయంలో పలు మార్పులు చేసింది. రుణాలు, క్రెడిట్ కార్డుల మంజూరుకు సిబిల్ స్కోర్ ఎంత ముఖ్యమనేది మనందరికీ తెలిసిందే. మినిమం 700 సిబిల్ స్కోర్ లేకపోతే మీకు లోన్లు, క్రెడిట్ కార్డులు రావు. క్రెడిట్ స్కోర్ ఆర్థికపరంగా ఎంత ముఖ్యమనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మీరు ఫైనాన్షియల్‌గా ఎలా ఉన్నారనేది మీ క్రెడిట్ రిపోర్టును చూస్తే తెలిపిపోతుంది. మీ ఆర్థిక పరిస్థితిని క్రెడిట్ రిపోర్టుతో ఎవరైనా అంచనా వేయవచ్చు. లోన్లు, క్రెడిట్ కార్డు పొందాలనుకునేవారికి సిబిల్ స్కోర్ అనేది అత్యంత ముఖ్యం. ఇప్పుడు క్రెడిట్ రిపోర్ట్‌కు సంబంధించి ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి వారానికి ఒకసారి బ్యాంకులు, ఎన్‌ఎఫ్‌బీసీ సంస్థలు క్రెడిట్ రిపోర్ట్ డేటాను సిబిల్ బ్యూర్‌కు అందించాల్సి ఉంటుంది. గతంలో ఉన్న నిబంధనల్లో ఇప్పుడు మార్పులు చేసింది. కొత్త నిబంధనలు వచ్చే ఏడాది జులై 1 నుంచి అమల్లోకి రానున్నాయి.

**ఒక నెల నుంచి వారం వరకు..**

గతంలో నెలకు ఒకసారి బ్యాంకులు, ఫైనాన్షియల్ సంస్థలు నెలకు ఒకసారి మాత్రమే కస్టమర్ల క్రెడిట్ రిపోర్టును అప్డేడ్ చేసి బ్యూరోకు పంపించాల్సి ఉండేది. కానీ ఈ ఏడాది జనవరి 1 నుంచి దానిని 15 రోజులకు మార్చారు. 15 రోజులకు ఒకసారి క్రెడిట్ రిపోర్ట్ అప్డేట్ చేసేలా ఆర్బీఐ ఆదేశాలిచ్చింది. ఇక వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి వారానికి ఒకసారి డేటాను ఇవ్వాల్సి ఉంటుంది. దీని వల్ల మోసాల గుర్తింపును మెరుగుపర్చడం, వినియోగదారులకు ఖచ్చితమైన సమాచారం అందుతుందని ఆర్బీఐ స్పష్టం చేసింది. తాజాగా విడుదల చేసిన క్రెడిట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టింగ్ డైరెక్షన్స్,2025 ముసాయిదా సవరణలో ఈ మార్పులను ఆర్బీఐ విడుదల చేసింది.

**వారం రోజుల్లోనే పెరుగుదల**

గతంలో మీరు లోన్‌కు సంబంధించి పెద్ద మొత్తంలో ముందస్తుగా చెల్లించినా లేదా క్రెడిట్ కార్డు బిల్లును ముందుగా క్లియర్ చేసినా సిబిల్ స్కోర్‌లో అప్డేట్ కావడానికి చాలా టైమ్ పట్టేది. అప్డేట్ అవ్వడానికి 30 నుంచి 40 రోజులు పట్టేది. ప్రస్తుతం అమల్లో ఉన్న 15 రోజులు పీరియడ్ వల్ల కూడా టైమ్ పడుతుంది. కానీ వారంలోనే అప్డేట్ అవ్వడం వల్ల మీ సిబిల్ అప్‌డేట్ అవ్వడానికి ఎక్కువ సమయం పట్టదు. మీరు ముందుగానే బిల్లు చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ వెంటనే అప్‌డేట్ అవుతుంది. ఇక మీ క్రెడిట్ స్కోర్ ఆధారంగా బ్యాంకులు ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్‌లు, టాప్-అప్‌లు లేదా క్రెడిట్ కార్డ్‌లను ఆఫర్ చేస్తూ ఉంటాయి. మీ సిబిల్ స్కోర్ త్వరగా అప్డేట్ వల్ల మీకు లోన్లు త్వరగా మంజూరయ్యే అవకాశలు ఉంటాయి. అంతేకాకుండా తక్కువ వడ్డీకే మీకు లోన్లు లభించే అవకాశం ఉంటుంది.

# ఎస్ఎన్ఎల్ నుంచి మార్కెట్‌ను షేక్ చేసే చీపెస్ట్ రీఛార్జ్ ప్లాన్.. రోజుకు రూ.5తో అన్నీ ఫ్రీ..




త్వరలో క్రిస్మస్, న్యూఇయర్ లాంటి వరుస పండుగలు వస్తున్న క్రమంలో టెలికాం కంపెనీలు ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. రీఛార్జ్ ఆఫర్లు, డిస్కౌంట్లను మొబైల్ వినియోగదారుల కోసం తీసుకొస్తున్నాయి. ప్రైవేట్ కంపెనీలకు పోటీగా ప్రభుత్వ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ కూడా ప్రత్యేక ఆఫర్లను తీసుకొస్తుంది. కొత్త ఏడాది వచ్చేస్తోంది. చాలా వస్తువుల ధరలు మారనున్నాయ్. కొన్ని వస్తువుల ధరలు పెరగనుండటంతో ప్రజలపై అదనపు భారం పడనుంది. రూపాయి పతనంతో మొబైల్ ధరలు వచ్చే ఏడాది పెరగనుండగా.. రీచార్జ్ ధరలను కూడా భారీగా పెంచేందుకు టెలికాం కంపెనీలు రెడీ అవుతున్నాయి. దీంతో మొబైల్ మెయింటెనెన్స్ మరింత పెరగనుంది. ప్రైవేట్ కంపెనీలు రీఛార్జ్ ధరల పెంపుకు రంగం సిద్ధం చేసుకుంటున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా తక్కువ ధరకు రీఛార్జ్ ప్లాన్స్‌ను తెస్తోంది. బీఎస్ఎన్ఎల్ ప్రవేశపెట్టిన మరో చవకైన ఓ ప్లాన్ గురించి తెలుసుకుందాం.

**రోజుకు రూ.5తో చౌకైన ప్లాన్**

బీఎస్ఎన్ఎల్ కొత్తగా రూ.347 ప్లాన్ తీసుకొచ్చింది. 50 రోజుల వ్యాలిడిటీతో కూడిన ఈ ప్లాన్‌లో అన్ లిమిటెడ్ కాల్స్ చేసుకోవచ్చు. ఇక రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటాతో పాటు 100 ఎస్ఎంఎస్‌లు పంపుకునే సౌకర్యం ఉంది. అంటే రోజుకు రూ.5 కంటే తక్కువ ధరతో మీకు ఈ ప్లాన్ లభిస్తుంది. ప్రైవేట్ కంపెనీల రీఛార్జ్ ధరలు పెరుగుతున్న క్రమంలో వినియోగదారుల ఖర్చులు తగ్గించేందుకు బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ తీసుకొచ్చింది. ప్రైవేట్ టెలికాం కంపెనీలలో 50 రోజుల ప్లాన్ అంటే రూ.500 వరకు రీఛార్జ్ ఉంటుంది. కానీ అదే బీఎస్ఎన్ఎల్ రూ.150 తక్కువ ధరలో అందిస్తుంది. ఇక త్వరలో క్రిస్మస్ వస్తున్న క్రమంలో మరో ప్రత్యేక ప్లాన్ విడుదలకు బీఎస్ఎన్ఎల్ రెడీ అవుతోంది.

**త్వరలో బీఎస్ఎన్ఎల్ 5జీ**

కొత్త ఏడాదిలో దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ 5జీ సర్వీసులను ప్రారంభించనుంది. ఇటీవలే లక్ష స్వదేశీ 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేసి ఓ మైలురాయి సాధించింది. వీటినే 5జీకే మార్చనున్నారు. వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన కేంద్రాల్లో 5జీ సర్వీసులను ప్రారంభించనుంది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య





**విజేత బెల్లంపల్లి :** ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య సూచించారు. శుక్రవారం భీమిని మండలం రాంపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్యను పెంచి, ప్రతి కుటుంబం 100 రోజుల పని పూర్తి చేసుకోవాలని తెలిపారు. అర్హులైన వారికి ప్రభుత్వం గ్యాస్, విద్యుత్ రాయితీలు, రేషన్ కార్డులు, పెన్షన్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని రహదారులపై అవసరమైన చోట రెండు కల్వర్టులు నిర్మించాలని అధికారులకు ఆదేశించారు.మల్లిడి గ్రామపంచాయతీని సందర్శించి అభివృద్ధి పనులను సమీక్షించిన ఆయన, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు పోషకాహారం అందించడంతో పాటు గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం, పాలు అందించాలని సూచించారు. తదనంతరం భీమిని గ్రామపంచాయతీ, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. గంగామోహన్, ఎంపీఓ మహేష్, హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్, ఏపీఓ సత్యప్రసాద్, ఈసీ రాజేంద్రప్రసాద్, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# కంగ్టి మండలం తరపున ఖేడ్ లో అంబేద్కర్ జయంతి కి భారీగా తరలి రావాలని ఆహ్వానం పలికిన ఖేడ్ దళిత నాయకులు



**విజేత, కంగ్టి :** కంగ్టి మండల కేంద్రంలో శుక్రవారం నాడు నారాయణ ఖేడ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ నాయకులు కంగ్టి అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆహ్వాన పత్రికలను ప్రదర్శించి మండల నుండి అంబేద్కర్ వారసులు యువకులు దళిత నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని జయంతి విజయవంతం చేయాలని కోరారు స్థానిక సీఐ వెంకట్ రెడ్డి కి ఎస్సై కి ఆహ్వాన పత్రిక అందజేశారు ఈ కార్యక్రమంలో దళిత పెద్దలు భీమన్న, శంకరన్న ,డేవిడ్,సంజయ్ విజయ్ ప్రకాష్ ,బాబు,సర్పంచ్ బాబు దేవిదాష్ తదితరులు పాల్గొన్నారు

# ఎంత సంపాదిస్తున్నా.. పొదుపు చేయలేకపోతున్నారా? ఈ అలవాట్లు మార్చుకోండి.. మీ డబ్బు కొండలా పెరుగుతుంది!



చాలా మంది మంచి ఆదాయం సంపాదిస్తున్నా, పొదుపు చేయడంలో ఇబ్బంది పడుతుంటారు. ఖరీదైన ఫోన్‌లు, %జువీ×%లు, సోషల్ మీడియా పోలికలు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి ఆధునిక జీవనశైలి అలవాట్లే దీనికి ప్రధాన కారణాలు. ఈ అలవాట్లను గుర్తించి, వాటిని మార్చుకుంటేనే ఆర్థికంగా నిలదొక్కుకోగలరు. చాలా మంది నెలకు రూ.లక్ష సంపాదించినా.. నెలాఖారుకు వచ్చేసరికి అప్పులు చేస్తుంటారు. పొదుపు అనే మాట మర్చిపోతారు. అది ఇంట్లో వివాదాలకు కారణం అవుతూ ఉంటుంది. ఏదైన అనుకోని ఆపద వస్తే ఇతరుల వద్ద చేయి చాపకతప్పదు. అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు చాలా మంది డబ్బు పొదుపు చేయాలనుకుంటారు. కానీ కేవలం అనుకుంటారు వాస్తవానికి వచ్చేసరికి చేయరు. మరి పొదుపు చేయకుండా అడ్డుపడుతున్న విషయాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.. ఖరీదైన ఫోన్లు, ఇంటర్నెట్, నెట్‌ఫ్లిక్స్, ఫుడ్ డెలివరీ లేదా ఫిట్‌నెస్ యాప్‌ల కోసం ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. కచ్చితంగా అవసరం అయితేనే వీటిని ఎంచుకోవాలి. ప్రజలు మొదట డబ్బు ఆదా చేసి, ఆ తర్వాత వస్తువులు కొనేవారు. నేడు ముందుగా %జువీ×%లు తీసుకుంటారు, తరువాత పొదుపు చేస్తారు. ఈఎంఐల కారణంగా రూ.70,000 ఫోన్ %జువీ×%లో చౌకగా అనిపిస్తుంది, కారు, ఇంటి %జువీ×%లు కలిసి ఆదాయంలో గణనీయమైన భాగాన్ని తీసుకుంటాయి. %జువీ×%లు పొదుపు చేయనియవు. ముందుగా ఈఎంఐలు తగ్గించుకోవాలి, పూర్తిగా వదిలించుకోవాలి. అప్పుడే మీరు పెద్ద మొత్తంలో డబ్బు పొదుపు చేయగలుగుతారు. గతంలో ప్రజలు తమను తాము తమ పొరుగువారితో పోల్చుకునేవారు. ఇప్పుడు వారు తమను తాము %×అర్ఘుస్త్రతీఘుఎ%లో వేలాది మందితో పోల్చుకుంటున్నారు. మంచి ఇళ్ళు, విదేశీ ప్రయాణం, ఖరీదైన కార్లు ఇలా ప్రతిదీ సోషల్ మీడియాలో ఇతరుల్లా కనిపించాలని అనుకుంటున్నారు. ఈ ఒత్తిడి మనం అవసరం లేనప్పుడు కూడా ఖర్చు చేయవలసి వస్తుంది. ఈ అలవాటును మార్చుకోవాలి. వీప్రజలు 20-30 సంవత్సరాలు ఒకే ఉద్యోగం చేసేవారు. నేడు ఎప్పుడైనా ఉద్యోగాలు కోల్పోవచ్చు. ఫ్రీలాన్సింగ్, కాంట్రాక్టు, తరచుగా ఉద్యోగ మార్పులు ఒక సాధారణ భయం. అందువల్ల ప్రజలు దీర్ఘకాలిక పెట్టుబడుల జోలికి వెళ్లడం లేదు.

# పండక్కి ఊరెళ్తున్నారా..? అయితే ఈ గుడ్‌న్యూస్ మీకే!



సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లే వారికి దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. పండగ రద్దీని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ నుండి ఆంధ్రాకు వెళ్లే ప్రయాణికుల కోసం పలు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. విశాఖపట్నం-చర్లపల్లి, అనకాపల్లి-వికారాబాద్ మధ్య నడిచే ఈ రైళ్లకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. %సంక్రాంతి పండగకు నగరాల్లో ఉండే జనం సొంతూళ్లకు వెళ్తారు. కుటుంబ సభ్యులతో కలిసి పండగను చాలా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంటారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి వేల సంఖ్యలో ఆంధ్రాకు జనం తరలివెళ్తారు. తెలంగాణలో కంటే ఆంధ్రాలో సంక్రాంతి మరింత బాగా జరుపుకుంటారు. ఆంధ్రా వాసులకు సంక్రాంతి ఎంత పెద్ద పండగో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కోడి పందెలు, పిండి వంటలు, ముగ్గులు, చుట్టాలు, కొత్త అల్లుళ్లతో ఇళ్లన్ని కళకళలాడుతూ ఉంటాయి. అంతటి ప్రముఖ్యత ఉన్న పండగ కనుక దాదాపు ?ప్రతి ఒక్కరు వారి స్వగ్రామాలకు వెళ్తారు. సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ నగరం దాదాపు సగం ఖాళీ అయిపోతుంది. అయితే పండక్కి ఇంటి వెళ్లడం ఎంత సంతోషకరమైన విషయమో.. ప్రయాణం అంత దారుణంగా ఉంటుంది. ముఖ్యంగా రైల్వే రిజర్వేషన్ దొరకడం చాలా కష్టం. చాలా మంది నెలల ముందుగానే తమ టిక్కెట్లు రిజర్వ్ చేసుకొని ఉంటారు. ఎప్పటిలాగే ఈసారి కూడా పండగ రద్దీ తీవ్ర ఉంటుందని గ్రహించిన సౌత్ సెంట్రల్ రైల్వే ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. పండగ కోసం ఇప్పటికే పలు ప్రత్యేక రైళ్లను ప్రకటించిన ఎస్‌సీఆర్.. తాజాగా మరో మూడు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.. రైలు నంబర్ 08511 విశాఖపట్నం టూ చర్లపల్లి సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి మరోసటి రోజు ఉదయం 08.15 గంటలకు చేరుకుంటుంది. జనవరి 10, 12, 17, 19 తేదీల్లో నడవనుంది. రైలు నంబర్ 08512 చర్లపల్లి టూ విశాఖపట్నం మధ్యాహ్నం 3.30 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7 గంటలకు చేరుకుంటుంది. జనవరి 11, 13, 18, 20 తేదీల్లో నడవనుంది. రైలు నంబర్ 07416 అనకాపల్లి టూ వికారాబాద్ రాత్రి 9.45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు 12.30 గంటలకు చేరుకుంటుంది. జనవరి 18న నడవనుంది. రైలు నెం. 08511/08512 విశాఖపట్నం చర్లపల్లి విశాఖపట్నం ప్రత్యేక రైళు ‚ దువ్వాడ, అనకాపల్లి, సామర్లకోట, అనపర్తి, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో ఆగుతాయి. రైలు నెం.07416 అనకాపల్లి వికారాబాద్ స్పెషల్ రైళు ‚ ఎలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తణుకు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ, రాయనపాడు, ఖమ్మం, వరంగల్, కాజీపేట, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి స్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లలో 2%ూజ, 3ూజ%, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. టిక్కెట్ బుకింగ్ డిసెంబర్ 31 (బుధవారం) ఉదయం 8 గంటలకు ఓపెన్ అవుతుంది.

# బంగారం ధరలపై ఊరటనిచ్చే న్యూస్.. కొద్ది రోజుల్లో మరింత తగ్గుతాయా..?











బంగారం ధరలు గత కొద్దిరోజులుగా భారీగా కుప్పకూలుతూ వస్తోన్నాయి. దీంతో రానున్న రోజుల్లో మరింతగా పతనమవుతాయా అనే చర్చ నడుస్తోంది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. దీని వెనుక అనేక కారణాలు వినిపిస్తున్నాయి. అవేంటో చూద్దాం

గత వారంలో భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు.. ఈ వారంలో శాంతించాయి. ఈ వారం నుంచి బంగారం ధరలు భారీగా పతనమవుతూ వస్తోన్నాయి. నూతన సంవత్సరం వేళ పసిడి ధరలు కుప్పకూలడం కొనుగోలుదారులకు ఊరటనిస్తోంది. ధర తగ్గుతుండటంతో బంగారం కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.

**1 / 5**

బంగారం ధర 1.7 శాతం తగ్గగా.. వెండి ధరలు 3 శాతానికిపైగా ధమాల్ అయ్యాయి. అయితే మొన్నటిపెరుగుతూ వచ్చిన ధరలు ఉన్నట్లుండి ఒక్కసారిగా డౌన్ అవ్వడం వెనుక కారణాలు ఏంటనే చర్చ జరుగుతోంది. ఇందుకు అంతర్జాతీయంగా అనేక రీజన్స్ ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అంతర్జాతీయంగా చోటుచేసుకున్న కొన్ని సంఘటనలే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

**2 / 5**

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. దీంతో ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం ముగిసిపోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. శాంతి ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించడంతో పాటు త్వరలో ఈ రెండు దేశాల మధ్య యుద్ధం ముగిసిపోతుందనే చర్చ నడుస్తోంది. ధరల తగ్గుదలకు ఇదొక ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

**3 / 5**

ఇక డిసెంబర్ 31న విడుదల కానున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ మీటింగ్ మినిట్స్ కోసం ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోంది. వడ్డీ రేట్లను ఫెడ్ తగ్గించే అవకాశముందని గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. దీనిపై సరైన స్పష్టత లేకపోవడం వల్ల ధరలు పెరుగుతున్నాయి. దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్న క్రమంలో గోల్డ్, వెండి రేట్లు తగ్గుముఖం పడుతున్నాయి.

**4 / 5**

ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ఎండ్ కార్డ్ పడితే బంగారం ధరలు భారీగా పడిపోనున్నాయి. అంతర్జాతీయంగా దేశాల మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సమయంలో పెట్టుబడిదారులు బంగారంలో ఎక్కువ పెట్టుబడులు పెడతారు. దీని వల్ల బంగారం రేట్లు పెరుగుతాయి.

# కేవలం రూ.755 పెట్టుబడితో రూ.15 లక్షలు మీ సొంతం..



పోస్టాఫీస్‌లో ఎవరికీ తెలియని అద్భుత స్కీమ్.. ఛాన్స్ మిస్సవ్వకండి బ్యాంకులకు పోటీగా పోస్టల్ శాఖ ప్రజలకు లాభం చేకూర్చేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతోంది. అందులో భాగంగా పోస్టాఫీసులో ఓ ప్రమాద బీమా ప్లాన్ అందుబాటులో ఉంది. ఇందులో మీరు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చు. దీని వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. కవలం రూ.755 పెట్టుబడితో రూ.15 లక్షలు మీ సొంతం.. పోస్టాఫీస్‌లో ఎవరికీ తెలియని అద్భుత స్కీమ్.. ఛాన్స్ మిస్సవ్వకండి ప్రజలు తమ డబ్బులను పొదుపు చేసుకునేందుకు బ్యాంకులు, పోస్టాఫీసుల్లో అనేక స్కీమ్లు అందుబాటులో ఉన్నాయి. అంతేకాకుండా ఎప్పటికప్పుడు కొత్త కొత్త పథకాలను ప్రవేశపెడుతున్నాయి. వీటి ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయంతో పొందవచ్చు. దీంతో పాటు వీటిల్లో పెట్టే పెట్టుబడికి 100 శాతం భద్రత ఉంటుంది. ఇలాంటి ప్రయోజనాలు ఎన్నో ఉన్నప్పటికీ చాలామందికి తెలియక ఉపయోగించుకోరు. ఈ స్కీమ్స్ గురించి ప్రజలకు బ్యాంకులు, పోస్టాఫీసులు విస్తృతంగా ప్రచారం చేయకపోవడంతో ప్రజలను అవగాహన ఉండటం లేదు. పోస్టాఫీస్‌లో సామాన్య ప్రజల కోసం అద్భుత ప్రమాద బీమా పథకం ఒకటి అందుబాటులో ఉంది. దీని ప్రయోజాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### వ్యక్తిగత ప్రమాద బీమా పథకం

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ వ్యక్తిగత ప్రమాద బీమా పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. హెల్ ప్లస్, ఎక్స్‌ప్రెస్ హెల్త్ ప్లస్ అనే రెండు విభాగాల్లో మొత్తం 3 పథకాలను అందిస్తుంది. టాటా ఏఐజీ, బజాజ్ అలియాంజ్ సంస్థలతో భాగస్వామ్యంతో ఈ ప్లాన్లు అమలు చేస్తోంది. 16 నుంచి 65 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు ఈ పథకంలో చేరడానికి అర్హులు. సంవత్సరానికి ఒకేసారి ప్రీమియం చెల్లించే వెసులుబాటు ఉంది. తక్కువ ప్రీమియంతో ఎక్కువ కవరేజీ ఇందులో పొందవచ్చు. ఒక వ్యక్తికి రూ.755 పెట్టుబడితో రూ.15 లక్షల వరకు బీమా కవరేజ్ లభిస్తుంది. వాహనాల డ్రైవర్లు, గిగ్ వర్కర్లకు ఈ ప్రమాద బీమా ప్లాన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

### హెల్త్ ప్లస్ ఆప్షన్ 1

ఈ ప్లాన్ రూ.5 లక్షల బీమాను అందిస్తుంది. ప్రమాదశాత్తూ మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం సంభవించినా కుటుంబానికి పూర్తి సాయం అందుతుంది. దీనికి వార్షిక ప్రీమియం రూ.355 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.

### హెల్త్ ప్లస్ ఆప్షన్ 2

ఈ ప్లాన్ తీసుకున్న వ్యక్తికి రూ.10 లక్షల బీమా కవరేజ్ లభిస్తుంది. వార్షిక ప్రీమియం రూ.555 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. బీమా తీసుకున్న వ్యక్తి మరణిస్తే కుటుంబానికి రూ.10 లక్షలు అందుతుంది. ఇక హెల్త్ ప్లస్ ఆప్షన్ 3 ఎంచుకుంటే రూ.15 లక్షల బీమా అందుతుంది. దీని ప్రీమియం రూ.755గా ఉంది.

### ఎలా తీసుకోవాలి..?

మీ దగ్గర్లోని పోస్టాఫీసుల ద్వారా ఈ పాలసీ తీసుకోవచ్చు. ఇక ఇక పోస్టల్ శాఖ సేవింగ్ అకౌంట్ ఉన్నవారు ఇండియన్ పోస్ట్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక పోస్టల్ శాఖ ఉద్యోగిని సంప్రదించి కూడా పాలసీ తీసుకోవచ్చు.

# యూపీఐ యాప్స్ వాడేవారికి బ్యాడ్ న్యూస్.. త్వరలో మారనున్న రూల్స్.. బాదుడే బాదుడు



యూపీఐ యాప్స్ వాడేవారికి బ్యాడ్‌న్యూస్. యూపీఐ లావాదేవీలను పర్యవేక్షించే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా త్వరలోనే కొత్త రూల్స్‌ను అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. యూపీఐ ట్రాన్సాక్షన్లలో మోసాలను అరికట్టే దిశగా కొన్ని రూల్స్‌ను తీసుకొచ్చేందుకు కసరత్తులు చేస్తోంది. వాటి వివరాలు ఇలా.. డిజిటల్ లావాదేవీలు సులువుగా నిర్వహించుకునేందుకు ప్రతీఒక్కరూ యూపీఐ యాప్‌లు వాడుతున్నారు. బ్యాంకులు కూడా ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కస్టమర్లను ప్రోత్సహిస్తున్నాయి. బ్యాంకులు తమ డిజిటల్ ఫ్లాట్‌ఫామ్స్‌లో యూపీఐ ద్వారా పేమెంట్స్ చేసే ఆప్షన్ తీసుకురాగా.. ఇక మార్కెట్లో గూగుల్ పే, ఫోన్ పే, క్రెడ్, పేటీఎం అమెజాన్ పే, మొబిక్విక్ లాంటి అనేక యాప్స్ సర్వీసులు అందిస్తున్నాయి. బ్యాంకింగ్ యాప్స్ కంటే ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం లాంటి యాప్స్‌నే ఎక్కువమంది వాడుతున్నారు. దేశంలో ప్రతీ ఏడాది యూపీఐ లావాదేవీలు పెరుగుతూనే ఉన్నాయి. దీంతో యూపీఐ లావాదేవీలకు సంబంధించి ఆర్బీఐ ఆదేశాలతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(%చీూజ×%) పలు మార్పులు తీసుకొస్తోంది. త్వరలో మరికొన్ని మార్పులను అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. వాటి గురించి తెలుసుకుందాం.

### రానున్న కొత్త నియమాలు ఇవే

ప్రస్తుతం యూపీఐ లావాదేవీలకు సంబంధించి ఎలాంటి ఛార్జీలు విధించడం లేదు. క్రెడిట్ కార్డు ద్వారా చేసే పేమెంట్స్‌కు మాత్రమే ఛార్జీలు వసూలు చేస్తున్నారు. భవిష్యత్తులో డెబిట్ కార్డు, బ్యాంక్ అకౌంట్, క్రెడిట్ కార్డుల ద్వారా చేసే లావాదేవీలకు ఛార్జించే విధించే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. రూ.2 వేలకు మంచి చేసే లావేదేవీలపై ఛార్జీలు విధించనున్నారని తెలుస్తోంది. అయితే ఛార్జీలు తక్కువగా ఉండే ఛాన్స్ ఉంది. కొత్త ఏడాదిలో ఈ నిర్ణయాన్ని అమల్లోకి తెచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి . ఇది అమల్లోకి వస్తే యూపీఐ వినియోగదారులపై భారం పడనుంది

### ఓటీపీ వెరిఫికేషన్

రూ.50 వేలపైన చేసే లావాదేవీలకు ఓటీపీ ధృవీకరణ తప్పనిసరి చేయనున్నారు. ప్రస్తుతం మనం యూపీఐ పిన్ ఎంటర్ చేసి లావాదేవీలు చేసుకుంటున్నాం. కానీ మోసపూరిత లావాదేవీలను అరికట్టేందుకు రూ.50 వేలకు మించి చేసే ట్రాన్సక్షన్లకు ఓటీపీ వెరిఫై చేయాల్సి ఉంటుంది. దీని వల్ల యూపీఐ ఫ్లాట్‌ఫామ్స్‌లో పెద్ద మొత్తంలో లావాదేవీలు జరుపాలంటే ఓటీపీ ధృవీకరించాల్సి ఉంటుంది.

# సడెన్‌గా మారిన బంగారం ధరలు.. ఒక్కసారిగా రూ.6 వేలు డౌన్.. రేట్లు ఇప్పుడిలా..



బంగారం ధరలు మెల్లమెల్లగా శాంతిస్తున్నాయి. మొన్నటివరకు పెరగ్గా.. ఈ వారంలో తగ్గుతూ వస్తున్నాయి. న్యూ ఇయర్ వస్తుండటంతో బంగారం కొనుగోలు చేయలనుకునేవారికి ఇది శుభపరిణామం. ఇక సంక్రాంతి వస్తుండటంతో గోల్డ్ కొనుగోలు చేసేవారికి ఇది గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ప్రస్తుతం రేట్లు ఇలా.. గత కొద్దిరోజులుగా భారీగా పెరుగుతూ వస్తోన్న బంగారం ధరలు ఒక్కసారి కుప్పకూలాయి. సోమవారం నుంచి వరుసగా భారీగా పతనమవుతూ వస్తోన్నాయి. రోజురోజుకు గోల్డ్, వెండి రేట్లు డౌన్ అవుతూ వస్తోన్నాయి. గత వారంలో భారీగా పెరిగిన ధరలు.. ఈ వారంలో ఒక్కసారిగా ధమాల్ అవ్వుతుండటంతో కొనుగోలుదారులకు ఊరట కలిగినట్లయింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగియనుందనే వార్తలతో బంగారం రేట్లు తగ్గుముఖం పడుతూ వస్తోన్నాయి. ఈ వారంలో మరింతగా బంగారం ధరలు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### రెండు రోజుల్లో రూ.6 వేల పతనం

సోమవారం, మంగళవారం వరుసగా రెండు రోజులు బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. రెండు రోజుల్లో బంగారం రేటు ఏకంగా రూ.6 వేలు పడిపోయింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ ప్రస్తుతం రూ.1,36,200 వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.5700 ఈ రెండు రోజుల్లో తగ్గింది. దీంతో ప్రస్తుతం రూ.1,24,850 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ.5450 తగ్గగా.. ప్రస్తుతం రూ. 1,37,460 వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ల ధరపై రూ.5 వేలు తగ్గింది. దీంతో ప్రస్తుతం దీని ధర రూ.1,26,000 వద్ద కొనసాగుతోంది. ఇక బెంగళూరులో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. అటు ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం రూ.1,36,350 వద్ద కొనసాగుతుండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,25,000గా ఉంది.

# జస్ట్ మూడు నిమిషాల్లోనే ఆర్టీసీ టికెట్ బుకింగ్.. వాట్సప్‌లో ఈ ఒక్క నెంబర్ ఉంటే చాలు..



జస్ట్ మూడే మూడు నిమిషాల్లో మీరు వాట్సప్ ద్వారా ఆర్టీసీ బస్సుల్లో టికెట్ బుక్ చేసుకోవచ్చు. టికెట్ కోసం రిజర్వేషన్ కౌంటర్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వేరే వెబ్‌సైట్లు ఏమీ ఓపెన్ చేయాల్సిన అవసరం కూడా లేదు. మీరు రోజూ వాడే వాట్సప్ ద్వారా ఆర్టీసీ టికెట్లు బుక్ చేసుకోండిలా.. ఒకప్పుడు ఆర్టీసీ బస్సుల్లో టికెట్ బుక్ చేసుకోవాలంటే బస్టాండ్లలోని రిజర్వేషన్ కౌంటర్‌కు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ గంటల కొద్ది క్యూలైన్లలో వెయిట్ చేయాల్సి వచ్చేది. ఆ తర్వాత టెక్నాలజీని ఆర్టీసీ అందుబాటులోకి తీసుకురావడంతో ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా టికెట్లు బుక్ చేసుకునే అవకాశం అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో టికెట్లు బుక్ చేసుకునేందుకు ఆర్టీసీ వెబ్‌సైట్‌నే కాకుండా అబీ బస్, రెడ్ బస్ లాంటి అనేక ఫ్లాట్‌ఫామ్స్ అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా నిమిషాల్లోనే ఏ బస్సులో అయినా టికెట్ బుక్ చేసుకుని ప్రయాణం చేయవచ్చు. ప్రయాణానికి 60 రోజుల ముందుగానే మీరు టికెట్ బుకింగ్ చేసుకునే వెసులుబాటు ఉంది. అయితే ఇప్పుడు వేరే వేరే వెబ్‌సైట్లు ఓపెన్ చేయకుండానే వాట్సప్ ద్వారా సింపుల్‌గా ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో టికెట్ బుకింగ్ చేసుకోవచ్చు. అదెలానో చూద్దాం.

### వాట్సప్ ద్వారా టికెట్ బుక్ చేసుకోండిలా..

ఏపీ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీని ద్వారా ప్రజలు వాట్సప్ ద్వారానే అన్నీ ప్రభుత్వ సేవలు ఈజీగా పొందవచ్చు. ప్రభుత్వ ధృవీకరణ పత్రాలతో పాటు దేవాలయాల్లో దర్శన టికెట్లు, పర్యాటక ప్రదేశాల ఎంట్రీ టికెట్లు, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ల బుకింగ్ చేసుకోవచ్చు. వాట్సప్ ద్వారానే పేమెంట్ చేసి ఆర్టీసీ బస్సుల్లో అత్యంత సులువుగా రిజర్వేషన్ చేసుకోవచ్చు. కేవలం మూడు నిమిషాల్లోనే టికెట్ బుకింగ్ చేసుకోవచ్చు.

### ఎలానో చూడండి

మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ నెంబర్ 95523 00009 మీ ఫోన్‌లో సేవ్ చేసుకోండి %-% ఫోన్‌లో వాట్సప్ ఓపెన్ చేసి ఆ నెంబర్‌కు హాయ్ అని మెస్సేజ్ పెట్టండి -ఆర్టీసీ సేవలను ఎంచుకుని టికెట్ బుకింగ్ ఆప్షన్ ఎంచుకోండి -ఎక్కడ నుంచి ఎక్కడికి వెళ్లాలనుకుంటున్నారనే వివరాలు ఎంటర్ చేయండి -ప్రయాణం తేదీని సెలక్ట్ చేసుకోండి -బస్సు, సీటును ఎంచుకుని పేమెంట్ చేయండి -బుకింగ్ వివరాలు మీకు వాట్సప్ మెస్సేజ్ ద్వారా అందుతాయి -ఆ వివరాలు చూపించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చు

# ఇది దేశంలోనే అత్యంత చౌకైన ఆటోమేటిక్ 7-సీటర్ కారు.. బెస్ట్ మైలేజీ



తక్కువ ధరల్లో లభించే ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు, %ూదీూ, జుదీణ%లను కలిగి ఉంది. అంతేకాదు ఇది మారుతి ఎర్టిగా, కియా కారెన్స్, మహీంద్రా బొలెరో నియో, మారుతి ఈకో కార్లలతో పోటీపడుతుంది. బడ్జెట్‌లో 7-సీటర్.. మీరు నగర డ్రైవింగ్ కోసం సరసమైన, సౌకర్యవంతమైన ఏడు సీట్ల ఆటోమేటిక్ కారు కోసం చూస్తున్నట్లయితే, రెనాల్ట్ ట్రైబర్ మంచి ఎంపిక కావచ్చు. ఇది ప్రస్తుతం భారతదేశంలో అత్యంత సరసమైన 7 సీట్ల ఆటోమేటిక్ %వీూఎ%గా పరిగణిస్తున్నారు. దీని తక్కువ ధర, మంచి ఇంధన ఆర్థిక వ్యవస్థ, సులభమైన డ్రైవింగ్ చిన్న, మధ్యతరగతి కుటుంబాలకు గొప్ప ఎంపికగా నిలుస్తాయి. దీని ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ముఖ్యంగా నగర ట్రాఫిక్‌లో సహాయపడుతుంది. దీని లక్షణాలను పరిశీలిద్దాం.

రెనాల్ట్ ట్రైబర్ ధర ఎందుకు తక్కువగా ఉంది?

రెనాల్ట్ ట్రైబర్ ధర దాదాపు రూ.5.76 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. ఇది బడ్జెట్ విభాగంలో అత్యంత సరసమైన 7-సీటర్‌గా నిలిచింది. దీని ఆటోమేటిక్ %ూమీ% వేరియంట్ దాదాపు రూ.8.39 లక్షల నుండి ప్రారంభమవుతుంది. ఈ ధర వద్ద 7 సీట్లు, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందడం మారుతి ఎర్టిగా, కియా కారెన్స్ కంటే చాలా సరసమైనదిగా ఉంటుంది. బడ్జెట్‌లో విశాలమైన కుటుంబ కారు కోసం చూస్తున్న వారికి ఇది గొప్ప ఎంపిక.

ఇంజిన్, పనితీరు, మైలేజ్:

రెనాల్ట్ ట్రైబర్ 1.0-లీటర్, 3-సిలిండర్ పెట్రోల్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది దాదాపు 72 %ూా% పవర్, 96 %చీఎ% టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్ దాని మృదువైన డ్రైవింగ్‌కు ప్రసిద్ధి చెందింది. రోజువారీ నగర డ్రైవింగ్‌కు సరైనది. ఇది మాన్యువల్, ఏఎంటీ ఆటోమేటిక్ ఎంపికలలో లభిస్తుంది. ఇంధన ఆర్థిక వ్యవస్థ పరంగా ట్రైబర్ దాదాపు 17 నుండి 20 కిమీ/లీ వరకు అందిస్తుంది. ఇది ఈ విభాగంలో 7-సీట్ల కారుకు చాలా మంచిది. రెనాల్ట్ ట్రైబర్ 8-అంగుళాల టచ్‌స్క్రీన్, ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే, వెనుక %ూజ% వెంట్స్, క్రూయిజ్ కంట్రోల్, పార్కింగ్ సెన్సార్లు వంటి ముఖ్యమైన లక్షణాలను అందిస్తుంది. భద్రత పరంగా ఇది ఆరు ఎయిర్‌బ్యాగులు, %ూదీూ, జుదీణ%లను కలిగి ఉంది. ఇది మారుతి ఎర్టిగా, కియా కారెన్స్, మహీంద్రా బొలెరో నియో, మారుతి ఈకోలతో పోటీపడుతుంది. కానీ ధర పరంగా ట్రైబర్ ముందుంది. బడ్జెట్‌లో 7-సీట్ల ఆటోమేటిక్ కారు కోసం చూస్తున్న వారికి రెనాల్ట్ ట్రైబర్ ఒక గొప్ప కారు.

## చలికాలంలోనూ కూల్ వాటర్ తాగుతున్నారా?.. ఆ రెండు వ్యాధులకు ఆహ్వానం పలికినట్టే!



చాలా మంది వేసవిలో చల్లటి నీటిని తాగేందుకు ఇష్టపడుతారు. ఎందుకంటే అప్పుడు ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి. అలాంటప్పుడు శీరరాన్ని కూల్ చేసేందుకు చల్ల నీటిని ఎక్కువగా తీసుకుంటారు. కానీ కొంత మంది శీతాకాలంలో కూడా చల్లని నీటిని తాగుతారు. ఇలా చేయడం వల్ల మన శరీరంలో జరిగే మార్పుల గురించి మాత్రం వారు ఎప్పుడూ ఆలోచించరు. కాబట్టి చల్లటి నీరు మన శరీరంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటారు. అందుకోసం వారు వ్యాధుల నుండి తమను తాము రక్షించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంటారు. కానీ కొన్ని సార్లు అది మర్చిపోయి.. ఏది పడితే అది తాగుతూ, తింటూ ఉంటారు. ఇది వారి ప్రేగులపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. చాలా మందికి ఈ విషయం అస్సలూ తెలియదు. అవునూ మీరు తినే ప్రతీది మీ గట్ పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది, కాబట్టి మీరు ఏమి తింటున్నారో తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో శిక్షణ పొందిన గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, హెపాటాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథి ప్రకారం.. చల్లని నీరు మన పేగు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. అవును చల్లని నీటి కంటే వేడి నీరు.. లేదా సాధారణ నీరు పేగు ఆరోగ్యానికి మంచిదని ఆయన చెబుతున్నారు. చల్లటి నీరు తాగడం వల్ల మన జీర్ణక్రియ ప్రక్రియ నెమ్మదిస్తుందని, జీర్ణవ్యవస్థపై ఒత్తిడి పడుతుందని ఆయన వివరించారు. చల్లటి నీరు తాగడం వల్ల జీవక్రియ మందగిస్తుంది. దీని వల్ల రక్త నాళాలు కుంచించుకుపోతాయి. ఇది గుండెపై ఒత్తిడిని కూడా పెంచుతుందన్నారు, ముఖ్యంగా గుండె జబ్బులు ఉన్నవారు చల్లటి నీటికి చాలా దూరంగా ఉండాలని ఆయన చెబుతున్నారు. కాబట్టి మీరు ఆరోగ్యమైన గుండె పనితీరు, ప్రేగు ఆరోగ్యం కోసం గోరువెచ్చని, లేదా సాధారణ నీటితో తీసుకోవాలని సూచిస్తున్నారు.

## పొట్ట గుట్టలా మారిందా.. డోంట్ వర్రీ.. ఇది ట్రై చేస్తే దెబ్బకు స్లిమ్ అవుతారు..



ఊబకాయం నేడు భారతదేశంలో లక్షలాది మంది ఎదుర్కొంటున్న ఒక ప్రధాన సమస్య.. ఊబకాయం, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కారణంగా ప్రజలు చాలా బాధపడుతున్నారు. అలా వదిలేస్తే, అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది.. కాబట్టి, దానిని నియంత్రించడం చాలా ముఖ్యం.. బరువు తగ్గేందుకు ఆయుర్వేద నిపుణులు మెంతులను సిఫారసు చేస్తున్నారు.. ఊబకాయం నేడు భారతదేశంలో లక్షలాది మంది ఎదుర్కొంటున్న ఒక ప్రధాన సమస్య.. ఊబకాయం, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కారణంగా ప్రజలు చాలా బాధపడుతున్నారు. అలా వదిలేస్తే, అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది.. కాబట్టి, దానిని నియంత్రించడం చాలా ముఖ్యం.. బరువు తగ్గేందుకు ఆయుర్వేద నిపుణులు మెంతులను సిఫారసు చేస్తున్నారు.. వీటి ద్వారా సులభంగా బరువు తగ్గొచ్చని.. ఇంకా కొలెస్ట్రాల్ సమస్యకు కూడా చెక్ పెట్టవచ్చని పేర్కొంటున్నారు. అందరి వంటగదిలో సులభంగా లభించే మెంతులు బరువు తగ్గడానికి, కొవ్వును కరిగించడానికి ఎంతగానో సహాయపడతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మెంతి గింజల్లో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చాలా సేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. అలాగే, ఇది ఆకలిని అణిచివేస్తుంది. ఫైబర్‌తో పాటు, మెంతి గింజల్లో రాగి, రిబోఫ్లేవిన్, విటమిన్లు ఎ, బి6, సి, కె కూడా ఉంటాయి. కాల్షియం, ఐరన్, ఫోలిక్ యాసిడ్ కూడా అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. ఇప్పుడు బరువు తగ్గడానికి మెంతి గింజలను ఎలా ఉపయోగించాలో చూద్దాం. మెంతుల గింజలను వేడి నీటిలో నానబెట్టి క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీవక్రియ పెరుగుతుంది.. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. మొలకెత్తిన మెంతుల గింజలను సలాడ్‌గా తినవచ్చు. ఇది పోషకమైనది.. అధిక ఫైబర్ కంటెంట్ కలిగి ఉంటుంది. ఇది జీర్ణక్రియ, బరువు నిర్వహణలో సహాయపడుతుంది. మెంతుల గింజలను రాత్రిపూట నానబెట్టి ఉదయం నీరు త్రాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. ఇది ఆరోగ్యకరమైన బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పసుపుతో పాటు మెంతుల పొడిని మసాలాగా వాడండి. పసుపు శోథ నిరోధక ప్రభావాలు మెంతులతో పాటు జీర్ణక్రియ, జీవక్రియ ప్రయోజనాలకు సహాయపడతాయి. భోజనం, పెరుగు లేదా స్మూతీలకు మెంతుల పొడిని జోడించండి. ఇది అదనపు ఫైబర్‌ను అందిస్తుంది. సంతృప్తిని పెంచుతుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. మెంతుల గింజలు, కూరగాయలు, తేలికపాటి మసాలా దినుసులతో తయారు చేసిన తేలికపాటి సూప్.. తక్కువ కేలరీలతో కడుపు నింపుతుంది. మెంతి గింజలను గ్రీన్ టీతో కలిపి తాగడం వల్ల జీవక్రియను పెంచే పానీయంగా మారుతుంది. ఇది కేలరీలను తగ్గించడంలో సహాయపడుతుంది. మెంతి పొడిని కొద్దిగా తేనెతో తీసుకోవాలి. ఈ మిశ్రమం జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. మెంతి పొడిని నిమ్మరసం, నీటితో కలిపితే, అది శరీరాన్ని విషరహితం చేస్తుంది. ఇది మీకు రిఫ్రెషింగ్ అనుభూతిని ఇస్తుంది

## ప్రీడయాబెటిస్ నయమైతే 58% తగ్గనున్న 'గుండె' ముప్పు!



ప్రీడయాబెటిస్‌ను నయం చేసుకోగలిగిన వారికి హృదయ సంబంధిత వ్యాధుల ముప్పు 58 శాతం మేరకు తగ్గుతుంది. లండన్‌లోని కింగ్స్ కాలేజ్ పరిశోధకులు నిర్వహించిన అధ్యయనం ఈ విషయాన్ని వెల్లడించింది. రక్తంలో చక్కెర స్థాయి సాధారణం కన్నా అధికంగా ఉండటాన్నే ప్రీడయాబెటిస్ అంటారు. ఇది పూర్తి స్థాయి మధుమేహం కాకపోయినప్పటికీ, తీవ్రమైన గుండె సమస్యలకు దారి తీయవచ్చు. ప్రీడయాబెటిస్‌ను నయం చేసుకుంటే, తక్షణ గుండె పోటు ముప్పును తగ్గించుకోవడం మాత్రమే కాకుండా దీర్ఘ కాలంలో గుండెను కాపాడుకోవచ్చునని అధ్యయనకర్తలు తెలిపారు. వైద్య సలహా మేరకు మెరుగైన ఆహారాన్ని తీసుకోవడం, ఎక్కువగా కదలడం, బరువును తగ్గించుకోవడం వంటి కార్యకలాపాలను చేయాలని సూచించారు.

## యమ డేంజర్.. దేశవ్యాప్తంగా ఏటా సుమారు 15లక్షల మంది 'ఊపిరి' ఆగిపోతుంది..!



ఏటా 15లక్షల మంది భారతీయులు చనిపోతున్నారు. ప్రాణాలు కోల్పోవడం అంటే భవిష్యత్తులో ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపే అతిపెద్ద సమస్య. ఎందుకో తెలుసా..? ఎలాగో తెలుసా..? అకారణంగా ప్రాణాలు వదిలేస్తున్నారు. తామెందుకు చనిపోతున్నామో తెలియని పరిస్థితిల్లో భారతీయ ప్రజానీకం బతుకుతోంది. కారణం, బీపీకి మించిన రిస్క్ ఫ్యాక్టర్ మనల్నీ పట్టిపీడిస్తోంది. అదేంటో తెలుసా..? ఏటా భారతదేశ వ్యాప్తంగా వాయు కాలుష్యం కారణంగా సుమారు 15లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇవేమీ నోటి లెక్కలు కాదు. మనం ఎంత ప్రమాదంలో ఉన్నామో చెప్పే వాస్తవ సూచీలు. ఎగ్జాంపుల్ ఢిల్లీనే తీసుకోండి. అక్కడ ఊపిరితిత్తుల నిండా ఊపిరి తీసుకుంటే ప్రాణాలు పోయే పరిస్థితి. ఢిల్లీలో గాలి నాణ్యత మంగళవారం (డిసెంబర్ 16, 2025) 380 పాయింట్లు నమోదైంది. ఇది 'వెరీ పూర్' కేటగిరీ. మార్జినల్ ఇంప్రూవ్‌మెంట్" 4 అమలు చేసిన తర్వాత కూడా ఈస్థాయిలో గాలి నాణ్యత పడిపోవడం ఢిల్లీ వాసులను మరింత కలవరపెడుతోంది. ఆదివారం (డిసెంబర్ 14, 2025) కొన్ని మానిటరింగ్ స్టేషన్లలో 450 కంటే ఎక్కువగా నమోదవగా, శనివారం 430, సోమవారం 449 వరకు పెరిగింది. 301-400 మధ్య 'వెరీ పూర్' కేటగిరీ కాగా 401-500 మధ్య 'సీవియర్'గా ఉంటుంది. 2024లో ది లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అధ్యయనం ప్రకారం దీర్ఘకాలం ఎయిర్ పొల్యూషన్ వల్ల భారత్‌లో ఏటా సుమారు 1.5 మిలియన్ మంది చనిపోతున్నారు. 2025లో నివేదికలో భారత ప్రజలు సగటు జీవితకాలం 3.5 సంవత్సరాలు తగ్గతూ వస్తోంది. దేశంలో 46% మంది జనం 2.5 ప్రమాణాలను మించి ఉన్న ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ నోయిడా ప్రాంతమైతే అత్యంత ప్రమాదకరంగా మారింది. అక్కడి ప్రజలు సుమారు ఐదేళ్ల జీవనకాలాన్ని కోల్పోతున్నారని నివేదిక తెలిపింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ గాలి నాణ్యత 5 మైక్రో గ్రాంఫర్ క్యూబిక్ మీటర్‌గా సెట్ చేసింది. ఇలా తక్కువ కాలుష్య ప్రాంతాల్లో సగటు జీవితకాలం సుమారు 9 నెలలు పెరుగుతుంది. ప్రమాణాలతో, ఢిల్లీ-ఎన్‌సీఆర్ నివాసితుల జీవితకాలం సుమారు 8.2 సంవత్సరాలు కోల్పోతున్నారు. పైగా మన దగ్గర వాయు కాలుష్యం ద్వారా చనిపోతున్నవారి మరణాలు నమోదు స్పష్టంగా లేదు. దీనికి కారణం వ్యవస్థాపక పద్ధతులు లేకపోవడం. ప్రపంచవ్యాప్తంగా వాయు కాలుష్యం రెండవ ప్రధాన రిస్క్ ఫ్యాక్టర్‌గా ఉంది. బీపీ తర్వాత వాయు కాలుష్యమే మనుషుల ఆయుష్షును సగానికి తగ్గించేస్తోందంటున్నారు నిపుణులు. %హ్ఘవ శీట +శ్రీశీఝశ్రీ ూఱతీ%-2025 నివేదిక ప్రకారం, 2023లో ప్రపంచవ్యాప్తంగా 7.9 మిలియన్ మంది వాయు కాలుష్యంతోనే మరణించారు. అంటే ఎనిమిది మందిలో ఒక్కరు వాయు కాలుష్యంతోనే ప్రాణాలు వదులుతున్నారు. ప్రస్తుతం ఢిల్లీ హాస్పిటల్‌లలో ఊపిరితిత్తుల సమస్యలతో, కంటి ఇరిటేషన్‌తో వచ్చిన రోగుల సంఖ్య పెరిగింది. దేశ రాజధాని గ్యాస్ చాంబర్ గా మారింది. ఎయిర్ ప్యూరిఫైర్లు తాత్కాలికంగా సమస్యను తగ్గించినా, దీర్ఘకాలికంగా వాయు కాలుష్యం నుంచి గట్టెక్కాలంటే ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు వైద్య నిపుణులు. ప్రస్తుత పరిస్థితుల్లో ఢిల్లీలో బయట తిరగకుండా ఉంటేనే మంచిదని, అత్యవసరమైతే 95 మాస్కులు ధరించాలని సూచిస్తున్నారు కేవలం గాలి కాలుష్యంతోనే లక్షలాది మంది ప్రాణాలు కోల్పోవడం అంటే భవిష్యత్తులో ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపే అతిపెద్ద సమస్య. చిన్నపిల్లలు, వృద్ధులు, హృద్రోగులు, ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నవారిపై అత్యధిక ప్రభావం ఉంటుంది. ఇది కేవలం సీజనల్ సమస్యే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్య, ఆర్థిక సామాజిక సవాల్. ప్రజలు- ప్రభుత్వం కలిసి కాలుష్య నియంత్రణకు పనిచేయకుంటే ఢిల్లీ-ఎన్‌సీఆర్ భవిష్యత్తు మరింత ప్రమాదకరంగా మారుతుందంటున్నారు నిపుణులు.

## రాత్రి పడుకునే ముందు ఒక్క లవంగం తిన్నారనుకోండి.. ఇక..



లవంగాలు కేవలం సుగంధ ద్రవ్యాలు మాత్రమే కావు, ఆరోగ్యానికి మేలు చేసే ఔషధ గుణాల గని. రాత్రి పడుకునే ముందు లవంగాలు తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తూ, జలుబు, దగ్గు, నోటి సమస్యల నుండి ఉపశమనం అందిస్తాయి. గుండె ఆరోగ్యానికి కూడా ఇవి తోడ్పడతాయి. అత్యంత ముఖ్యమైన సుగంధ ద్రవ్యాలలో ఒకటైన లవంగాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వైద్య నిపుణుల అభిప్రాయాల ఆధారంగా ఈ రోజు తెలుసుకుందాం. లవంగాలు ఆహారానికి రుచిని మాత్రమే కాకుండా, వాటిలోని ఔషధ గుణాలతో మన ఆరోగ్యాన్ని కాపాడటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా రాత్రి పడుకునే ముందు లవంగాలు తీసుకోవడం లేదా లవంగం నీరు తాగడం వల్ల శరీరంలో అనేక సానుకూల మార్పులు చోటు చేసుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. పడుకునే ముందు లవంగాలు తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు సూపర్‌గా మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, ఉబ్బరం వంటి సాధారణ జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. లవంగాలలో ఉండే యాంటీ మైక్రోబయల్ లక్షణాలు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అంతేకాకుండా, ఇవి శ్వాసవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో, అలాగే నోటి ఆరోగ్యానికి కూడా దోహదపడతాయి. లవంగాలు ఫైబర్, మాంగనీస్, పొటాషియం, కాల్షియం, విటమిన్ కె వంటి ఖనిజాలు, విటమిన్లతో పాటు ఫ్లేవనాయిడ్స్, యూజినాల్ వంటి ముఖ్యమైన కర్బన సమ్మేళనాలను కలిగి ఉంటాయి. అందుకే ఆయుర్వేద నిపుణులు రాత్రి నిద్రపోయే ముందు లవంగాలను తీసుకోవాలని సూచిస్తున్నారు. లవంగాలు మెదడును ప్రశాంతపరిచే సహజ పదార్థాలను కలిగి ఉంటాయి. వీటిని తినడం వల్ల ఒత్తిడి తగ్గి, మంచి గాఢమైన నిద్రను పొందడానికి సహాయపడుతుంది. లవంగాలలోని ఔషధ గుణాలు శరీరం నుండి విషాన్ని సులభంగా తొలగించడంలో కూడా తోడ్పడతాయి. జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారికి లవంగాలు ఉపశమనం కలిగిస్తాయి. వీటిలోని వెచ్చదనం, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు గొంతు నొప్పి, దగ్గు, జలుబు, కఫం వంటి సమస్యల నుండి త్వరగా విముక్తి కలిగిస్తాయని చెబుతారు. నోటి ఆరోగ్యం విషయానికి వస్తే, లవంగాలు నమలడం వల్ల దుర్వాసన తగ్గుతుంది. ఇది పంటి నొప్పి నుండి తక్షణ ఉపశమనాన్ని అందించి, ఆరోగ్యకరమైన నోటిని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి కూడా లవంగాలు మేలు చేస్తాయి. లవంగం నీరు శరీరంలో రక్త ప్రసరణ ప్రక్రియను మెరుగుపరచడంలో సహాయపడి, తద్వారా గుండె పనితీరును కూడా తోడ్పడుతుంది. లవంగాల నీటిని తయారుచేయడం చాలా సులభం. ముందుగా ఒక కప్పు నీటిలో మూడు లేదా నాలుగు లవంగాలను కలిపి ఉంచండి. నానబెట్టిన లవంగాలను మీడియం మంట మీద ఐదు నిమిషాలు మరిగించండి. ఆ తర్వాత నీటిని చల్లబరచండి. పడుకునే 30 నిమిషాల ముందు ఈ నీటిని పరిమిత పరిమాణంలో తాగాలి. అయితే లవంగాలు వేడి స్వభావాన్ని కలిగి ఉంటాయి కావున, వీటిని తక్కువ పరిమాణంలో తీసుకోవడం మంచిది. అలాగే, ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లవంగాలను ఆహారంలో చేర్చుకునే ముందు వైద్యులను సంప్రదించడం ఇంకా ఉత్తమం.

## శీతాకాలపు చర్మ సౌందర్యం.. రోజూ స్నానానికి ముందే ఇలా చేస్తే.. మిళమిళ మెరవాల్సిందే!









శీతాకాలంలో జలుబు, దగ్గు వంటి ఆరోగ్య సమస్యతో పాటు చర్మ సంబంధిత సమస్యలు కూడా వస్తాయి. అవును, శీతాకాలంలో చాలా మంది చర్మం పొడిబారడం, ముడతలు వంటి సమయస్యలను ఎదుర్కొంటారు. వీటి పరిష్కారానికి జనాలు అనేక క్రీమ్స్ వాడుతుంటారు. కానీ ఇవేవి వాడకుండానే కొన్ని చిట్కాల ద్వారా ఈ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అదెలానో తెలుసుకుందాం పదండి.

చలికాలం వచ్చిందంటే చాలు చర్మం పొడిబారడం, ముడతలు పడడం జరుగుతుంది. ఇది చాలా చికాకును కలిగిస్తుంది.కాబట్టి మీరు శీతాకాలంలో చర్మాన్ని సంరక్షించుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం చాలా మంది చర్మానికి బాడీ లోషన్లు, వివిధ ఉత్పత్తులను వాడుతారు. కానీ ఇవి కాస్త ఖర్చుతో కూడుకున్న పనులు. కాబట్టి ఇందుకోసం మీరు కొన్ని సులభమైన చిట్కాలను ఉపయోగించవచ్చు.



**1 / 5**

చలికాలంలో మీ చర్మం పొడిబారకుడా ఉండాలంటే మీరు రోజూ స్నానం చేసే ముందు ఈ నూనెతో శరీరాన్ని మసాజ్ చేసుకోవాలి. దీని వల్ల మీ చర్మం మెరుపుతో పాటు పొరిబాడకుండా ఉటుంది. అవును నువ్వుల నూనెతో శరీరాన్ని మసాజ్ చేయడం వల్ల చర్మం మరింత మెరుస్తుంది. కాబట్టి నువ్వుల నూనెను శరీరానికి రాసుకోవడం కలిగి ఇతర ప్రయోజనాలను కూడా ఇక్కడ తెలుసుకుందాం.

**2 / 5**

మెరిసే చర్మం: స్నానం చేసే ముందు, నువ్వుల నూనెతో మీ శరీరానికి తేలికపాటి మసాజ్ చేసేకోవడం ద్వారా మీ చర్మం ప్రకాశ వంతంగా మెరుస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మెరుగుపరుస్తుంది. అంతేకాదు ఇలా చేయడం ద్వారా శరీరం, మనస్సు రెండూ రిఫ్రెష్ అవుతాయి.

**3 / 5**

స్నానానికి ముందు ఈ నూనెతో శరీరమంతా సున్నితంగా మసాజ్ చేయడం వల్ల చర్మం తేమగా ఉంటుంది, ఇది చర్మం పొడిబారడం నుండి ఉపశమనం కలిగిస్తుంది. చలి వాతావరణంలోని అనేక సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

కాబట్టి, ప్రతిరోజూ స్నానానికి ముందు నువ్వుల నూనెను శరీరానికి అప్లై చేసి 10-15 నిమిషాలు మసాజ్ చేయండి, తర్వాత గోరువెచ్చని నీటితో స్నానం చేయండి. ఇది శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మనస్సును కూడా రిఫ్రెష్ చేస్తుంది.

**4 / 5**

నువ్వుల నూనెలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఈ, ముఖ్యమైన కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఈ నూనెతో శరీరాన్ని సున్నితంగా మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది, కండరాలు బలపడతాయి. అలాగే, ఈ నూనెతో క్రమం తప్పకుండా మసాజ్ చేయడం వల్ల కీళ్ల నొప్పులు, అలసట, ఒత్తిడి తగ్గుతుంది.

## పీఎం కిసాన్ పథకం..
## ఆ కార్డు లేకుంటే మీకు డబ్బులు రావు!



పీఎం కిసాన్ 23వ విడత కోసం ఎదురుచూస్తున్న రైతులకు కీలక మార్పులు. తదుపరి వాయిదా పొందాలంటే 'యూనిక్ ఫార్మర్ ఐడీ' తప్పనిసరి. పారదర్శకత, అర్హులైన రైతులకు నిధులందించడమే లక్ష్యం. ఆధార్, భూమి పత్రాలతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఈ ఐడీ భవిష్యత్తులో ఇతర పథకాలకు కూడా ఉపయోగపడుతుంది. దేశవ్యాప్తంగా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. గత నెల మార్చి 2026లో 22వ విడత విజయవంతంగా రైతుల ఖాతాల్లో జమ కావడంతో, ఇప్పుడు 23వ విడత కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. అయితే ఈసారి ప్రభుత్వం కొత్త నిబంధనను తప్పనిసరి చేయడంతో, తదుపరి విడత పొందేందుకు రైతులు అదనపు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. పథకంలో పారదర్శకతను పెంచడం, అర్హులైన రైతులకు మాత్రమే నిధులు చేరేలా చూడడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'రైతు రిజిస్ట్రీ' లేదా యూనిక్ ఫార్మర్ ఐడీని తప్పనిసరి చేసింది. ప్రస్తుతం ఈ నిబంధన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా మొత్తం 14 రాష్ట్రాల్లో కఠినంగా అమలు అవుతోంది. ఇప్పటికే పథకం లబ్ధిదారులుగా ఉన్న రైతులు కూడా తమ తదుపరి వాయిదా నిరవధికంగా పొందాలంటే ఈ ఐడీని తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ యూనిక్ ఫార్మర్ ఐడీ ఒక డిజిటల్ గుర్తింపు కార్డు లాంటిది. ఇందులో రైతు భూమి వివరాలు, పంటల సమాచారం, ఎరువుల వినియోగం, పశుపోషణ, ఆదాయానికి సంబంధించిన కీలక వివరాలు నమోదు అవుతాయి. దీని ద్వారా భవిష్యత్తులో వివిధ ప్రభుత్వ పథకాల కోసం మళ్లీ మళ్లీ పత్రాలు సమర్పించే అవసరం తగ్గుతుంది. ఎరువుల సబ్సిడీలు, విత్తనాల సరఫరా, పంట బీమా క్లెయిమ్ వంటి సేవలను సులభంగా పొందే అవకాశం ఉంటుంది. రైతు ఐడీ నమోదు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంది. రైతులు తమ రాష్ట్ర అధికారిక 'అగ్రిస్టాక్' పోర్టల్ లేదా వ్యవసాయ శాఖ ద్వారా నమోదు చేసుకోవచ్చు. దీనికి ఆధార్ కార్డు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్, భూమి పత్రాలు అవసరం. అదనంగా ఇ-కేవైసీ పూర్తి చేయడం కూడా తప్పనిసరి.పీఎం-కిసాన్ పథకం ప్రకారం ప్రతి నాలుగు నెలలకు ఒకసారి విడత చెల్లింపులు జరుగుతాయి. ఈ క్రమంలో 23వ విడత 2026 జూన్ లేదా జూలైలో జమ అయ్యే అవకాశం ఉందని అంచనా. ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే, రైతులు ప్రభుత్వ హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చు. మొత్తంగా కొత్త నిబంధనల ప్రకారం రైతులు సమయానికి రైతు ఐడీ నమోదు చేసుకోకపోతే, వచ్చే విడతలోని రూ.2,000 సహాయం కోల్పోయే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## మంచి బిజినెస్ చేయాలని అనుకుంటున్నారా?
## అయితే ఈ ఫ్రీ వెబినార్ మీకోసమే!




ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తుల డిమాండ్ నేపథ్యంలో, ××ణ ఉచిత సానిటరీ ప్యాడ్ తయారీ వెబినార్ నిర్వహిస్తుంది. ఏప్రిల్ 12, 2026న జరిగే ఈ ఆన్‌లైన్ సెషన్‌లో తక్కువ పెట్టుబడితో నాప్కిన్ బిజినెస్ ప్రారంభించాలనుకునే యువత, మహిళలు, స్టార్టప్‌లకు మార్కెట్ అవకాశాలు, ముడి పదార్థాలు, యంత్రాలు, ప్రభుత్వ సబ్సిడీలు, బ్యాంక్ రుణాలపై పూర్తి అవగాహన కల్పిస్తారు. ఆరోగ్య సంరక్షణ, హైజీన్ ఉత్పత్తులపై డిమాండ్ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో IID (ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్) ఆధ్వర్యంలో సానిటరీ ప్యాడ్ అండ్ నాప్కిన్ మ్యానుఫ్యాక్చరింగ్ బిజినెస్‌పై ఉచిత వెబినార్ నిర్వహించనున్నారు. తక్కువ పెట్టుబడితో తయారీ రంగంలో అడుగుపెట్టాలనుకునే యువత, మహిళలు, స్టార్టప్‌లకు ఇది ఒక ఉపయోగకరమైన వేదికగా భావిస్తున్నారు. ఏప్రిల్ 12, 2026న సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు జరిగే ఈ ఆన్‌లైన్ సెషన్‌లో శానిటరీ నాప్కిన్ తయారీ వ్యాపారానికి సంబంధించిన అన్ని ముఖ్యాంశాలను సమగ్రంగా వివరించనున్నారు. ముఖ్యంగా మార్కెట్ డిమాండ్, వినియోగదారుల అవసరాలు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉన్న వ్యాపార అవకాశాలపై నిపుణులు అవగాహన కల్పించనున్నారు. ఆరోగ్య అవగాహన పెరుగుతున్న కొద్దీ శానిటరీ ఉత్పత్తుల వినియోగం విస్తరిస్తుండటం, ఈ రంగాన్ని స్థిరమైన ఆదాయ అవకాశాలుగా మార్చుతోందని నిర్వాహకులు పేర్కొంటున్నారు. వెబినార్‌లో ముడి పదార్థాల ఎంపిక నుంచి తయారీ ప్రక్రియ వరకు పూర్తి వివరాలు అందించబడతాయి. నాణ్యత ప్రమాణాలు, ప్యాకేజింగ్ విధానాలు, అలాగే మినీ, సెమీ-ఆటోమేటిక్, ఆటోమేటిక్ యంత్రాల ఎంపిక వంటి అంశాలను కూడా వివరించనున్నారు. యూనిట్ స్థాపనకు అవసరమైన స్థలం, విద్యుత్ అవసరాలు, సిబ్బంది నియామకం వంటి అంశాలపై కూడా స్పష్టమైన మార్గదర్శకత్వం ఇవ్వబడుతుంది. అదనంగా పెట్టుబడి అంచనాలు, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సబ్సిడీలు వంటి అంశాలపై కూడా చర్చించబడుతుంది. ముఖ్యంగా మహిళా స్వయం ఉపాధి మరియు చిన్న పరిశ్రమలకు అందుబాటులో ఉన్న పథకాల గురించి వివరించడం ఈ వెబినార్ ప్రత్యేకతగా నిలుస్తుంది. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, గ్రామీణ ప్రాంతాల్లో శానిటరీ నాప్కిన్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంలో వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి మంచి అవకాశాలు ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. సరైన నాణ్యత, సరైన ధర, సమర్థవంతమైన మార్కెటింగ్ వ్యూహాలతో ఈ రంగంలో బ్రాండ్‌ను నిలబెట్టుకోవచ్చని పేర్కొంటున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని ఈ వెబినార్‌లో పాల్గొనవచ్చు.

## రికార్డ్ స్థాయిలో తిరిగి పుంజుకున్న
## రూపాయి విలువ! 13 ఏళ్లలో తొలిసారి!



భారత కరెన్సీ మార్కెట్‌లో ఆర్‌బీఐ తీసుకున్న కఠిన చర్యలతో రూపాయి విలువ 1.8 శాతం పెరిగి 13 ఏళ్లలో అత్యధిక ఒక్కరోజు లాభాన్ని నమోదు చేసింది. బ్యాంకుల ఆర్బిట్రేజ్ ట్రేడింగ్‌ను నియంత్రించేందుకు నికర ఓపెన్ పొజిషన్‌ను 100 మిలియన్ డాలర్లకు పరిమితం చేయడంతో డాలర్ సరఫరా పెరిగి రూపాయి బలపడింది. భారత కరెన్సీ మార్కెట్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. =దీ× తీసుకున్న రెండు దశల కఠిన చర్యలు మార్కెట్‌ను ఒక్కసారిగా కుదిపేశాయి. ఈ చర్యల ప్రభావంతో గురువారం రూపాయి విలువ 1.8 శాతం పెరిగి 93.10 వద్ద ముగిసింది. ఇది దాదాపు 13 ఏళ్లలో అత్యంత భారీ ఒక్కరోజు లాభంగా నిలవడంతో పాటు, రూపాయి-డాలర్ సమతుల్యతను తాత్కాలికంగా మార్చింది. గత కొన్ని నెలలుగా రూపాయి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటూ వచ్చింది. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, గ్లోబల్ వాణిజ్య ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల వంటి కారణాల వల్ల 2026 ఆర్థిక సంవత్సరంలో రూపాయి దాదాపు 10 శాతం వరకు పడిపోయింది. మార్చి నెలలోనే అదనంగా 4 శాతం క్షీణించడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. ఈ నేపథ్యంలో ఆర్‌బిఐ సాధారణంగా అనుసరించే డాలర్ విక్రయాలు, వడ్డీ రేట్ల మార్పులు వంటి చర్యలు సరిపోకపోవడంతో, మరింత కఠిన నిర్ణయాలకు దిగింది. ప్రత్యేకంగా బ్యాంకులు ఆన్‌షోర్, ఆఫ్‌షోర్ మార్కెట్ల మధ్య ధరల వ్యత్యాసాన్ని ఉపయోగించుకుని ఆర్బిట్రేజ్ ట్రేడింగ్ ద్వారా లాభాలు ఆర్జిస్తున్నాయని ఆర్‌బిఐ గుర్తించింది. ఈ ప్రక్రియలో డాలర్‌కు కృత్రిమ డిమాండ్ పెరగడంతో రూపాయి మరింత బలహీనపడుతోంది. ఈ పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు, బ్యాంకుల నికర ఓపెన్ పొజిషన్‌ను కేవలం 100 మిలియన్ డాలర్లకు పరిమితం చేస్తూ ఆర్‌బిఐ ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం వల్ల పెద్ద ఎత్తున డాలర్ పొజిషన్లను తగ్గించాల్సి వచ్చిన బ్యాంకులు, మార్కెట్‌లో డాలర్లను అమ్మడం ప్రారంభించాయి. దాంతో సరఫరా పెరిగి రూపాయి బలపడింది. అయితే ఈ చర్యలతో బ్యాంకింగ్ రంగంపై ఒత్తిడి పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ సూచీ సుమారు 4 శాతం పడిపోవడం మార్కెట్‌లోని ఆందోళనను ప్రతిబింబించింది. విశ్లేషకుల అంచనా ప్రకారం ఈ మార్పుల వల్ల బ్యాంకులకు వేల కోట్ల రూపాయల నష్టం సంభవించే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే ఆర్‌బిఐ చర్యలు కేవలం తాత్కాలిక జోక్యం కాకుండా, కరెన్సీ మార్కెట్‌లో నియంత్రణను బలోపేతం చేసే దిశగా తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలుగా భావించబడుతున్నాయి. భవిష్యత్తులో గ్లోబల్ ఆర్థిక పరిస్థితులు, మూలధన ప్రవాహాలు రూపాయి దిశను నిర్ణయించనున్నాయి.

## ఎండాకాలంలో రోజుకు 15 గంటలు కూలర్ వాడితే కరెంట్ బిల్ ఎంత వస్తుందో తెలుసా..?




ఎండాకాలం వచ్చిందంటే సామాన్యుడికి ఎయిర్ కూలర్లే దిక్కవుతాయి. పగలు, రాత్రి తేడా లేకుండా గంటల తరబడి కూలర్లు తిరుగుతూనే ఉన్నాయి. అయితే, చల్లదనం ఏమో కానీ.. నెల తిరిగేసరికి వచ్చే కరెంట్ బిల్లు చూసి సామాన్యుడి గుండె గుభేల్ మంటోంది. అసలు రోజుకు 15 గంటలు కూలర్ వాడితే బిల్లు ఎంత వస్తుందో తెలుసా? ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటడంతో పగలు, రాత్రి తేడా లేకుండా ఎయిర్ కూలర్లు తిరుగుతూనే ఉన్నాయి. సామాన్యులకు ఏసీలు కొనే శక్తి లేకపోవడంతో అందుబాటు ధరలో ఉండే కూలర్లనే ఆశ్రయిస్తున్నారు. అయితే మధ్యాహ్నం వేడికి తోడు రాత్రిపూట ఉక్కపోత వల్ల చాలా ఇళ్లలో కూలర్లు రోజుకు 14 నుండి 15 గంటల పాటు నిరంతరాయంగా నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అసలు కూలర్ వాడకం వల్ల నెలవారీ విద్యుత్ బిల్లుపై ఎంత భారం పడుతుందో ఇప్పుడు లెక్కలతో సహా చూద్దాం.

### ఒక కూలర్ ఎంత విద్యుత్తును కాలుస్తుంది?

సాధారణంగా మనం వాడే డెసర్ట్ కూలర్లు 180 వాట్ల నుండి 250 వాట్ల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఒక సగటు కూలర్ సామర్థ్యం 220 వాట్లు అని అనుకుంటే..ఒక గంటకు 0.22 యూనిట్లు ఖర్చవుతుంది. రోజుకు 14 గంటలు వాడితే 3.08 యూనిట్లు, రోజుకు 15 గంటలు వాడితే 3.30 యూనిట్లు ఖర్చు అవుతుంది.

### నెలవారీ బిల్లు లెక్కలివే:

ప్రస్తుతం 2026లో గృహ విద్యుత్ ధరలు యూనిట్‌కు రూ. 5 నుండి రూ.10 మధ్య ఉన్నాయి. ఒకవేళ మీ ప్రాంతంలో యూనిట్ ధర రూ.6.50 అనుకుంటే..రోజుకు 14 గంటలు వాడితే నెలకు సుమారు 92.4 యూనిట్లు కాలుతాయి. అంటే మీ బిల్లులో కేవలం కూలర్ వల్లే రూ.600 అదనంగా పెరుగుతుంది. రోజుకు 15 గంటలు వాడితే నెలకు సుమారు 99 యూనిట్లు కాలుతాయి. దీనివల్ల మీ బిల్లు దాదాపు రూ.640 నుండి రూ. 650 వరకు పెరిగే అవకాశం ఉంది.

### విద్యుత్ బిల్లును తగ్గించుకోవడానికి స్మార్ట్ టిప్స్

కూలర్ వాడుతూనే బిల్లు తగ్గించుకోవాలంటే ఈ జాగ్రత్తలు తప్పనిసరి

సర్వీసింగ్ ముఖ్యం: పాతబడిపోయిన ఫిల్టర్లు, దుమ్ము పేరుకుపోయిన ప్యాడ్లు ఉంటే మోటార్‌పై భారం పడి ఎక్కువ విద్యుత్ ఖర్చవుతుంది. సీజన్ ప్రారంభంలోనే సర్వీసింగ్ చేయించండి.

మీడియం స్పీడ్: కూలర్‌ను ఎప్పుడూ హై స్పీడ్‌లో కాకుండా మీడియం లేదా లో స్పీడ్‌లో ఉంచండి. గాలిలో పెద్ద తేడా ఉండదు కానీ విద్యుత్ ఆదా అవుతుంది.

నీటి పరిమాణం: కూలర్ ట్యాంక్‌లో నీటిని మరీ ఎక్కువగా నింపకండి. ఇది మోటార్‌పై ఒత్తిడి పెంచుతుంది.

స్టెబిలైజర్ వాడకం: వోల్టేజ్ హెచ్చుతగ్గుల వల్ల మోటార్ వేడెక్కి విద్యుత్ వినియోగం పెరుగుతుంది. స్టెబిలైజర్ వాడటం వల్ల కూలర్ లైఫ్ పెరుగుతుంది, బిల్లు తగ్గుతుంది.

టైమర్ సెట్ చేయండి: రాత్రిపూట వాతావరణం చల్లబడిన తర్వాత కూలర్ ఆగిపోయేలా టైమర్ సెట్ చేసుకోవడం ఉత్తమం.

### కొత్తగా కొనేవారికి సలహా

మీరు కొత్త కూలర్ కొనాలనుకుంటే 5 స్టార్ రేటింగ్ ఉన్న మోడల్స్ లేదా దీూణజ మోటార్ ఉన్న కూలర్లను ఎంచుకోండి. ఇవి సాధారణ కూలర్ల కంటే 50శాతం తక్కువ విద్యుత్తును వినియోగిస్తాయి.

## ఆపిల్ 50వ వార్షికోత్సవ సేల్‌లో భారీ ఆఫర్లు..
## 17 ప్రో మ్యాక్స్‌పై రూ.49,000 తగ్గింపు!



ఐఫోన్ 17 ప్రో మాక్స్‌ను ఆపిల్ ఇప్పటివరకు తయారు చేసిన స్మార్ట్‌ఫోన్‌లలో అత్యంత శక్తివంతమైనదిగా పరిగణిస్తారు. ఇది 6.9-అంగుళాల 120Hz ప్రో మోషన్ ౹ూజుణ డిస్‌ప్లేను కలిగి ఉంది. ఇది సున్నితమైన, అద్భుతమైన దృశ్యాలను అందిస్తుంది. ఈ ఫోన్‌లో.. టెక్ దిగ్గజం ఆపిల్ తన 50వ వార్షికోత్సవం సందర్భంగా వినియోగదారులకు ఒక ముఖ్యమైన బహుమతిని అందించింది. ఆ కంపెనీ ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్, ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్, ఇప్పుడు భారీ తగ్గింపుతో అందుబాటులో ఉంది. దీని ప్రారంభ ధర రూ.149,900 కాగా, ఇప్పుడు దాని ధర రూ.102,900కు తగ్గింది. ఈ ఆఫర్ ప్రత్యేకంగా ఇమాజిన్ స్టోర్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంది. ఈ డీల్ ప్రీమియం ఫోన్ కొనుగోలుదారులకు ఒక గొప్ప అవకాశాన్ని అందిస్తుంది. ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ శక్తివంతమైన కెమెరా, శక్తివంతమైన ప్రాసెసర్‌ను కలిగి ఉంది.

### ధర ఇంత చౌకగా ఎలా అయ్యింది?

ఈ ప్రత్యేక ఆపిల్ సేల్‌లో అనేక ఆఫర్ల ద్వారా ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ ధర తగ్గించింది. ఇందులో రూ.4,000 బ్యాంక్ క్యాష్‌బ్యాక్, రూ.1,000 తక్షణ డిస్కౌంట్ ఉన్నాయి. అదనంగా రూ.6,000 ఎక్స్చేంజ్ బోనస్, పాత ఫోన్‌లపై రూ.36,000 వరకు ఎక్స్చేంజ్ విలువ కూడా అందిస్తున్నారు. ఈ ఆఫర్లన్నీ కలిపి ఫోన్ ధరను రూ.1,02,900కు తగ్గించాయి. ఈ ఆఫర్, ఆపిల్ అధీకృత రీసెల్లర్ అయిన ఇమాజిన్ స్టోర్‌లో అందుబాటులో ఉంది. అదేవిధంగా ఐఫోన్ 17 ప్రో ధర కూడా రూ.89,900కు తగ్గించింది.

ఐఫోన్‌లపై మాత్రమే కాదు, ఇతర పరికరాలపై కూడా ఆఫర్లు

ఈ సేల్ ఐఫోన్‌పై మాత్రమే కాకుండా, అనేక ఇతర ఆపిల్ డివైజ్‌లపై కూడా ఆఫర్లను అందిస్తోంది. ఐఫోన్ ఎయిర్‌పై కూడా ఇలాంటి డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయి. అదనంగా ఐప్యాడ్ 2025 వైఫై వేరియంట్ రూ.34,900 బదులుగా రూ.31,900 కే అందుబాటులో ఉంది. ఆపిల్ వాచ్ వివిధ మోడళ్లపై కూడా ధరలు తగ్గించింది. ఆపిల్ ప్రీమియం ఉత్పత్తులను తక్కువ ధరకు కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులకు ఈ సేల్ ప్రత్యేకంగా ముఖ్యమైనది. ఆపిల్ తన డివైజ్‌లపై ఇంత భారీ డిస్కౌంట్లను అందించడం చాలా అరుదు.

### ఐఫోన్ 17 ప్రో మాక్స్, ఫీచర్లు

ఐఫోన్ 17 ప్రో మాక్స్‌ను ఆపిల్ ఇప్పటివరకు తయారు చేసిన స్మార్ట్‌ఫోన్‌లలో అత్యంత శక్తివంతమైనదిగా పరిగణిస్తారు. ఇది 6.9-అంగుళాల 120ఎ౭ ప్రో మోషన్ OLED డిస్‌ప్లేను కలిగి ఉంది. ఇది సున్నితమైన, అద్భుతమైన దృశ్యాలను అందిస్తుంది. ఈ ఫోన్‌లో కొత్త A19 ప్రో చిప్, 12GB RAM ఉన్నాయి. ఇవి AI-కి సిద్ధంగా ఉన్న పనితీరును అందిస్తాయి. కెమెరా విషయానికొస్తే ఇది 8ఇ ఆప్టికల్ జూమ్‌తో కూడిన 48ఫీ ట్రిపుల్ కెమెరా సిస్టమ్‌ను కలిగి ఉంది. బ్యాటరీ లైఫ్ కూడా బలంగా ఉంది. ఇది 37 గంటల వరకు వీడియో ప్లేబ్యాక్‌ను అందిస్తుంది. వైఫై 7, కొత్త డిజైన్ దీనిని మరింత ప్రీమియంగా చేస్తాయి.

## మీరు గ్యాస్ ఏజన్సీ తీసుకోవాలనుకుంటున్నారా?
## ఎంత ఖర్చు అవుతుంది..? రూల్స్ ఏంటి?




మీరు గ్యాస్ ఏజన్సీ తీసుకోవాలనుకుంటున్నారా? ఎంత ఖర్చు అవుతుంది..? రూల్స్ ఏంటి? మీరు ఎన్ని సిలిండర్లు అమ్ముతారనే దానిపై ఆదాయం ఆధారపడి ఉంటుంది. అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాలలో స్థిరమైన ఆదాయం లభిస్తుంది. ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీ అనేది.. భారతదేశంలో ఎల్‌పిజి గ్యాస్ ఏజెన్సీని ప్రారంభించడం ఒక దీర్ఘకాలిక, స్థిరమైన, లాభదాయకమైన వ్యాపారంగా ఉంటుంది. ఎల్‌పిజి (ద్రవీకృత పెట్రోలియం గ్యాస్)ని ఇళ్లలో వంట కోసం, అలాగే దుకాణాలు, హోటళ్లు, పరిశ్రమలలో ఉపయోగిస్తారు. స్వచ్ఛమైన ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్ ఈ రంగంలో ఆశాజనకమైన వ్యాపార అవకాశాలను అందిస్తోంది.

**ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీ అంటే ఏమిటి?**

ఎల్పీజీ ఏజెన్సీగా ఉండటం అంటే మీ ప్రాంతంలోని గృహ, వాణిజ్య, కొన్నిసార్లు పారిశ్రామిక వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయడం. ఈ డీలర్‌షిప్‌లను ప్రభుత్వ చమురు కంపెనీలు లేదా వాటి అధీకృత సరఫరాదారులు అందిస్తారు. నిల్వ (వేర్‌హౌసింగ్), డెలివరీ, భద్రతా నిబంధనల పాటింపు, కస్టమర్ సేవ, రికార్డుల నిర్వహణకు డీలర్ బాధ్యత వహిస్తాడు. ఎల్పీజీ మండే స్వభావం గల వాయువు. అందుకే భద్రతా నిబంధనలను పాటించడం చాలా కీలకం.

**డీలర్‌షిప్ ఎవరు తీసుకోవచ్చు?**

దరఖాస్తుదారు భారత పౌరుడై ఉండాలి, కనీసం 21 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి.

కనీసం 10వ లేదా 12వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి

ఎటువంటి నేర చరిత్ర ఉండకూడదు

గిడ్డంగి, కార్యాలయం కోసం భూమి అవసరం.

గిడ్డంగి భద్రతా నిబంధనలను (౹జుుూ ప్రకారం) తప్పనిసరిగా పాటించాలి.

కొన్నిసార్లు కంపెనీలు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేస్తాయి.

దీనికి ఎంత ఖర్చు అవుతుంది?

ఈ వ్యాపారంలో పెట్టుబడి అనేది ప్రదేశం, పని స్థాయిపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా డిపాజిట్ ఖర్చు లక్షలలో ఉంటుంది. ఇందులో ఇవి ఉంటాయి.

**సెక్యూరిటీ డిపాజిట్**

సిలిండర్లు, పరికరాలు

గిడ్డంగులు, కార్యాలయాలను నిర్మించండి లేదా అద్దెకు తీసుకోండి

డెలివరీ వాహనాలు

ఉద్యోగుల జీతం

మీరు పరిశ్రమలకు కూడా సరఫరా చేస్తే, ఖర్చు మరింత ఎక్కువగా ఉండవచ్చు.

గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటుకు కీలక ఖర్చులు:

సెక్యూరిటీ డిపాజిట్: సుమారు రూ.2 లక్షల నుండి రూ.10 లక్షల వరకు (కంపెనీని బట్టి మారుతుంది).

మౌలిక సదుపాయాలు: గోడౌన్ నిర్మాణం, ఆఫీసు సామాగ్రికి రూ.5 లక్షల నుండి రూ.15 లక్షల వరకు.

వాహనాలు: సిలిండర్ల రవాణా కోసం ట్రక్కులు లేదా వాహనాల కొనుగోలుకు రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల వరకు.

వర్కింగ్ క్యాపిటల్: రోజువారీ ఖర్చులు, జీతాల కోసం సుమారు రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు అవసరం.

మొత్తంగా ఏజన్సీ తీసుకోవాలంటే సుమారు కోటిన్నర నుంచి రెండు కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతాయని అంచనా.

ఆదాయం ఎంత ఉంటుంది?

ఈ వ్యాపారంలో ప్రతి సిలిండర్‌కు నిర్ణీత కమీషన్ రూపంలో లాభం లభిస్తుంది.

దేశీయ సిలిండర్‌పై రూ.40-రూ.60 వరకు కమీషన్

వాణిజ్య, పారిశ్రామిక సిలిండర్లపై కొద్దిగా అధిక లాభాలు

**చౌకైన ధరల్లో 200 కి.మీ రేంజ్.. మార్కెట్‌ను షేక్ చేయనున్న ఎలక్ట్రిక్ స్కూటర్**

అయితే డిపాజిట్ తో పాటు సెక్యూరిటీ డిపాజిట్, గ్యాస్ సిలిండర్ల కోసం డిపాజిట్ ఇలా మొత్తం కలిపితే దాదాపు 2 కోట్ల వరకు ఉంటుందని అంచనా. మీరు ఎన్ని సిలిండర్లు అమ్ముతారనే దానిపై ఆదాయం ఆధారపడి ఉంటుంది. అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాలలో స్థిరమైన ఆదాయం లభిస్తుంది. ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీ అనేది స్థిరమైన డిమాండ్‌తో కూడిన నమ్మకమైన, స్థిరమైన వ్యాపారం. అయితే భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించడం, సరైన మౌలిక సదుపాయాలు కలిగి ఉండటం చాలా అవసరం. సరైన ప్రణాళిక, స్థానిక డిమాండ్‌ను అర్థం చేసుకోవడం ద్వారా ఈ వ్యాపారం దీర్ఘకాలంలో గణనీయమైన లాభాలను ఆర్జించవచ్చు.

# లేడీ బాస్ లుక్.. అదుర్స్ అంటున్న నెటిజన్స్!





బాలీవుడ్ లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న యువ నటి అనీత్ పడ్డా ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. 'సలామ్ వెంకీ'లో చిన్న పాత్రతో కెరీర్ మొదలుపెట్టి, 'బిగ్ గర్ల్స్ డోంట్ క్రై' సిరీస్‌తో తన నటనతో మెప్పించిన ఈ బ్యూటీ, ఇప్పుడు గ్లామర్ పరంగా కూడా అదరగొడుతోంది. ముఖ్యంగా మోహిత్ సూరి 'సైయారా' చిత్రంతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న అనీత్, తాజాగా బ్లాక్ సూట్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతూ ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తున్నాయి. ఆ గ్లామర్ బ్యూటీ గురించి మనము చూద్దాం.. లేడీ బాస్ లుక్: బ్లాక్ సూట్‌లో: సాధారణంగా నటీమణులు చీరలు లేదా వెస్ట్రన్ గౌన్లలో కనిపించడం అలవాటు. కానీ అనీత్ పడ్డా తన స్టైల్ మార్చి ఒక పవర్‌ఫుల్ 'లేడీ బాస్' లుక్‌లో దర్శనమిచ్చింది. బ్లాక్ కలర్ కోట్ ధరించి ఆమె ఇచ్చిన ఫోజులు చూస్తుంటే, బాలీవుడ్‌లో ఒక కొత్త ఫ్యాషన్ ఐకాన్ తయారైంద నిపిస్తోంది. ఇక ఆ డ్రెస్ ఫిట్టింగ్, ఆమె చూపుల్లో ఉన్న కాన్ఫిడెన్స్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఇప్పటివరకు తెరపై ఒక రకమైన పాత్రల్లో చూసిన ప్రేక్షకులు, ఆమెలోని ఈ మోడ్రన్ అండ్ స్టైలిష్ యాంగిల్‌ను చూసి "అదుర్స్" అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. వెంకీ నుండి సైయారా వరకు: అనీత్ పడ్డా ప్రయాణం అంత సులభంగా ఏమీ సాగలేదు. మొదట్లో 'సలామ్ వెంకీ' లాంటి సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేస్తూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. అయితే అమెజాన్ ప్రైమ్ వీడియోలో వచ్చిన 'బిగ్ గర్ల్స్ డోంట్ క్రై' సిరీస్ ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. ఇక ఆ తర్వాత రొమాంటిక్ సినిమాల స్పెషలిస్ట్ మోహిత్ సూరి దర్శకత్వంలో వచ్చిన 'సైయారా' ఆమెకు విపరీతమైన పాపులారిటీని తెచ్చిపెట్టింది. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, నటనలోనూ మంచి ఫ్యూచర్ ఉన్న నటిగా ఆమె పేరు తెచ్చుకుంది. ఇప్పుడు ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌తో తన గ్లామర్ డోస్‌ను కూడా పెంచేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో అనీత్ పోస్ట్ చేసిన ఈ బ్లాక్ సూట్ ఫోటోలు ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఆ ఫోటోలకు వస్తున్న లైకులు, షేర్లు చూస్తుంటే ఆమె క్రేజ్ ఏ రేంజ్‌లో ఉందో అర్థమవుతోంది. ఇక నటనతో పాటు తన పర్సనాలిటీని, డ్రెస్సింగ్ సెన్స్‌ను కూడా మెరుగు పరుచుకుంటూ ముందుకు సాగుతున్న అనీత్‌పై ఇప్పుడు మేకర్ల దృష్టి పడింది. ఇక మరిన్ని భారీ ప్రాజెక్టులు ఆమె చేతికి వచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీ టాక్. ఈ లేడీ బాస్ లుక్ చూశాక,



# టాప్ ప్లేస్ లో సంజయ్.. ఇది మామూలు రికార్డు కాదేమో!

భారతీయ సినీ చరిత్రలో ఒకప్పుడు రూ.100 కోట్ల క్లబ్ చేరడం అంటే గొప్ప విజయంగా భావించేవారు. అమీర్ ఖాన్ నటించిన గజినితో ట్రెండ్ మొదలై చాలా కాలం కొనసాగింది. అయితే రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి 2 తర్వాత ఇండియన్ బాక్సాఫీస్ లెక్కలు పూర్తిగా మారిపోయాయి. రూ.1000 కోట్ల క్లబ్ అనే మైల్ స్టోన్ ఏర్పడి, ప్రపంచానికి ఇండియన్ సినిమాల స్థాయి చాటి చెప్పింది. ప్రస్తుతం ఆ రూ.1000 కోట్ల క్లబ్ లో పలు సినిమాలు చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ఆ క్లబ్ లో అత్యధిక సార్లు భాగమైన నటుడు ఎవరో తెలుసా? సీనియర్ యాక్టర్ సంజయ్ దత్. హీరోగా మాత్రమే కాకుండా విలన్, సహాయ పాత్రలు, గెస్ట్ రోల్స్ తో ఆయన సాధించిన ఆ ఘనత విశేషంగా నిలిచింది. ఇటీవల విడుదలైన భారీ సినిమాల్లో సంజయ్ దత్ కీలక పాత్రలు పోషిస్తూ వరుస విజయాలు అందుకుంటున్నారు. ముఖ్యంగా కేజీఎఫ్: చాప్టర్ 2 సినిమాలో అధీర పాత్రతో ఆయన మొదటిసారి రూ.1000 కోట్ల క్లబ్ లో అడుగుపెట్టారు. ఆ రోల్ లో ఆయన యాక్టింగ్ విపరీతంగా ఆకట్టుకుంది. లంగ్ క్యాన్సర్ తో పోరాడుతున్న సమయంలో కూడా డబ్బింగ్ పూర్తి చేయడం ఆయన డెడికేషన్ ను చూపించింది. తర్వాత షారుక్ ఖాన్ నటించిన జవాన్ సినిమాలో చిన్న పాత్రలో కనిపించినప్పటికీ, సంజయ్ దత్ తన స్క్రీన్ ప్రెజెన్స్ తో గుర్తింపు పొందారు. కొద్దిసేపు మాత్రమే కనిపించినా.. కథలో మంచి ప్రభావం చూపించారు. ఇక రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో వచ్చిన ధురంధర్ సిరీస్ సినిమాలు సంజయ్ దత్ కెరీర్ లో మరో మైలురాయిగా నిలిచాయి. ఆ రెండు భాగాల్లోనూ ఆయన అస్లాం చౌదరి అనే ఎన్ కౌంటర్ స్పెషలిస్ట్ పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ఆయన యాక్టింగ్ సినిమాల విజయానికి ప్రధాన బలంగా మారింది. ఆ రెండు సినిమాలు కూడా రూ.1000 కోట్ల మార్క్ ను దాటడంతో, సంజయ్ దత్ నాలుగు సార్లు ఆ క్లబ్ లో చోటు సంపాదించారు. ఈ నేపథ్యంలో సంజయ్ దత్ సాధించిన ఘనత ప్రత్యేకంగా నిలుస్తోంది. ప్రస్తుతం రూ.1000 కోట్ల క్లబ్ లో ఉన్న సినిమాల్లో దాదాపు 40 శాతం చిత్రాల్లో ఆయన భాగమవడం విశేషం. హీరోలు కాకుండా ఒక నటుడు ఈ రేంజ్ లో ప్రభావం చూపడం అరుదైన విషయం. ఇక ఆ జాబితాలో దీపికా పదుకొణె మూడు సినిమాలతో రెండో స్థానంలో నిలిచారు. అలాగే ప్రభాస్, షారుక్ ఖాన్, రణవీర్ సింగ్ వంటి స్టార్ హీరోలు కూడా రెండేసి రూ.1000 కోట్ల సినిమాలతో కొనసాగుతున్నారు. సంజయ్ కూడా వారి సరసన ఉండగా.. ధురంధర్ సిరీస్ చిత్రాలతో టాప్ ప్లేస్ సంపాదించుకున్నారు.

# చీరకట్టులో గ్లామర్ డోస్ పెంచేసిన ప్రభాస్ బ్యూటీ!





బాలీవుడ్ సెన్సేషన్, నేషనల్ క్రష్ త్రిప్తి డిమ్రి తన అంద చందాలతో మరోసారి ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఇవి పాత జ్ఞాపకాలుగా మారకముందే అప్‌లోడ్ చేస్తున్నాను అంటూ షేర్ చేసిన చీరకట్టు ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. సంప్రదాయబద్ధమైన లుక్‌లో కనిపిస్తూనే, తనదైన స్టైల్‌లో కుర్రాళ్ల హార్ట్ బీట్ పెంచేస్తోంది ఈ భామ. 'యానిమల్' సినిమాతో ఓవర్‌నైట్ స్టార్‌గా మారిన ఈ బ్యూటీ, ఇప్పుడు తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. త్రిప్తి సక్సెస్ జర్నీ: త్రిప్తి డిమ్రి సినీ ప్రయాణం 2017లో 'పోస్టర్ బాయ్' చిత్రంతో మొదలైంది. ఆ తర్వాత వచ్చిన రొమాంటిక్ డ్రామా 'లైలా మజ్ను'లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. కేవలం అందానికే పరిమితం కాకుండా, ప్రతిభావంతురాలైన నటిగా గుర్తింపు తెచ్చుకుంది.ఇక 2021లో ఫోర్బ్స్ ఆసియా '30 అండర్ 30' జాబితాలో చోటు సంపాదించుకోవడం ఆమె కెరీర్‌లో ఒక పెద్ద మైలురాయి. ఇక కష్టపడి పైకి వచ్చిన త్రిప్తి, ఇప్పుడు బాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా నిలిచింది. ఆమె ఎంపిక చేసుకునే కథలు, నటనలోని వైవిధ్యం ఫాన్స్ ను అలరిస్తున్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేటెస్ట్ ఫోటోషూట్: సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, సోషల్ మీడియాలో తన అభిమానులను పలకరించడం త్రిప్తి మర్చిపోదు. తాజాగా ఆమె పోస్ట్ చేసిన చీరకట్టు ఫోటోలు ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారాయి. ఫ్యాషన్ డ్రెస్ లో ఎంత బోల్డ్‌గా కనిపిస్తుందో, చీరలో అంతటి హొయలు ఒలికిస్తూ కుందనపు బొమ్మలా మెరిసిపోతోంది. ఇక ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు స్టన్నింగ్ బ్యూటీ అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. పాత జ్ఞాపకాలుగా మారకముందే తన అందాలను ఫ్యాన్స్‌కు షేర్ చేసి, మరోసారి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది ఈ స్పిరిట్ బ్యూటీ. ప్రభాస్ 'స్పిరిట్'లో త్రిప్తి: రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌లో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా సినిమాలంటేనే హీరో-హీరోయిన్ల మధ్య ఘాటు రొమాన్స్, బోల్డ్ సీన్స్ మరియు ఇంటెన్స్ లిప్ కిస్సులు ఉంటాయని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక 'యానిమల్'లో తన గ్లామర్‌తో కుర్రాళ్ల గుండెల్లో సెగలు పుట్టించిన త్రిప్తి, ఇప్పుడు ప్రభాస్‌తో కలిసి ఎలాంటి మ్యాజిక్



# కాంతార మూడో పార్ట్ ఉంటుందా? అసలేం జరుగుతోంది?








సంచలన విజయాన్ని నమోదు చేసిన కాంతార పేరు వినగానే ప్రేక్షకులకు బాక్సాఫీస్ రికార్డులు దాదాపు అందరికీ గుర్తుకొస్తాయి. చిన్న సినిమాగా 2022లో విడుదలైన ఆ చిత్రం భారీ విజయాన్ని అందుకుని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. హీరోగా నటించిన రిషబ్ శెట్టి.. దర్శకత్వం వహించిన ఆ మూవీ దాదాపు రూ.400 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఒక్కసారిగా అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ విజయాన్ని కొనసాగిస్తూ ప్రీక్వెల్ గా వచ్చిన కాంతార: చాప్టర్ 1 (కాంతార 2) కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ చిత్రం కాంతారకు మించి భారీ స్థాయిలో కలెక్షన్లు సాధించి రూ.850 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు నమోదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో కాంతార సిరీస్ కు మంచి క్రేజ్ ఏర్పడింది. ఇక ఇప్పుడు ప్రేక్షకులందరూ కాంతార మూడో పార్ట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే పార్ట్ 3 వస్తుందా లేదా అనే సందేహాలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గత ఏడాది డిసెంబర్ లో రిషబ్ శెట్టి తన చిత్ర బృందంతో కలిసి మంగళూరుకు వెళ్లి హరకె నేమోత్సవంలో పాల్గొన్నారు. అక్కడే దైవాన్ని ప్రార్థిస్తూ తదుపరి భాగం గురించి సంకేతం కోరినట్లు సమాచారం. ఆ సమయంలో దైవం నుంచి పాజిటివ్ సిగ్నల్ లభించిందని, ముందుకు సాగాలని సూచన వచ్చినట్టు ప్రచారం జరిగింది. దీంతో పార్ట్ 3పై ఆశలు మరింత పెరిగాయి. దైవం ఆశీర్వాదం లభించిందనే నమ్మకంతో రిషబ్ శెట్టి.నిర్మాత విజయ్ కిరగందూర్ ఆనందంగా తిరిగి వెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో కాంతార మూవీ మూడో పార్ట్ తప్పకుండా వస్తుందనే అభిప్రాయం ఏర్పడింది. అయితే తాజా పరిణామాలు ఆ ప్రాజెక్టుపై మరోసారి సందేహాలను రేకెత్తిస్తున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో వస్తున్న సమాచారం ప్రకారం పార్ట్ 3పై ఇంకా స్పష్టత లేదని టాక్ వినిపిస్తోంది. రిషబ్ శెట్టి వరుస విజయాలతో తన మార్కెట్ పెంచుకుంటున్న నేపథ్యంలో తన భవిష్యత్ ప్రాజెక్టులపై మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా తన తదుపరి సినిమాల్లో తన భార్యను సహ నిర్మాతగా తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఇదే విషయమే ఇప్పుడు కాంతార మూడో పార్ట్ ఆలస్యానికి కారణమవుతుందనే చర్చ జరుగుతోంది. కాంతార సిరీస్ చిత్రాలను హోంబలే ఫిల్మ్స్ బ్యానర్ పై విజయ్ కిరగందూర్ నిర్మించిన సంగతి తెలిసిందే. పార్ట్ 3 కూడా అదే బ్యానర్ లో నిర్మితమవుతుందని ముందుగా వార్తలు వచ్చాయి. రిషబ్ శెట్టితో అగ్రిమెంట్ కూడా పూర్తయ్యిందని సమాచారం. అయితే రిషబ్ శెట్టి తన భార్యను సహ నిర్మాతగా చేర్చాలనే ఆలోచనతో ఉన్నారని, దీనిపై హోంబలే ఫిల్మ్స్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని ప్రచారం సాగుతోంది. ఆ అంశంపై ఇరు వర్గాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, ఇంకా తుది నిర్ణయం వెలువడలేదని తెలుస్తోంది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethateluguday@gmail.com